# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త



శుక్రవారం 5, సెప్టెంబర్ 2025 16 పేజీలు


భద్రాద్రి దేవస్థానంలో తెరుచుకుంటున్న

## అంతరాలయ ప్రధాన గేట్లు



2లో

- అర్చకుల జోక్యమా... కింది స్థాయి అధికారుల అత్యుత్సాహమా ?
- దేవస్థాన ఆదాయానికి భారీగా గండి పడే అవకాశం
- నూతన ఈవో ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి
- రోజువారీ స్వామి వారి ఆదాయాన్ని బహిర్గతం చేయాలి



శాంతియుత వాతావరణంలో

## నిమజ్జనం జరగాలి

- ఎటువంటి ప్రమాదాలకు తావు లేకుండా ప్రణాళికలు
- పటిష్ట బందోబస్తు నడుమ నిమజ్జనోత్సవం
- అధికారులకు భక్తమండలి నిర్వహకులు సహకరించాలి
- నిమజ్జన ఘాట్ వద్ద 24 గంటలకు సౌకర్యాలు : కలెక్టర్ జితేష్ వీ.పాటిల్

2లో

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచల పట్టణంలో వినాయక నిమజ్జన కార్యక్రమం ఎటువంటి ప్రమాదాలు జరగకుండా, విజయవంతంగా, శాంతియుతంగా, సురక్షితంగా జరిగేందుకు వినాయక భక్తమండలి నిర్వా హకులు అధికారులకు సహకరించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో వినాయక ప్రతిమలను నిమజ్జనం చేసి సురక్షితంగా గమ్యస్థానాలకు వెళ్లేలా అధికారులు చర్యలు తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.గురువారం భద్రాచలంలోని గోదావరి ఘాట్ దగ్గర ఏర్పాటుచేసిన నిమజ్జనం ప్రదేశాలను సబ్ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్టతో కలిసి గోదావరిలో వినాయక ప్రతిమలను ఏ విధంగా నిమజ్జనం జరుగుతున్న విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.



గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ

## ఏర్పాట్లు..!

- విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు
- డీజేలతో ఊరేగింపులకు అనుమతి లేదు.
- నిరంతర సీసీ కెమెరాలు నిఘా..
- నిమజ్జనం ఘాట్‌లకు తరలి వెళ్లే విగ్రహాలకు రూట్ మ్యాప్ : పోలీసు కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త : గణేష్ నిమజ్జన కార్యక్రమానికి ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీసులు అన్ని ఏర్పాట్లు చేశారు. నిరంతర సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసేందుకు అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ.. పోలీసులు భారీ భద్రత ఏర్పాట్లు చేపట్టారు. విగ్రహాల నిమజ్జన కార్యక్రమానికి తరలి వెళ్లే వాహనాల డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలని పోలీసు అధికారులను సీపీ ఆదేశించారు. డీజే లతో ఊరేగింపులు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హెచ్చరించారు.

ఇక నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నామని ప్రతి ఒక్కరు నిబంధన ప్రకారం నడుచుకోవాలని, గణనాథులు నిమజ్జన ఘాట్ కు తరలి వెళ్లే రూట్ మ్యాప్ ను సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం పూర్తిచేసేలా పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లు చేపట్టింది.

16లో

ముక్కంటి సొమ్ము

## జాడేది

చింతకాని ప్రభాతవార్త

ఈ ముక్కంటికి ఆస్తులు ఆదాయం ఉన్నా ఆలన పాలన అంతంతమాత్రంగా ఉన్న పరిస్థితి... ఆయనను నమ్ముకుంటే చాలు కోరిన కోర్కెలు నెరవేరుస్తాడు అన్న నమ్మకం ఆయనకెంతో ధన వస్తు రూపేనా కానుకలుగా భక్తుల సమర్పణతో వస్తూ ఉంటాయి... ఏళ్ల తరబడి కైంకర్యాలకు స్వామివారి ఆలన పాలనకు దాతలు భూములు ఇచ్చినా వాటిని కాపాడే స్థితి లేక అన్యాక్రాంతమయ్యాయి...ఇదే కోణంలో భక్తుల పాలిటి కొంగుబంగారంగా వచ్చే కానుకలు అధికారిక కమిటీ లేకపోవడంతో ప్రైవేటు వ్యక్తుల పెత్తనం తో వాటికి లెక్క పత్రం లేని పరిస్థితి...శివుని ఆజ్ఞ లేనిది చీమైన కుట్టదన్న నానుడికి భిన్నంగా వందనం రామలింగేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న పరిస్థితులపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం

2లో

- ఆలనా పాలన కైంకర్యాలు అంతా గాలివాటమే!!
- భూములు ఆదాయం ఉన్నా..
- స్వామి వారి ఖాతాలో నిధులు శూన్యం
- రామలింగేశ్వర స్వామి ఆలయంపై ప్రైవేటు వ్యక్తుల పెత్తనం



పర్యవేక్షణ బాధ్యతను విస్మరించిన ఎండోమెంట్ శాఖ

# ముక్కంటి సొమ్ము జాడేది!!

### ఆలనా పాలన కైంకర్యాలు అంతా గాలివాటమే!!

### భూములు ఆదాయం ఉన్నా..స్వామి వారి ఖాతాలో నిధులు శూన్యం

### రామలింగేశ్వర స్వామి ఆలయం పై ప్రైవేటు వ్యక్తుల పెత్తనం

### పర్యవేక్షణ బాధ్యతను విస్మరించిన ఎండోమెంట్ శాఖ

చింతకాని ప్రభాతవార్త

మధిర నియోజకవర్గం పరిధిలోని చింతకాని మండలం వందనం గ్రామం జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఉంది. ఈ గ్రామంలో ఉన్న మహిమాన్విత దేవునిగా పూజలు అందుకుంటున్న శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం ఏళ్ల నాటి నుండి భక్తులకు కొంగుబంగారంగా ఈ ప్రాంత ప్రజలను స్వామి వారు రక్షిస్తున్నాడన్న నమ్మకం ప్రజల్లో ఉంది. స్వాతంత్రానికి పూర్వం నుండే ఈ ఆలయానికి దాతలు కానుకల రూపాయి నా వస్తువు రూపంగా నే కాకుండా భూములను కూడా స్వామివారికి దానంగా ఇవ్వడం చరిత్ర సాక్ష్యం. కాగా ఎండోమెంట్ శాఖ ఆధీనంలో కొనసాగుతున్న ఈ ఆలయానికి అధికారికంగా పర్యవేక్షణ అధికారిగా కొనసాగుతూ వస్తున్న అధికారులు ఇప్పటివరకు స్వామివారి స్థిర చర ఆస్తుల విషయంలో బాధ్యతాయుతమైన పర్యవేక్షణ చేపట్టలేదు అన్నది సుస్పష్టం. ఎందుకు సాక్షి భూతంగా ఇటీవల ప్రభాతవార్త పలు కథనాలను వెలుగులోకి తీసుకువచ్చి రెవిన్యూ ఎండోమెంట్ శాఖలను నిద్రలేపింది. ఈ క్రమంలో పలు అంశాలు స్థానిక గ్రామస్తులు ప్రభాతవార్త దృష్టికి తీసుకురావడం జరిగింది. దీనిలో ప్రధానంగా ఆలయానికి సంబంధించి భక్తులు సమర్పిస్తున్న కానుకలు వెండి బంగారు వస్తువులు, చీరలు పంచలు ఇతర వస్తువులు, నగదు విరాళాలు అధికారికంగా కాకుండా ఆలయానికి సంబంధం లేని వారు ధర్మకర్తలుగా చెప్పుకుంటూ ప్రత్యక్ష జోక్యాన్ని కొనసాగిస్తున్నారని ఆక్షేపణలు వ్యక్తం చేయడం గమనార్హం. ఇందుకు బలం చేకూర్చే విధంగా స్వామివారి కైంకర్యాలకు ఆలయ అవసరాలకు సంబంధించి అధికారికంగా నిర్వహించాల్సి న బ్యాంకు ఖాతాలో ఎటువంటి సొమ్ము జమ చేయకపోవడం జరుగుతూ వస్తున్నదని విమర్శలు చేయడం జరిగింది. ఆలయంలో జరిగే ప్రత్యేక కార్యక్రమాలు పూజాదికాలకు సంబంధించి మహాశివరాత్రి లాంటి పర్వదినాలలో కూడా ఆలయ పర్యవేక్షణ అధికారి పాత్ర నామమాత్రంగానే ఉంటుందనేది భక్తుల విమర్శ. ఇప్పటివరకు రికార్డుల్లో మాత్రమే ఉన్న స్వామివారి 16.1 ఎకరాల భూమి కి సంబంధించి కనీసం హక్కు బాధ్యతలను కూడా పరిశీలించలేని దుస్థితిలో అధికారులు వ్యవహరించిన తీరు విమర్శల పాలవగా, ప్రస్తుతం వెలుగుచూసిన స్వామివారి ఆభరణాలు కానుకలు ఏళ్ల తరబడి వీటికి సంబంధించిన ఆదాయ వ్యయాల లెక్కలు నీటి మీద రాతలు గానే ఉండడం కొనసాగుతూ వస్తుండడం జరుగుతున్నదని భక్తులు విస్తు పోయే విషయాలను వెల్లడించడం ఎండోమెంట్ శాఖ వ్యవహార శైలికి నిదర్శనం.



రామలింగేశ్వర స్వామి ఆలయ వ్యవహారాలపై విచారణ నిర్వహించాలి

వందనం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయానికి సంబంధించి గడిచిన కొన్నేళ్లగా జరుగుతున్న వ్యవహారాలపై ఆదాయవేయాలపై తక్షణమే విచారణ నిర్వహించాలని గ్రామస్తులు భక్తులు కోరుతున్నారు. స్వామివారికి సంబంధించి భక్తులు సమర్పించిన కానుకలు వెండి బంగారు వస్తువులు రికార్డుల పరంగా బహిరంగపరచాలని కోరుతున్నారు.

#### ఆలయ కమిటీ ఏర్పాటు చేయాలి

ఎండోమెంట్ శాఖ పరిధిలో కొనసాగుతున్న ఈ ఆలయానికి ధర్మకర్తల కమిటీని ఏర్పాటు చేసి అభివృద్ధి కి నిధులు కేటాయించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను ప్రజలు కోరుతున్నారు.

#### ఆలయానికి అధికారిక కమిటీ లేదు

(అసిస్టెంట్ కమిషనర్ వీరస్వామి) రామలింగేశ్వర స్వామి దేవస్థానం నిధులు గోల్ మాల్, అధికారికంగా దేవస్థానం కమిటీలు ఏమైనా ఉన్నాయా .. దేవస్థానం సంబంధించి నిధులు ఎక్కడ ఉన్నాయి అనే విషయంపై వార్త ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ వీరస్వామిని ప్రభాతవార్త వివరణ కోరగా, దేవస్థానానికి సంబంధించిన అధికారికంగా కమిటీ ఏమీ లేవని ఆ నిధులు, బంగారు ఆభరణాలు ఎక్కడున్నాయో పూర్తిస్థాయిలో తెలుసుకొని చెప్తానని తెలిపారు.

#### డబ్బులు వేస్తేనే కదా అకౌంట్లో ఉండేది ... (ఈవో రామకోటేశ్వరావు)

రామలింగేశ్వర స్వామి దేవస్థానం అకౌంట్లో డబ్బులు జమ అయ్యాయా..? ఆ నిధులు ఎక్కడున్నాయి..? ఆ వెండి ,బంగారాలు ఎక్కడ దాచారు అనే విషయంపై దేవస్థానం ఈవో రామకోటేశ్వరావు ను వివరణ కోరగా దేవస్థానం కమిటీ ఎకౌంటు ఓపెన్ చేయటం వాస్తవమేనని కానీ ఆ అకౌంట్లో నిర్వాహకులు డబ్బులు వేస్తేనే కదా ఉండేది వాళ్ళు అకౌంట్లో డబ్బులు వేయటం లేదని ఆ దేవస్థానానికి సంబంధించిన వెండి బంగారాలు కూడా ఎవరి దగ్గర ఉన్నాయో నాకు తెలియదని తెలిపారు.



# శాంతియుత వాతావరణంలో వినాయకు నిమజ్జనం జరగాలి

### -ఎటువంటి ప్రమాదాలకు తావు లేకుండా ప్రణాళికలు

### -పటిష్ట బందోబస్తు నడుమ నిమజ్జనోత్సవం

### -అధికారులకు భక్తమండలి నిర్వహకులు సహకరించాలి

### -నిమజ్జన ఘాట్ వద్ద 24 గంటలకు సౌకర్యాలు

### -జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచల పట్టణంలో వినాయక నిమజ్జన కార్యక్రమం ఎటువంటి ప్రమాదాలు జరగకుండా, విజయవంతంగా, శాంతియుతంగా, సురక్షితంగా జరిగేందుకు వినాయక భక్తమండలి నిర్వాహకులు అధికారులకు సహకరించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో వినాయక ప్రతిమలను నిమజ్జనం చేసి సురక్షితంగా గమ్యస్థానాలకు వెళ్లేలా అధికారులు చర్యలు తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం భద్రాచలంలోని గోదావరి ఘాట్ దగ్గర ఏర్పాటుచేసిన నిమజ్జనం ప్రదేశాలను సబ్ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్టతో కలిసి గోదావరిలో వినాయక ప్రతిమలను ఏ విధంగా నిమజ్జనం జరుగుతున్న విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి నది తీర ప్రాంతంలో నిమజ్జన ఘాట్‌ల వద్ద లాంచీలు బారికేడింగ్, లైటింగ్, సీసీ కెమెరాల పర్యవేక్షణ, తాగునీరు, వైద్య బృందాలు, గజ ఈతగాళ్లు వంటి అన్ని ఏర్పాట్లు చేసి 24 గంటలు సిబ్బంది నిమజ్జనం చేసే భక్తులకు అందుబాటులో ఉండాలని, నదీ తీర ప్రాంతంలో ఎటువంటి అపశృతి జరగకుండా గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ భక్తులకు, గణేశ మండపాల నిర్వాహకులకు ముఖ్య సూచనలు చేశారు. వినాయక విగ్రహాల ఊరేగింపులో భక్తులు క్రమశిక్షణతో వ్యవహరించాలని, పెద్ద సంఖ్యలో గుంపులు ఏర్పడి అల్లర్లు చేయకుండా శాంతియుతంగా ఊరేగింపులు నిర్వహించాలన్నారు. ఊరేగింపుల సమయంలో డీజేలు, అధిక శబ్దపూరిత మ్యూజిక్ వాడకూడదని, ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించకుండా మున్సిపల్, పోలీస్ శాఖల సూచనల మేరకు మాత్రమే ఊరేగింపులు కొనసాగించాలన్నారు. నిర్దేశించిన ప్రదేశాలలోనే వినాయక నిమజ్జనం చేయాలని అన్నారు. వాహనాలను నిర్దిష్ట పార్కింగ్ ప్రాంతాల్లోనే నిలపాలని, చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు నదీ ఘాట్ ప్రాంతంలో జాగ్రత్తలు పాటించాలని భక్తులకు సూచించారు. మద్యం సేవించి నిమజ్జన కార్యక్రమాలకు రాకూడదని, విగ్రహాల నిమజ్జనం క్రమపద్ధతిలో జరగాలని ఆయన హెచ్చరించారు. జిల్లా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణతో, శాంతియుతంగా వినాయక నిమజ్జన కార్యక్రమం అధికారుల సూచనల మేరకు చేసి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఏ ఈ వెంకటేశం, మత్స్యశాఖ ఇంతియా జ్, భద్రాచలం తాసిల్దార్ వెంకటేశ్వర్లు, సీఐ నాగరాజు, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## భద్రాద్రి దేవస్థానంలో తెరుచుకుంటున్న

# అంతరాలయ ప్రధాన గేట్లు

### -అర్చకుల జోక్యమా... కింది స్థాయి అధికారుల అత్యుత్సాహమా ?

### -దేవస్థాన ఆదాయానికి భారీగా గండి పడే అవకాశం

### -నూతన ఈవో ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

### -రోజువారీ స్వామి వారి ఆదాయాన్ని బహిర్గతం చేయాలి

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శ్రీస్వామి వారి అంతరాలయం ముందు ఉన్న ప్రధాన గేట్లు తెరుచుకుంటున్నాయి. మునుపటిలా కాకుండా అలా ఎలా తెరుచుకుంటున్నాయని కొందరు స్థానికులు ప్రశ్నిస్తే కొందరు అర్చకులకు సంబంధించిన వారంటూ ... మరికొందరు కింది స్థాయి అధికారులకు తెలిసిన వారంటూ ఒకరిపై ఒకరు ఛాడీలు చెప్పుకుంటున్నారు. గతంలో గత కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి ఉండగా అంతరాలయం ముందు ఉన్న ప్రధాన గేట్లు ఐఏఎస్, ఐపీఎస్, వీవీఐపీలు మాత్రమే దర్శనార్థం వస్తే తెరిపించేవారు. అంతకు ముందు ఏ అధికారి వచ్చినా రెవెన్యూ, పోలీసు, ప్రెస్, ఎండోమెంట్ అంటూ నాలుగు విభాగాలుగా విభజించి ప్రొటోకాల్ అనే ప్రత్యేక క్యూలైన్‌ను ఏర్పాటు చేసి అందులో అనుమతించేవారు. ప్రొటోకాల్ పద్ధతిన వచ్చే వారు సైతం ఇద్దరు, ముగ్గురు మినహా అదనంగా వస్తే వారికి టిక్కెట్లు తీసుకోమనేవారు. ఇలా ఒక్క ఆదివారానికి దేవస్థానానికి సమకూరే ఆదాయం రూ.50వేల నుంచి రూ.90వేలు ఆపై మాటే. దర్శనార్థం వచ్చిన పలు శాఖల విఐపీలు టిక్కెట్ తీసుకునేటప్పుడు కొంత అగౌరవానికి గురవుతున్నామనే భావనకు గురైనా సమకూర్చిన ఆదాయాన్ని చూసి మా వళ్ళ రామయ్యకు ఇంత ఆదాయం వచ్చిందా అని ఆశ్చర్యపోయి సంతృప్తి చెందేవారు. ఈ సంస్కృతి అందరికి అలా అలవాటై పోయింది. కానీ ఆమె బదిలీ కాగా కొందరు దేవస్థానంలోని ఉద్యోగులు, అర్చకులు తమ స్థానికత పెద్దరికం పెంచుకునేందుకు శ్రీస్వామి వారు కొలువై ఉన్న అంతరాలయం ముందు ఉన్న గేట్లు తమ ఇష్టానుసారం తెరుస్తున్నారని, ప్రోటోకాల్ పద్ధతినే మరిచారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



#### భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆదాయం భక్తులపైనే ఎంత ఆధారపడి ఉందో ...

భద్రాచలం చుట్టుపక్కల ఉన్న ప్రకృతి అందాలు, పురాతన ఆధ్యాత్మిక ఆనవాళ్ళు వీక్షించేందుకు వచ్చే పర్యాటకులు, సందర్శకులపై కూడా అంతే ఆధారపడి ఉంది. గోదావరి వరదల కారణంగా కొంత జంకి మునుపటి స్థాయిలో భక్తులు, పర్యాటకులు భద్రాచలం వచ్చేందుకు అంతగా ఆసక్తి చూపించకపోవడం వలన దేవస్థానం ఆదాయం కొంత తగ్గే ప్రమాదం ఉందని పలువురు పేర్కొంటుండగా ... దేవస్థానంలోని పలువురు సిబ్బంది చేష్టలకు స్వామి వారి ఆదాయానికి మరింత గండి పడే అవకాశం ఉందని రామభక్తులు వాపోతున్నారు. కావున ఇటీవల నూతనంగా కార్యనిర్వహణాధికారిగా బాధ్యతలు చేపట్టిన కే.దామోదర్‌రావు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి, మునుపటి స్థాయిలోనే దేవస్థానం ఆదాయం, హుండీ ఆదాయం పెంచే దిశగా కృషి చేయాలని రామభక్తులు కోరుతున్నారు.

#### స్వామి వారికి వచ్చే రోజువారీ ఆదాయాన్ని బహిర్గతం చేయాలి

రోజు వారీగా శ్రీస్వామి వారికి ఆర్జిత పూజలు, పలు టిక్కెట్లు, ప్రసాదం, అన్నదానం నిమిత్తం భక్తులు సమర్పించే ఆదాయం బహిర్గతం చేయాలని పలువురు రామభక్తులు కోరుతున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం, యాదగిరిగుట్ట వంటి ప్రధాన క్షేత్రాల్లో ఏ రోజు ఆదాయం ఆ రోజే వివరణాత్మకంగా బహిర్గతం చేసే వారని, అదే తరహాలో భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి వచ్చే ఆదాయాన్ని కూడా బహిర్గతం చేయాలని రామభక్తులు కోరుతున్నారు. దీని వలన దేవస్థానంకు మరింత ఆదాయం పెంచే విధంగా తమ వంతు కృషి చేసేందుకు అవకాశం ఉంటుందని, లేదంటే ఆదాయం రాకపోవడం గల కారణాలు తెలుసుకునేందుకు వీలు ఉంటుందని తెలుపుతున్నారు.

# జిల్లాలో 8 గ్రామాలలో పూర్తిగా సోలార్ వెలుగులు

**ఎక్కువగా వినియోగించే గ్రామంకు రూ.1 కోటి ప్రోత్సాహకం**

**జిల్లా రెడ్కో మేనేజర్ పి.ఆజయ్ కుమార్**

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:* జిల్లాలో 8 గ్రామాలను సోలార్ గ్రామాలుగా ఎంపిక చేసినట్లు జిల్లా రెడ్ కో మేనేజర్ పి. అజయ్ కుమార్ వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణ నందు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో సోలార్ వెలుగుల పై అవగాహాన సదస్సు ను నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా రెడ్కో మేనేజర్ పి. అజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్యధర్ యోజన పథకం ద్వారా సోలార్ విద్యుత్ ను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. తొలుత జిల్లాలో తనికెళ్ళ, కొణిజర్ల, తల్లాడ, అన్నారుగూడెం, వల్లభి, ముదిగొండ, నేలకొండపల్లి, కందుకూరు గ్రామాలను సోలార్



మోడల్ విలేజ్ లుగా ఎంపిక చేసినట్లు ఆయన చెప్పారు. ప్రభుత్వం ఆదేశాల ఖిమేరకు ఆయా గ్రామాలలో సోలార్ వినియోగం పై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. 3 కేవాల్ట్స్ అవసరమైన వారికి రూ.78 వేలు సబ్సీడీని ప్రభుత్వం అందిస్తున్నట్లు చెప్పారు. సోలార్ విద్యుత్ వలన అనేక ప్రయోజనాలు ఉన్నట్లు ఆయన చెప్పారు. జిల్లాలో ఈ మోడల్ గ్రామాలలో ఎక్కువగా సోలార్ విద్యుత్ ను ఏర్పాటు చేసుకున్న గ్రామానికి ప్రభుత్వం రూ.1 కోటి ప్రోత్సాహం కింద నగదును అందించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ నిధులతో పంచాయతీ ద్వారా అనేక అభివృద్ధి పనులను చేసుకోవచ్చునని అన్నారు. సోలార్ విద్యుత్ కు వచ్చే నెల 3 వ తేది లోపు ధరఖాస్తులు చేసుకోవాలని ఆయన చెప్పారు. ఇంటి యాజమానులు ధరఖాస్తు చేసుకుంటే వారికి సబ్సీడీ అందుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి విద్యుత్ శాఖ ఏఈ కే.రామారావు, స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాసరావు, గ్రామ ప్రముఖులు ఏటుకూరి రామారావు, మామిడి వెంకన్న, జెర్రిపోతుల అంజని, కడియాల నరేష్, సిరికొండ రమేష్, గొలుసు రవి, కందిమళ్ల హరిబాబు, అనంతు సత్యనారాయణ, సొడేపోంగు ప్రశాంత్, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జనం ప్రశాంతంగా జరగాలి...

*కూసుమంచి, సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త)* కూసుమంచి మండలంలో గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేపడుతున్నామని తహసీల్దార్ రవికుమార్ అన్నారు. శుక్ర,శనివారాలలో జరిగే నిమజ్జనం ప్రశాంతంగా జరగాలని గురువారం ఎంపీడీవో రాంచందర్ రావు, ఎస్సై నాగరాజులతో పాటు కూసుమంచి కార్యదర్శి నీరజలతో కలిసి గంగాదేవి చెరువు పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా సుమారుగా 100పైబడి విగ్రహాలు నిమజ్జనానికి రావచ్చునని తెలిపారు. మండలవ్యాప్తంగా అన్ని గ్రామాలలో చెరువులు, కుంటలు నిండినాయి కావున ఏగ్రామంలో విగ్రహాలు ఆగ్రామ చెరువులలోనే నిమజ్జనం చేసే విధంగా ముందస్తుగా ఆదేశాలు జారీ చేశామన్నారు. ఇక మండల కేంద్రంలోని గంగాదేవి చెరువుకు పరిసరగ్రామాలనుంచి వచ్చే



విగ్రహాలు పోలీసువారి సహకారంతో అనుకున్న సమయంకంటే ముందుగానే ఘాట్ కు చేర్చేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాలేరు రిజర్వాయర్ లో నిమజ్జనం నిషేధించిన కారణంగా కూసుమంచి నిమజ్జన ఘాట్ కేటాయించామని తెలిపారు. ఎట్టిపరిస్థితులలో కూడా పాలేరు రిజర్వాయర్ లో నిమజ్జనం చేయరాదని తెలిపారు. ఈ నిమజ్జనానికి గజఈతగాళ్లను 15మందిని రెండు షిఫ్టులుగా ఏర్పాటు చేశామని తెలిపారు. ఎంపీడీవో రాంచందర్ రావు మాట్లాడుతూ పంచాయతీ రాజ్ విభాగం నుంచి అన్ని విధాలా నిమజ్జనం సజావుగా సాగేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. సిబ్బందిని కూడా అదనంగా కేటాయించి పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామన్నారు. అనంతరం ఎస్సై నాగరాజు మాట్లాడుతూ.. నిమజ్జనం భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని కోరారు. డీజేలు, పెద్ద సౌండ్ చేసే పరికరాలు నిషేధంఅని తెలిపారు. విగ్రహాలు త్వరగా ఘాట్ కు చేర్చే విధంగా తమ సిబ్బందిని కేటాయిస్తామని, మండలంలో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అన్ని ఏర్పాట్లు తీసుకున్నామని తెలిపారు. ఎవ్వరు కూడా పోలీసుల సూచనలు పాటించకుండా, హెచ్చరికలు పెడచెవిన పెడితే చట్టపరంగా శిక్షార్హులు అవుతారని తెలిపారు. ఈ నిమజ్జనం కార్యక్రమంలో ఇరిగేషన్, విద్యుత్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్యశాఖ, రెవెన్యూ, మత్స్యశాఖ, పోలీస్, ఫైర్ తదితర శాఖల అధికారుల సమన్వయంతో నిమజ్జన ఘట్టాన్ని విజయవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నిశాఖల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బాలింత మృతి

**-సింధూ మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని బంధువుల ఆరోపణ**

**-అనారోగ్య సమస్యలే కారణం ...**

**ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్**

*భద్రాచలం, ప్రభాతవార్త :* భద్రాచలం పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో సింధు (29) అనే బాలింత చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. సింధూ మరణానికి ఏరియా ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని బంధువులు ఆరోపించారు. కుమార్తె మరణవార్త తెలియగానే తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. వారి పరిస్థితి చూసి చుట్టుపక్కల వారంతా కంట తడి పెట్టుకున్నారు. వివరాలలోకి వెళితే .. బూర్గంపహాడ్ మండలం సారపాకకు చెందిన అంజలిమూడి సింధు అనే మహిళ గత మూడు రోజుల క్రితం ఆడశిశువుకు జన్మనిచ్చింది. కాగా బుధవారం నోటి నుంచి నురుగలు రాగ గురువారం ఉదయం మృతిచెందింది. ఈ మేరకు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రామకృష్ణను ప్రభాతవార్త



వివరణ కోరగా ... ఫల్మనరీ ఎంబోలిజమ్ అనే చికిత్సకు గురైందని, రక్తం అధికంగా ఊపిరితిత్తులలోకి చేరిందని తెలిపారు. సాధారణంగా ఉన్నట్టుండి స్పృహ లేకుండా అస్వస్థతకు గురైతే గుండెపోటు లాంటిదని కార్డియాలజిస్ట్ను పిలిచి వైద్య పరీక్షలు చేశామని, గుండె కొంచెం నెమ్మదిగా కొట్టుకుంటుందని, అనంతరం డీ -డైమర్ పరీక్ష చేయగా ఊపిరితిత్తుల సమస్య అని తెలిసిందని, దాని లెవెల్స్ 10వేలు దాటేసరికి ఊపిరితిత్తులు మొత్తం మూసుకుపోయి వైద్యం చేసేందుకు కూడా శరీరం సహకరించకుండా అయ్యిందని తెలియజేశారు. వెంటనే సంబంధిత వైద్యులతో టెస్టులు చేయగా డీ-డైమర్ లెవెల్స్ 10వేలు దాటి ఉన్నాయని, ఇవి 1000 ఉంటేనే భయాందోళనకు గురయ్యేవాళ్ళమని, అటువంటిది 10వేలు దాటాయని తెలిపారు. అప్పటికే సింధు వెండిలేటర్పైన చికిత్స పొందుతుందని, జిల్లా ఉన్నత ఆసుపత్రికి తీసుకెళ్తామన్నా శరీరం సహకరించే పరిస్థితి లేదని, కుటుంబసభ్యులకు కూడా పరిస్థితి వివరించామని అన్నారు. అప్పటికి సింధూని వెండిలేటర్పైన ఉన్నా కూడా అప్పుడప్పుడు స్పృహలోకి రావడం, నురగలు కక్కడం వంటివి చేసేదని, దీంతో వైద్యం చేసే అవకాశం ఉందని వైద్యులంతా ఆశించామని అన్నారు. అన్ని స్కానింగ్లు చేశామని కొంత కోలుకుంటే యాంజోగ్రామ్ చేద్దామని అనుకున్నామని తెలిపారు. వైద్యులంతా సింధు చేరినప్పటికి నుంచి కాపాడేందుకు శ్రమించామని, కుటుంబసభ్యులందరికి పరిస్థితి వివరించగా అర్ధం చేసుకుని సహకరించారని, ఆసుపత్రి వద్ద ఎటువంటి ఆందోళన పరిస్థితులు జరగలేదని వివరణ ఇచ్చారు.

## నేరాలు-దారుణాలు

### బిబిఆర్ రైస్ మిల్లులో వ్యక్తి మృతి

*ఇల్లందు టౌన్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:* పట్టణంలోని బిబిఆర్ రైస్ మిల్లులో ఒకరు మృతి చెందిన ఘటన గురువారం జరిగింది. రైస్ మిల్లులో విద్యుత్ మరమ్మత్తులు చేస్తున్న క్రమంలో ఎలక్ట్రీషియన్ రమేష్ కు ఒక్కసారిగా విద్యుత్ షాక్ కొట్టడంతో ఘటనా స్థలంలో ఉన్న వారు గమనించి హుటాహుటిన ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. సదరు వ్యక్తిని పరిశీలించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని ఖమ్మం కు తీసుకెళ్లాలని సూచించారు. ఈ క్రమంలో రమేష్ మృతి చెందాడు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### సమాజంలో గౌరవప్రదమైంది ఉపాధ్యాయ వృత్తే




*తల్లాడ, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త* పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదిగినప్పుడు వారికి విద్యాబోధన చేసిన ఉపాధ్యాయుల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తారని డాన్ బాస్కో పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ ప్రదీప్రెడ్డి, అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ రాజు, డీన్ ఫాదర్ డేవిడ్ సుందర్లు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవానినన పురస్కరించుకుని ఓ రోజు ముందే పాఠశాలలో 52 మంది బోధన, బోధనేతర సిబ్బందిని సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో గౌరవ ప్రధమైన వృత్తి ఉపాధ్యాయులదేనని, ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతో విధులు నిర్వర్తించినప్పుడే సమాజంలో చెడు వ్యసనాలకు యువత దూరంగా



ఉంటుందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుకునే విద్యార్థులు ఉపాధ్యాయులు మారి సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగస్వాములై కార్యక్రమం విజయవంతంలో కీలకంగా మారారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులందజేశారు. వారు కూడా భవిష్యత్తులో ఉపాధ్యాయులు కావాలని ఏకైక లక్ష్యంతో నర్సరీ నుండి తొమ్మిదవ తరగతి వరకుఉపాధ్యాయ అవతారమెత్తి బోధించారు. కార్యక్రమానికి ముందు సర్వేపల్లి చిత్రపటానికి నివాళులర్పించారు.

### వెంకటాపురంలో అన్నదానం

*తల్లాడ, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త*



మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శివరాత్రి నరసింహారావు, ఈలప్రోలు వెంకటేశ్వరరావు, ఏనుగు రామారావు, పోలేపల్లి రామకృష్ణ, ఏరువ అప్పారావు, లక్ష్మణరావు, మస్తాన్, జానీ, పెద్ద సైదా పాల్గొన్నారు.

### ఘనంగా వినాయకుని నిమజ్జనం

*తల్లాడ, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త* తల్లాడ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్సి కళ్యాణ మండపం వద్ద నిర్వహించిన గణేష్ విగ్రహాల నిర్వహణ కమిటి ఆధ్వర్యంలో నిమజ్జన కార్యక్రమం సంధర్భంగా మహిళలు పాల్గొని కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. విగ్రహాన్ని ట్రాక్టర్పై ఊరేగించగా మహిళలు పెద్ద సంఖ్యలో కోలాటాలు ఆడుతూ ముందుకు సాగారు.

# మట్టి గణపయ్యకు డ్రైఫ్రూట్స్ విప్పపువ్వు లడ్డూ సమర్పించిన భక్తుడు



<u>భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :</u>
దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం పుణ్యక్షేత్ర పట్టణంలో యంగ్ బాయ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మట్టి గణపయ్యకు 10 కేజీల విప్పలడ్డూను సమర్పించాడు బోర పెద్దిరెడ్డి అనే భక్తుడు. అనంతరం గణపతి మహారాజుకు దూపదీపనైవేద్యలు అందించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భద్రాద్రి రామయ్య వనవాసం చేసిన ఈ ప్రాంతంలో వైకుంఠ రాముడికి అత్యంత ప్రీతిపాత్రనైనది కూడా విప్ప ప్రసాదమే అని పర్యావరణ రహిత విగ్రంగా పేరొంది 18 అడుగుల మట్టి గణపయ్యకు వాటర్ కలర్స్ తో సుందరంగా కొలువై పూజలందుకుంటున్న గణపతి మహారాజుకు విప్పాపువ్వు డ్రైఫ్రూట్స్ లడ్డు అందించి మొక్కును తీర్చుకున్నానని భక్తుడు తెలిపాడు. బొజ్జ గణపయ్యకు నిర్వహించిన పూజా కార్యక్రమంలో పి. శ్రీకాంత్ రెడ్డి, మల్లెల లోకేష్ కుమార్, సీరపు సాయి సంపత్ రెడ్డి, ఆకుల వెంకట్, పుష్పగిరిలు పాల్గొన్నారు.




# పోడు సాగుదారుల పట్టా భూమిలో పత్తి మొక్కలు పీకిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

## -ఐటిడిప పీవోకు మాజీ ఎంపీ డాక్టర్ మీడియం బాబురావు వినతి

## -విచారణ చేసి అధికారులపై చర్యలు తీసుకుంటానని పిఓ హామీ



<u>భద్రాచలం, ప్రభాతవార్త :</u>
పోడు సాగుదారుల పట్టా భూమిలో పత్తి మొక్కలు పీకిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని, పోడు సాగుదారులపై ఫారెస్ట్ అధికారుల దాడులు ఆపాలని చెరువు సింగారం తాటి కాసులమ్మకు న్యాయం చేయాలని మాజీ ఎంపీ డాక్టర్ మీడియా బాబురావు డిమాండ్ చేశారు. ఫారెస్ట్ అధికారుల దాడిలో పంట పొలం నష్టపోయిన తాటికాసులమ్మ మరియు గ్రామస్తులు అందరూ కలిసి ఐటీడీఏ పి.ఓ.కు వినతి పత్రం అందించడం జరిగింది. స్పందించిన పిఓ విచారణ చేసి అధికారులపై చర్య తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ మీడియా బాబురావు మాట్లాడుతూ బూర్గంపాడు మండలం చెరువు సింగారం గ్రామానికి చెందిన పోడు పట్టా కలిగి ఉన్న తాటి కాసులమ్మ రెండు ఎకరాల పత్తిని ఫారెస్ట్ అధికారులు, కొండ్రు నాగరాజు, రామ్మూర్తి, వారితో మరో ఇద్దరు మొత్తం నలుగురు కలిసి పత్తి చేను పీకేసారని వారి పైన కేసులు నమోదు చేయాలని తాటి కాసులమ్మకి నష్టపరిహారం కట్టించాలని ఆయన డిమాండ్ చేశారు. అటవీ హక్కుల చట్టాన్ని ఉల్లంఘిస్తున్న ఫారెస్ట్ అధికారులు గిరిజనుల జోలికి వస్తే సహించేది లేదని డాక్టర్ మీడియం బాబురావు హెచ్చరించారు. ఐటిడిప పిఓ వారికి ఫారెస్ట్ అధికారులు పీకిన పంటను తీసుకువచ్చి ఐటిడిప పిఓపి చూపించి వారిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఐటిడిప పిఓ నష్టపోయిన రైతుకు న్యాయం చేస్తామని, ఐటిడిప పిఓ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, గిరిజన సంఘం జిల్లా నాయకులు కుంజ్జా శ్రీనివాస్, కెవిపిఎస్ నాయకుడు రాయల వెంకటేశ్వర్లు, సర్ప సత్యానారాయణ, సర్ప ముత్తయ్య, సున్నం లక్ష్మయ్య, పోడియం రాజమ్మ ,తాటి సుజాత, తాటికొండ రాణి ,పొట్ట వెంకటేష్, మర్మం కృష్ణ ,మడకం భీమయ్య , మడకం వీరస్వామి, కొమరం బాలకృష్ణ, కుర్స సుజాత, సర్ప రేణుక, సున్నం కృష్ణ, సర్ప శాంతి, తదితరులు పాల్గొన్నారు..

# 200 మందికి కంటి ఆపరేషన్లు

## -పుష్పగిరి కంటి ఆసుపత్రికి ఆపరేషన్ల కొరకు 5వ బ్యాచ్ పేషెంట్ల తరలింపు

<u>భద్రాచలం, ప్రభాతవార్త :</u>



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం, లయన్స్ క్లబ్ జటావు, వికాస తరంగిణి, ఎన్.ఆర్.ఐ. వాసవి అసోసియేషన్ యుఎస్ఏ వార్ల అధ్వర్యంలో పుష్పగిరి కంటి అసుపత్రి సికింద్రాబాద్ బృందం నిర్వహించిన ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరములు విజయవంతమయ్యాయి. ఇందులో భాగంగా గురువారం 5వ బ్యాచ్లో భాగంగా 41 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించేందుకు సికింద్రాబాద్ పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించే కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ భద్రాచలం జోన్ చైర్మన్ కురిచేటి శ్రీనివాసరావు ప్రోగ్రామ్ చైర్మన్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా కురిచేటి శ్రీనివాసరావు మాట్లాడుతూ .. కంటి ఆపరేషన్లకు సికింద్రాబాద్ వెళ్తున్న వారు మంచి కంటి చూపుతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. అనంతరం డా.ఎస్.ఎల్. కాంతారావు డిస్టిక్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ అంధత్వ నివారణ కార్యక్రమం 1984 సంవత్సరంలో కురిచేటి శ్రీనివాసరావు తండ్రి కురిచేటి పాండురంగారావు భద్రాచలంలో ప్రారంభించినారని, నాటి నుండి నేటి వరకు వేలాది మంది పేద ప్రజలకు కంటి ఆపరేషన్లు లయన్స్ క్లబ్, ఆవోపా ద్వారా నిర్వహించడం జరిగిందని, వారి సేవలను అభినందనీయమన్నారు.

తండ్రి మాదిరిగానే కురిచేటి శ్రీనివాసరావు సైతం సేవలు అందిస్తున్నారని, ముమ్ముందు ఎక్కువ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ప్రాజెక్టు ఆఫీసర్ ఐటిడిఎ భద్రాచలం బి.రాహుల్ సహాయ సహకారాలతో ఈ శిబిరములు నిర్వహించగలుగుతున్నామని, వారికి ధన్యవాదాలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 600 మంది కంటి ఆపరేషన్లకు ఎంపికైనారని, ప్రతి బ్యాచ్లో 41 మంది చొప్పున 15 బ్యాచ్లుగా కంటి ఆపరేషన్ల కొరకు హైదరాబాద్లోని పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించు కార్యక్రమం చేపడుతూ గురువారం 5వ బ్యాచ్గా 41 మందిని ఆపరేషన్ నిమిత్తం పుష్పగిరి కంటి ఆసుపత్రికి సికింద్రాబాద్కు తరలించామని, ఇప్పటి వరకు 200 మందికి కంటి ఆపరేషన్లు పూర్తి అవుతాయని డా.ఎస్.ఎల్.కాంతారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్, వై. సూర్యనారాయణ, లయన్ కమలా రాజశేఖర్, లయన్, నక్కా వెంకన్న, లయన్ యం. సిద్ధారెడ్డి, జి.రాజారెడ్డి, జి. సంజీవరావు, ఆదినారాయణ, మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చేతి కందిన పంటను పీకేసిన ఫారెస్ట్ వారిపై చర్యలు తీసుకోవాలి

## -సిపిఐ డిమాండ్



<u>బూర్గంపహాడ్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:</u>
బూర్గంపహాడ్ మండల పరిధిలోని ముసలమడుగు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న చెరువు సింగారం ఎస్టీ కాలనీలో గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బూర్గంపహాడ్ మండల సమితి జిల్లా నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ వారు గిరిజన మహిళ తాటి కాసులమ్మకు చెందిన పత్తి పంటను, పీకిన రెండు ఎకరాల పత్తిని పరిశీలించారు. వివరాలు స్థానికులను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు ఫారెస్ట్ వారు మాపై దౌర్జన్యాలకు పాల్పడుతూ మమ్మలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని చెప్పినారు. అందులోని భాగమే ఫారెస్ట్ వారు ఒంటెద్దు పోకడలు మానుకొని గిరిజనులపై దాడులు ఆపాలని ఫారెస్ట్ వారిని సిపిఐ పార్టీ హెచ్చరించడం జరిగింది. మరియు తాటి కాసులమ్మ రెండు ఎకరాల పత్తి పంటను పీకేసిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముర్వా వెంకటేశ్వరరావు( లడ్డ ), వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పేరాల శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చెరువు సింగారం గ్రామం లో తాటి కాసులమ్మ అనే ఆదివాసీ గిరిజన మహిళ భర్త చనిపోవడంతో ఒంటరి మహిళ, ఐదుగురు అడపిల్లలతో ఆమె జీవనం కొనసాగిస్తుంది. 2007సంవతసరంలో నాలుగు ఎకరాల పోడు భూమికి అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కు కోసం దరఖాస్తు చేసుకున్నది, 2009 సంవత్సరం లో అటవీ హక్కుల జిల్లా స్థాయి కమిటీ ఆమోదించి హక్కు పత్రం ఇచ్చింది. కానీ సెప్టెంబర్ 1 వ తేదీన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లయిన కొండ్రు నాగరాజు, రామ్మూర్తి లు తాటి కాసులమ్మ రెండు ఎకరాల పత్తి చేనులో అక్రమంగా జొరబడి పత్తి మొక్కలు పీకేసినారు. దీంతో పత్తి పంట పై ఆధారపడి జీవిస్తున్న కాసులమ్మకు తీవ్ర నష్టం వాటిల్లింది. కావున ఆమెకు ఐదు లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా పత్తి చేను పీకిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సబ్కా నాగేశ్వరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు అలవాల సీతారామరెడ్డి, మండల సహాయ కార్యదర్శి పాండవుల బిక్షం.సిద్దారపు సుబ్బారెడ్డి .సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి .ఎస్ పుల్లయ్య,రాంబాబు, జనార్దన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జోత్సవం

<u>దుమ్ముగూడెం, ప్రభాతవార్త :</u>
దుమ్ముగూడెం మండలం గ్రామంలో కే.లక్ష్మీపురం గ్రామంలో కొలువైన గణపతను అంగరంగ వైభవంగా నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు డప్పు వాయిద్యాలతో గణపయ్యను ఊరేగించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నంది సీతారాములు గంధసిరి వెంకన్న, కనుబుద్ధి దేవ, నంది సత్యం,కొన్నే రాములు, అనంతుల సత్యనారాయణ రమేష్, బిల్లా సాంబిరెడ్డి, జలగం రాజేష్, కొంపెల్లి మహేష్, నూకల కృష్ణ, దాసు పెల్లి ఉపేంద్ర, జిలకర స్వామి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మంలో ఘనంగా సరస్వతి పూజలు

## - భారీగా తరలివచ్చిన మహిళా భక్తులు

<u>ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:</u>



ఖమ్మంలోని ఎస్బిఐటి కాలేజ్ సమీపంలోని రామచంద్రయ్య నగర్ లో ఉన్న గణేష్ మండపం వద్ద గురువారం సరస్వతి పూజలు ఘనంగా నిర్వహించారు. గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సరస్వతి పూజ కార్యక్రమాలను కమిటీ నిర్వాహకులు అట్టహసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి సన్నిధిలో పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# రికార్డు ధర పలికిన జిసిఏ యూత్ వినాయకుని లడ్డు

<u>బూర్గంపహాడ్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:</u>



బూర్గంపహాడ్ మండలంలోని గౌతపురం కాలనీలో జి సి ఏ యూత్ ఆధ్వర్యంలో గ్రామంలోని శ్రీకృష్ణ పాండవుల గుడి వద్ద జిసిఐ యూత్ ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా పూజలు అందుకున్న గణనాథుడు పావన గోదావరి లో నిమజ్జనానికి తరలి వెళ్లే సమయంలో ఆ గణనాథుడి చేతిలోనే 15 కేజీల లడ్డూ వేలం పాట ఉత్కంఠ భరితంగా జరిగింది ఈ వేలం పాటలో 30,116 ( ముప్పై వేల నూట పదహారు రూపాయలకు) మాచర్ల వీరబాబు గారు కైవసం చేసుకున్నారు.

# రైటర్ బస్తీలోని వినాయక మండపంలో అన్నదానం

**- పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 4 – ప్రభాతవార్త:

మున్సిపాలిటీ పరిధిలోని రైటర్ బస్తీ కాళికమాత దేవాలయం వద్ద బ్రదర్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక మండపంలో గురువారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆళ్ళ మురళీ, నాగేంద్ర త్రివేది, జేబి శౌరి పాల్గొని ప్రారంభించారు. ముందుగా అక్కడే ఉన్న కాళీమాత ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక మార్గంలో ఉన్న వారికి అన్నదానం ఒక పవిత్రమైన అర్పణగా భావించడం భారతదేశంలో కొన్ని వేల సంవత్సరాలుగా ఉన్న ఒక గొప్ప సంస్కృతి అన్నారు. ఇలా అన్నదానం ప్రాముఖ్యత గూర్చి వివరించారు. అన్ని దానాలోకెలా అన్నదానం మిన్న అని అన్నారు ఉత్సవ కమిటీ ఈ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శేఖర్, బండి భాస్కర్, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.





# సింగరేణి వాస్తవ లాభాలు ప్రకటించాలి...

**- 35 శాతం వాటా చెల్లించాలి...**

**- సొంత ఇంటి పథకం అమలుకు కార్మికులు బ్యాలెట్ ఓటులో పాల్గొనాలి..**

**- ఈనెల 11, 12 తేదీల్లో కార్మిక పని ప్రదేశాల్లో బ్యాలెట్ బాక్స్‌ల ఏర్పాటు..**

**- సింగరేణి సివిల్ విభాగంలో అవినీతి పై విజిలెన్స్ విచారణ జరిపించాలి**

**- విలేకరుల సమావేశంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజిరెడ్డి**




కొత్తగూడెం, సెప్టెంబర్ 4 – ప్రభాతవార్త:

సింగరేణి కార్మికులకు సొంత ఇల్లు కావాలా.....? కంపెనీ క్వార్టర్ కావాలా....? అనే నినాదంతో ఈ నెల 11, 12 తేదీల్లో నిర్వహించే బ్యాలెట్ ఓటింగ్ కార్యక్రమంలో కార్మికులు పాల్గొని వారి అభిప్రాయాన్ని పని ప్రదేశాలలో ఏర్పాటు చేయనున్న బ్యాలెట్ బాక్సుల్లో ఓటింగ్ ద్వారా తెలియజేయాలని, సింగరేణి సంస్థ 2024 25 ఆర్థిక సంవత్సరంలో సాధించిన వాస్తవ లాభాలు ప్రకటించి అందులో 35 శాతం వాటా కార్మికులకు చెల్లించాలని, సింగరేణి సివిల్ విభాగంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని సింగరేణి కాంగ్రెస్ కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ( సిఐటియు ) రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజిరెడ్డి అన్నారు. గురువారం కొత్తగూడెం సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు కార్మికులకు ఇచ్చిన సొంత ఇంటి కల నెరవేర్చడంలో విఫలమయ్యాయని విమర్శించారు. సింగరేణి వ్యాప్తంగా కార్మికులకు సొంత ఇంటి కల నెరవేర్చాలని ఉద్దేశంతో కార్మికుల మనోగతాన్ని బహిర్గతం చేసేందుకు ఈనెల 11, 12 తేదీల్లో బొగ్గు గనులు, డిపార్ట్మెంట్ ప్రాంతాలలో సిఐటియు ఆధ్వర్యంలో సొంత ఇల్లా... లేక క్వార్టర్ కావాలా కార్మికులను అభిప్రాయాన్ని బ్యాలెట్ ఓటింగ్ ద్వారా తెలుసుకునేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు.. ఈ నెల 15వ తేదీన సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయాల ముందు పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహించేందుకు సిఐటియు పిలుపు నిచ్చిందని కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సింగరేణి సంస్థ 2024 25 ఆర్థిక సంవత్సరం లాభాలు వాటాను ప్రకటించకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉన్నప్పటికీ వెంటనే లాభాల వాటాలు ప్రకటించి కార్మికులకు 35 శాతం లాభాల వాటా బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. సొంత ఇంటి కల నెరవేర్చడంలో గెలుపొందిన కార్మిక సంఘాలు విఫలమయ్యాయని విమర్శించారు. సింగరేణి వ్యాప్తంగా రూ 25 లక్షల ఇల్లు నిర్మించుకునే అవకాశం ఉన్నదని సిఐటియూ స్పష్టం చేసిందన్నారు. 13 వందల ఎకరాల భూమిని సిఐటియు గుర్తించిన విషయాన్ని సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లామని పేర్కొన్నారు. ఈ స్థలంలో కార్మికులకు సొంత ఇల్లు నిర్మించే అవకాశం ఉందని సూచించారు.. సింగరేణి కార్మికుల నివాసం ఉంటున్న ఇల్లు శిథిలా వ్యవస్థకు చేరుకున్నాయని, వాటి జీవితకాల ముగిసిందని తెలిపారు. అయినప్పటికీ కార్మికులు అదే ఇళ్లల్లో ఉంటున్నారన్నారు. సింగరేణి కార్మికుల ఇళ్ల మరమత్తు పేరుతో సివిల్ డిపార్ట్మెంట్ అవినీతి అక్రమాలకు పాల్పడుతుందని ఆరోపించారు.. ఈ విషయమై విజిలెన్స్ విచారణ నిర్వహించాలని డిమాండ్ చేశారు. సింగరేణి మెరుగైన వైద్యం అందించడంలో విఫలమవుతుందని విమర్శించారు. మెడికల్ రిఫరల్ కేసులలో అవినీతికి తావు లేకుండా చేయాలని సూచించారు. కార్మికులకు, కార్మిక కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. క్లరికల్ నోటిఫికేషన్ విడుదల చేసినప్పటికీ పెండింగ్ పెట్టడం వెనక ఆంతర్యం ఏమిటన్నారు. బదిలీలకు ధరఖాస్తు పెట్టుకున్న కార్మికులు, ఉద్యోగులకు బదిలీలు నిర్వహిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని పేర్కొన్నారు. ట్రాన్స్ఫర్ దరఖాస్తు పెట్టుకున్న వెంటనే బదిలీ చేయాలని సూచించారు. ఎందుకు పెండింగ్లో పెడుతున్నారని ప్రశ్నించారు. మెడికల్ బోర్డు నిర్వహణ వెంటనే చేపట్టాలని కోరారు. సత్తుపల్లి ఏరియాలో నిర్మించిన సింగరేణి క్వార్టర్స్ లో తరచూ దొంగతనాలు జరుగుతున్నాయని, వీటిని అరికట్టాలని కోరారు. కాలనీ చుట్టూ ప్రహరీ నిర్మాణం చేపట్టాలని, గేట్ల వద్ద సెక్యూరిటీ సిబ్బందిని నియమించాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు.. వెంటనే సింగరేణి ఆర్థిక సంవత్సరంలో సాధించిన లాభాలు ప్రకటించి 35 శాతం లాభాల వాటా కార్మిక కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు వై. వెంకటేశ్వర్లు, గాజుల రాజారావు, సూరం ఐలయ్య, సంపత్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మంటపాలను సందర్శించిన ఐఎన్‌టీయూసీ నాయకులు

రుద్రంపూర్, సెప్టెంబర్ 4 – ప్రభాతవార్త:



గురువారం రోజున సింగరేణి సంస్థ లోని 5 ఇంక్లైన్ ఎస్.ఎన్.పి సి ఆఫీస్ నందు, మరియు రుద్రంపూర్ ఎన్సి క్వార్టర్స్ ఆఫీసర్స్ కాలనీ, నాలా ఏరియా ధన్బాద్ ఏరియా, కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్, రామవరం నెహ్రూ బస్తి, పెనగడపలలో ఉన్న గణేష్ మండపాలను ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, నాయకులతో కలిసి గణేష్ మండపాలను సందర్శించడం జరిగింది, ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ అందరూ బాగుండాలని, ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, పూజా కార్యక్రమలలో పాల్గొని, దేవుని ఆశీస్సులు పొందాలని, ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాల తో,అష్టఐశ్వర్యాలతో, ప్రశాంత జీవనం కొనసాగించాలని, ఈ సందర్భంగా వారు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో నాయకులు , కార్యకర్తలు, ఉద్యోగులు, అధికారులు, అలాగే నాలా ఏరియాలోని బస్తీవాసులు భక్తులు, నాయకులు, కార్యకర్తలు, మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# కొత్తగూడెం డివిజన్ వార్త

**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# నూతన డైరెక్టర్‌ను కలిసిన ఐఎన్‌టీయూసీ నాయకులు

రుద్రంపూర్, సెప్టెంబర్ 4 – ప్రభాతవార్త:



ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం, ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజు, నాయకులు నూతనగా డైరెక్టర్గా బాధ్యతలు చేపట్టిన తిరుమలరావును మర్యాద పూర్వకంగా హెడ్ ఆఫీస్లో కలిసి పుష్పగుచ్ఛమందించి స్వాగతం పలికారు. వక్తలు మాట్లాడుతూ... సింగరేణి సంస్థ ను ముందుకు తీసుకువెళ్లే బాధ్యత మీపై ఉందని సింగరేణి సంస్థలో రాబోవు కాలంలో సింగరేణి ద్వారా కొత్త మైన్స్, సోలార్ ప్రాజెక్టులు,ప్రారంభించాలని, మైన్స్ మరియు డిపార్ట్మెంట్లలో కొత్త ఎక్విప్మెంట్ ఏర్పాటు చేయాలని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని దీనికి ఐ ఎన్టియుసి యూనియన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు భీముడు, ఎం కొమురయ్య,మెంగని అశోక్, సీతారామరాజు, కాసర్ల సమ్మయ్య, గోపు కుమార్ స్వామి, చిలక రాజయ్య, ఎండి సత్తార్ పాష, కె. నటరాజ్, ఎం మల్లికార్జున్, కలవాల శ్రీనివాస్, కాగితం కృష్ణ, బాలు, సీతారాం, సందీప్, క్రాంతి కుమార్, గుత్తుల నవీన్, కె సత్యనారా యణ, పవన్, డి.ఎల్.ఆర్.నాయకులు జెట్టి మోహన్, ప్రదీప్, సతీష్, రాము, కే సురేష్, ఎం శ్రీనివాస్, జే వినోద్, సిహెచ్ రాజు, వీ. పరమేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మంటపాన్ని సందర్శించిన డీఎస్పీ

**- ప్రగతి నగర్‌లో ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 4 – ప్రభాతవార్త:



కొత్తగూడెం పట్టణ పరిధిలోని ప్రగతి నగర్లో 9 రోజుల పాటు శ్రీ సిద్ధి విఘ్నేశ్వర మహిళా భక్త బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలతో ఘనంగా గణేష్ నవరాత్రులు జరుపుకున్నారు. ప్రతి రోజు భక్తులు ప్రత్యేక అలంకారంలో పూజలు నిర్వహించారు.ప్రగతి నగర్లో బృందం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో కొత్తగూడెం డి.ఎస్.పి. అబ్దుల్ రహమాన్, 3 టౌన్ సిఐ. శివప్రసాద్, 1 టౌన్ సిఐ. కరుణాకర్ పాల్గొన్నారు. మహిళా బృందం అధ్యక్షురాలు దొడ్డి హైమావతి దపతులు భక్తులను మర్యాద పూర్వకంగా శ్రీ సిద్ధి విఘ్నేశ్వర మహిళా భక్త బృందం శాలువాతో సత్కరించారు.పూజల సందర్భంగా కొత్తగూడెం, ప్రగతినగర్ ప్రజలు అష్ట ఐశ్వర్యాలు, ఆరోగ్యం, శ్రేయస్సు కలగాలని స్వామికి ప్రార్థన చేశారు. అనంతరం భక్తులు స్వామికి నైవేద్యం సమర్పించారు. పూజా కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ సిద్ధి విఘ్నేశ్వర స్వామి కృపకు పాత్రులయ్యారు.



# పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యేలు

**లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 4 – ప్రభాతవార్త:**

మండలంలో లక్ష్మీదేవిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ సమావేశ భవనాన్ని కొత్తగూడెం నియోజకవర్గ శాసన సభ్యులు కూనంనేని.సాంబశివరావు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డిలు ప్రారంభించారు. ఈకార్యక్రంలో సీపీఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా , సొసైటీ ఉపాధ్యక్షులు కూచిపూడి.జగన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూణ్నె. శ్రీనివాస్, మైనార్టీ జిల్లా కార్యదర్శి గౌస్ పాషా, మాజీ సర్పంచ్లు తాటి.పద్మ, భూక్యా.పద్మ, వస్యనాయక్, ఉప సర్పంచ్ లు పూణ్నె.నాగమణి, మహేష్, మాజీ ఎంపీటీసీ కొల్లు.పద్మ, ఐఎన్టీయూసీ రజాక్, అఫ్సర్ ఖాన్, అయబ్ ఖాన్, కృష్ణ , సూరిబాబు, భవసింగ్, సీపీఐ



నాయకులు దిటి.లక్ష్మిపతి, గోవిందు, కుంజ.సుధాకర్, టింకు, సపవట్.రవి, మిర్యాల.రాము, ధనలక్ష్మి, లింగన్న, అధికారులు: ఎంపీడీవో అంకుబాబు, ఎంపీవో శ్రీనివాసరావు, రామకృష్ణ, రఘురామయ్య, వెంకటస్వామి, పంచాయతీ కార్యదర్శి అమ్మ.సాంబయ్య, శివలాల్, తదితరులు పాల్గొన్నారు.

# శోభాయమానంగా వరసిద్ధి వినాయకుడి ఉత్సవాలు...

**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 04(ప్రభాతవార్త):**

శ్రీ వరసిద్ధి వినాయకుడి ఉత్సవాలను అన్నపురెడ్డిపల్లి మండలం రాజాపురం గ్రామంలోని గ్రామస్తులు అత్యంత వైభవంగా జరుపుకుంటున్నారు.రాజాపురం గ్రామంలోని క్రింది రెడ్డి బజార్ సెంటర్లో ఏర్పాటు చేసిన మండపంలో ప్రతిష్టించిన వినాయకునికి భక్తులు భక్తి శ్రద్ధలతో ధూప,దీపలతో,నైవేద్యాలు సమర్పించి.పూజ కార్యక్రమాలు శోభాయమానంగా గురువారం జరుపుకున్నారు.మండపం వద్ద గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.మహా అన్నదాన కార్యక్రమంలో సుమారు 600 మందికి అన్నదానం చేశామన్నారు.మహా అన్నదాన కార్యక్రమంలో కమిటీ సభ్యులు చిలుకూరి వెంకటరెడ్డి,చిలుకూరి హేమంత్





రెడ్డి,కంచు వెంకటేశ్వరావు,పైడిమర్ల సురేష్ రెడ్డి,సూరనేని రవికుమార్,రావుల ఉదయ్ కిరణ్,జోగు సత్యం,కంచు వెంకటేశ్వరరావు,వెండి తిరుపతయ్య,బండి శ్రీనివాస్ రెడ్డి,బండి సత్యనారాయణ రెడ్డి,బండి నాగేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అన్నపురెడ్డిపల్లి మండలంలో ఘనంగా టీచర్స్ డే వేడుకలు

**అన్నపురెడ్డిపల్లి,సెప్టెంబర్ 04(ప్రభాతవార్త):**

అన్నపురెడ్డిపల్లి మండలం,ఎర్రగుంట గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల్లో విద్యాశాఖ మండలాధికారి ఉండేటి ఆనంద కుమార్ ఆధ్వర్యంలో టీచర్స్ డే వేడుకలు ఘనంగా గురువారం నిర్వహించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా పలు పాఠశాలల ఉపాధ్యాయులను ఎంపిక చేసి.శాలువాలతో సత్కరించారు.మొమెంటో,ప్రశంసా పత్రాలను అందజేసి అభినందనలు తెలియజేశారు. టీచర్స్ డే సందర్భంగా ఆనందకుమార్ మాట్లాడుతూ అన్ని వృత్తులలో ఉపాధ్యాయా వృత్తి పవిత్రమైనది... ఆదర్శమైనదని.. వెల్లడించారు. ఎర్రగుంట జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గుత్తెన శంకర్ మహదేవన్ మాట్లాడుతూ ఉపాధ్యాయులను సన్మానించుకోవడం అంటే సమాజాన్ని




సన్మానించుకోవడమేననీ పేర్కొన్నారు. గురువులు మాత్రమే అనేక రంగాల్లో నిష్ణాహితులను, నిపుణులను తయారుచేయగలరని విశ్లేషించారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు సునందరెడ్డి, ప్రమీలరాణి, వెంకటేశ్వరరావు, బాబూరావు, మోతీలాల్, మీరాసాహెబ్, శ్రీనివాసరావు, సుశీల, రాజ్యలక్ష్మి, శాంత కుమారి, శిరీష, కృష్ణ, వరప్రసాద్, రమేష్, శారద తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎంపీ రఘురాం రెడ్డి,ఎమ్మెల్యే కూనంనేనిలను సత్కరించిన కొత్వాల

**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 4 – ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలంలో పర్యటించిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి,కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావులను రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్,పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్ గృహంలో తేనేటి విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల తో పాటు పాల్వంచ కాంగ్రెస్ నాయకులు ఎంపీ,ఎమ్మెల్యే లను కలసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య,మార్కెట్



కమిటీ మాజీ చైర్మన్ జాలే జానకి రెడ్డి,పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వరరావు, కందుకూరి రాము,దారా చిరంజీవి, ఉండేటి శాంతి వర్ధన్,అలెక్స్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు మరిన్ని క్రీడా సదుపాయాలు కల్పించాలి

**- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 4 – ప్రభాతవార్త:**

జిల్లాకు మరిన్ని క్రీడా సదుపాయాలు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివ సేనా రెడ్డిని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ కోరారు.గురువారం తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివ సేనా రెడ్డిని హైదరాబాద్ లోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూల మొక్కను బహుకరించారు.ఈసందర్భంగా కామేష్ మాట్లాడుతూ నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో చదువుతో పాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యత పెరిగిందని అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి భద్రాద్రి



కొత్తగూడెం జిల్లాకు ఉన్న సదుపాయాలతో పాటు మరిన్ని క్రీడా సదుపాయాలు కల్పించడం మూలంగా గిరిజన జిల్లా అయిన భద్రాద్రి జిల్లా నుండి ఎక్కువ మంది క్రీడాకారులు రాష్ట్రానికి,దేశానికి ప్రాతినిధ్యం కల్పించే అవకాశం కలుగుతుందని కోరారు.ప్రతీ జిల్లా కేంద్రంలో 50ఎకరాల్లో క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలని,అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో ఉన్నటువంటి జాతీయ స్థాయిలో,అంతర్జాతీయ స్థాయిలో గెలుపొందిన,ప్రాతినిధ్యం వహించిన వారిని గుర్తించి వారికి ఔట్ స్టార్సింగ్స్ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తద్వారా ఎక్కువ మంది క్రీడాకారులు జిల్లాల నుండి ప్రాతినిధ్యం వహించే అవకాశం కలుగుతుందని కోరినట్టు తెలిపారు.




# పెద్దమ్మతల్లి ఆలయంలో సువర్ణ పుష్పార్చన

**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 4 – ప్రభాతవార్త:**



మండలంలోని కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి ఆలయంలో గురువారం ఆలయ ఈవో రజినికుమారి ఆదేశాల మేరకు 108 సువర్ణ పుష్పాలతో సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఉదయం అమ్మవారికి నీరాజనం, మంత్రపుష్పం, నివేదన తదితన పూజలు జరిగాయి. అనంతరం అర్చకులు సువర్ణ పుష్పార్చన చేశారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అదే విధంగా ఈ నెల 7వ తేదీన దేవాలయంలో ఛండీహోమం నిర్వహించనున్నామని, పాల్గొనే భక్తులు 6303408458 నంబర్‌కు సంప్రదించాలని కోరారు. దసరా ఉత్సవాల్లో భాగంగా సంస్కృతిక కార్యక్రమాల కోసం ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని, శుక్రవారం సాయంత్రం లోపు ఆసక్తి ఉన్న కళాకారులు ధరఖాస్తులు అందజేయాలని ఈవో కోరారు.

# సెప్టెంబర్ 12 ఛలో ప్రజా భవన్‌కు కదిలి రావాలి

**- జేఏసీ నాయకుల పిలుపు.**

**- సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వద్ద విస్తృత ప్రచారం.**

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 4 – ప్రభాతవార్త:**

సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న 36 వేల మంది కాంట్రాక్టు కార్మికుల జీవితాలతో చెలగాట మాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం వెంటనే కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంచాలని వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 12 న చలో ప్రజా భవన్ కు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కాంట్రాక్టు కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. జేఏసీ నాయకులు భూక్యా రమేష్, గుడెల్లి యాకయ్య మాట్లాడారు. గురువారం ఉదయం నుండి సాయంత్ర వరకు సింగరేణి ఏరియా, కార్పోరేట్ పని ప్రాంతాలలో కార్మికుల వద్ద విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. గత అనేక సంవత్సరాల నుండి కల్లబొల్లి మాటలు చెబుతూ కాంటాక్ట్ కార్మికులకు అన్యాయం చేస్తున్న పద్ధతిని వ్యతిరేకిస్తూ కాంట్రాక్టు కార్మికులకు వెంటనే కనీస వేతనం 26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి లాభాల్లో ఉందని ప్రకటించిన సింగరేణి యాజమాన్యం వెంటనే సింగరేణి అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్న కాంట్రాక్టు కార్మికులకి ఈ లాభాల బోనస్ లో ప్రతి కార్మికుడికి 20,000 చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 22 ని అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. కనీస వేతనాల అమలు సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ బుట్ట దాఖలు చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ పట్టనట్టుగా వివరిస్తున్నారని విమర్శించారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులు చేస్తున్న శ్రమ వల్లనే సింగరేణి సంస్థ రక్షించబడుతుందని అభివృద్ధి బాటలో నడుస్తుందని పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఉండమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు భాస్కర్ , విజయ్ గూగులోత్ సక్రాం, బంగి, రాణి, పద్మ, విజయ్ , గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బోనకల్**

**- మండల విద్యాశాఖ అధికారి దామాల**

బోనకల్, ప్రభాతవార్త:

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బోనకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలు. విద్యార్థులకు విలువలతో కూడిన విద్యని అదించాలని వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. ఉపధ్యాయులందరికి శుభాకాంక్షలు తెలిపారు. బోనకల్ ప్రధానోపాధ్యాయులు గోపీచంద్, కలకోట ప్రధానోపాధ్యాయులు సునీల్ కుమార్, చిరినోముల ఉపాధ్యాయులు ఆచార్యులు ని ఈ సందర్భములో సన్మానిచ్చారు. కార్యక్రమం లో రామకృష్ణ,, నర్సింహా, విజయలక్ష్మి, పద్మావతి, ప్రసాద్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మరియు ఉపాధ్యాయులకు పాటలు, పెయింటింగ్, రచన, డైలాగ్ పోటీలు నిర్వహించి గెలిచిన వారిని జిల్లా పోటీలకు పంపడం జరిగింది.

## సెప్టెంబర్ 6న మద్యం దుకాణాలు, బార్ రెస్టారెంట్లు బంద్

**- పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త:

ఈ నెల 6న గణేష్ విగ్రహాల శోభయాత్ర, నిమజ్జన కార్యక్రమం నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలో సెప్టెంబర్ 6 (శనివారం) మద్యం విక్రయాలను నిలిపివేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 6 ఉదయం 6:00 గంటల నుండి సెప్టెంబర్ 7 ఉదయం 6:00 గంటల వరకు కమిషనరేట్ వ్యాప్తంగా వైన్ షాపులు (మద్యం దుకాణాలు) మద్యం సరఫరా చేసే బార్ రెస్టారెంట్లు, క్లబ్‌లు, హోటళ్ళు మూసివేయాలని ఆదేశించారు. గణేష్ విగ్రహాల నిమజ్జనాన్ని పురస్కారించుకొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించేందుకు మద్యం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శాంతియుతంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమం జరిగేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## సాఫ్ట్ వేర్ ఉద్యోగిని ఆత్మహత్య

పెనుబల్లి సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:

పెనుబల్లి మండలం పాత కారాయగూడెం తండాలో విషాదం నెలకొంది. పాత కారాయగూడెం తండాకు చెందిన గుగులోతు శిరీష (23) హైదరాబాదులో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ తెలిపారు. ఇంజనీరింగ్ లో గ్రాడ్యుయేట్ పూర్తిచేసుకుని హైదరాబాదులో గత మూడు నెలలు క్రితం సాఫ్ట్ వేర్ కంపెనీలో ఉద్యోగం పొందింది. హైదరాబాదులోని అమీర్ పేటలో మృతురాలు శిరీష బుధవారం తాను ఉంటున్న హాస్టల్ గదిలో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. పెనుబల్లి మండలం లంకాసాగర్ గ్రామానికి చెందిన ఒక యువకుడితో ప్రేమ వ్యవహారమే శిరీష ఆత్మహత్యకు కారణంగా మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు ఆరోపిస్తున్నారు. మాదాపూర్ పిఎస్ పరిధిలో కేసు నమోదు చేసి



పోస్టుమార్టం అనంతరం గురువారం విఎం బంజర్ పోలీస్ స్టేషన్ వద్ద మృతురాలి బంధువులు కుటుంబ సభ్యులు మృతురాలు శిరీషకు న్యాయం జరగాలని పోలీస్ స్టేషన్ బయట మృతదేహాన్ని తరలిస్తున్న అంబులెన్స్ ని నిలిపి ఆందోళన చేపట్టారు. ఎస్సై వెంకటేష్ ఈ ఘటనపై విచారణ చేపట్టారు.

## మెరుగైన వనరుల ఏర్పాటుతో భావితరాలకు నాణ్యమైన విద్య..

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- అత్యాధునిక వసతులతో సుమారు 25 ఎకరాలలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం**

**- చదువుతో పాటు క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పన**



బోనకల్, ప్రభాతవార్త :

పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం ప్రభుత్వం చేపట్టిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం మధిర నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. బోనకల్ మండలం లక్ష్మీపురంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ ప్రాంతాలను తిరుగుతూ పనుల నాణ్యతను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. భవనాల నమూనా మ్యాప్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. మధిర నియోజకవర్గం ప్రజలకు ఎంతో మేలు చేకూర్చే విద్యా వ్యవస్థకు ప్రపంచానికి పోటీ పడే విధంగా మన విద్యార్థులను తయారు చేసుకునేందుకు అవసరమైన ప్రణాళికలు, మౌలిక వసతులు ఏర్పాటు చేసుకోవాలని, భవిష్యత్తులో ఉత్తమమైన చదువు అందించే ఉద్దేశంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లను ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ఉమ్మడి కుటుంబంలా అందర్ని కలుపుకొని ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో సమీకృత విద్యా సంస్థలను ఏర్పాటు చేసి అన్ని వర్గాల ప్రజలకు విద్యను అందించే సంకల్పానికి అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యలో సమూలమైన విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వస్తాయని, పేదపిల్లల బంగారు భవిష్యత్తుకు నాణ్యమైన నిర్మాణ పనులను పూర్తి చేసి సకాలంలో అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. త్వరితగతిన వచ్చే విద్యా సంవత్సరం నాటికి పనులు పూర్తి చేసి పిల్లలకు అందుబాటులో తీసుకురావాలని నిర్మాణ సంస్థను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బోనకల్ తహసీల్దారు రమాదేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సఖీ ఉమెన్ ప్రొటెక్షన్ అండ్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలుగా వంగర రమాదేవి

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 4 – ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సఖీ ఉమెన్ ప్రొటెక్షన్ అండ్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలుగా సామాజికవేత్త వంగర రమాదేవి ను నియమిస్తు సఖీ ఉమెన్ ప్రొటెక్షన్ అండ్ వెల్ఫేర్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షురాలు రారియన్ సుష్మా ఉత్తర్వులు జారీ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సఖీ కార్యాలయం లో సంస్థ ఐడి కార్డు, ఉత్తర్వులను రమాదేవి కు కార్యాలయ ఇంచార్జీ చంద్రకళ అందచేశారు. ఉత్తర్వులు అందుకున్న రమాదేవి మహిళా సాధికారత కోసం, మహిళలు ఆర్థిక పురోగతి సాధించడం కోసం సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమలు చేపడతామని, ప్రధానం గా జిల్లా లో బాల్య వివాహాలు అరికటడం కోసం, మహిళల పట్ల వివక్షత



అరికటడం కోసం పని చేస్తానని, మహిళాలకు ఏ అపాద కలిగిన తనకు 6281240539 కు సమాచార అందించాలని వారికి అన్ని విధాలుగా సహాయం అందించి, సంస్థ ద్వారా అండగా ఉంటానని తెలిపారు. తనపై నమ్మకంతో తనకు జిల్లా అధ్యక్షురాలిగా భాధ్యతలు ఇచ్చినందుకు జాతీయ అధ్యక్షురాలు రారియన్ సుష్మా కు, జాతీయ కౌన్సిల్ సభ్యులు మహమ్మద్ షాభాన, మహమ్మద్ సల్మా, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యురాలు జోగు కల్యాణి, సాదియ సిద్ధిఖా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కో ఆర్డినేటర్ బొర్ర జయమ్మ కు రమాదేవి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సఖీ ఉమెన్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయం ఇంచార్జీ చంద్రకళ, వాణి, అడ్వకేట్ నీలివేణి తదితరులు పాల్గొన్నారు.




## మహాత్మ జ్యోతిరావు పూలే విద్యా కేంద్రాన్ని తనిఖీ చేసిన మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్ల

బోనకల్, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో గల మహాత్మ జ్యోతిరావు పూలే విద్య కేంద్రాన్ని మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అందవలసిన ప్రొవిజన్స్, స్టాక్స్, భోజనం, విద్యా ప్రమాణాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.



## సోలార్ మోడల్ విలేజ్ ఎంపికలో ముదిగొండ, వల్లభి

**- సోలార్ కనెక్షన్లపై రూ.। కోటి ప్రోత్సాహకం**

ముదిగొండ ప్రభాతవార్త, సెప్టెంబర్ 4 :

ముదిగొండ మండలంలోని ముదిగొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం తెలంగాణ పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో "మోడల్ సోలార్ విలేజ్" ఎంపికపై అవగాహన సమావేశం నిర్వహించారు. ప్రధానమంత్రి సూర్యగర్ (ముక్తి బిజిలీ) యోజన పథకంలో భాగంగా జిల్లాలో 5,000 పైగా జనాభా గల గ్రామాలను ఎంపిక చేసి, ఎక్కువ సోలార్ పవర్ కనెక్షన్లు పొందిన గ్రామపంచాయతీకి రూ.1 కోటి ప్రోత్సాహకంగా అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా ముదిగొండ మండలంలోని ముదిగొండ, వల్లభి గ్రామాలు ఎంపిక చేయబడ్డాయి. ఈ పథకానికి అక్టోబర్ 3, 2025 వరకు గడువు ఉన్నట్లు స్పష్టం చేశారు. గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఒక కుటుంబం 3 కిలోవాట్ల సోలార్ కనెక్షన్ తీసుకుంటే రూ.78,000 వరకు సబ్సిడీ లభిస్తుందని సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ జిల్లా మేనేజర్ పి.అజయ్ కుమార్, స్థానిక విద్యుత్ శాఖ ఏ ఈ ఎం.శ్రీనివాస్, సబ్ ఇంజనీర్ బి.రాంమోహన్, ముదిగొండ పంచాయతీ కార్యదర్శి చి.రామకృష్ణ, విద్యుత్ శాఖ సిబ్బంది, స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలోనే గుర్తింపు పొందేలా ఇందిరా డైరీ కొనసాగాలి

- లబ్ధిదారుల సమ్మతితోనే పాడి పశువుల కొనుగోలు పారదర్శకంగా జరగాలి
- తప్పనిసరిగా బీమా సౌకర్యం కల్పించాలి
- పాడి పశువుల రీసైక్లింగ్ పాల్పడకుండా పటిష్ట చర్యలు
- అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ అనుదీప్




**మధిర, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:**

మధిర నియోజకవర్గము పరిధిలో మహిళా సాధికారత దిశగా ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నఇందిరా మహిళ డైరీ జిల్లాలో రాష్ట్రంలో స్ఫూర్తిదాయకమైన దిగా గుర్తింపు పొందాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ కోరారు. గురువారం మధి ర మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గం పరిధిలోని5 మండలాలలో పైలట్ ప్రాజెక్టు గా అమలులో భాగంగా ఇందిరా మహిళ డెయిరీ పాడి పశువుల కోనుగొలు టీం సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి పాల్గొని, కమిటి సభ్యులకు దిశానిర్దేశం చేశారు. ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమంలో మొత్తం 20 వేల మంది లబ్ధిదారులకు 2 పశువుల చొప్పున 40 వేల పాడి పశువులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు, మొదటి విడత క్రింద సెప్టెంబర్ 6 నాడు పశువుల కొనుగోలు బృందాలు వెళ్లాల్సి ఉంటుందని అన్నారు. లబ్ధిదారులకు స్వయం ఉపాధికి అందించే పాడి పశువుల కొనుగోలు పారదర్శకంగా జరగాలని అన్నారు. ఎటువంటి అక్రమాలకు ఆస్కారం ఇవ్వవద్దని అన్నారు. పశువుల కొనుగోలు కోసం ఆరుగురు సభ్యులతో కూడిన 10 బృందాలు ఏర్పాటు చేశామన్నారు.. పాడి పశువుల కొనుగోలులో లబ్ధిదారులను భాగస్వాములుగా చేయాలని, వారి అనుమతితోనే కొనుగోలు ను పూర్తి చేయాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియ పారదర్శకతకు నిదర్శనగా డాక్యుమెంటేషన్ ఇన్సూరెన్స్ తో పాటు ప్రతి పశువుకు ట్యాగ్ వేయాలని సూచించారు. లబ్ధిదారులకు అందించిన పశువుల ఆరోగ్య పర్యవేక్షణ పశుసంవర్ధక శాఖ చేపట్టాలని, పశువులకు కావలసిన దాన ను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. పైరవీలకు తావు లేకుండా ఆసక్తి, అనుభవం ఉన్న లబ్ధిదారులను ముందుగా ఎంపిక చేసి పశువులు అప్పగించాలని, ఇలా అప్పగించిన పశువులు ఎట్టి పరిస్థితుల్లో లబ్ధిదారులు అమ్మడానికి వీలు లేదని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో రీసైక్లింగ్ కు ఆస్కారం ఉండవద్దని అన్నారు. పాడి పశువులు కొనుగోలు చేసి లబ్ధిదారులకు అందించిన తర్వాత జిల్లాలో ర్యాండంగా తనిఖీలు నిర్వహించి రిపోర్టు తెప్పించుకుంటానని, ఎటువంటి పొరపాట్లు జరిగిన కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు. పాడి పశువుల గ్రౌండింగ్ చేసిన తర్వాత యూసి, ఫోటో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డీఏ ఎన్. సన్యాసయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నవీన్ బాబు, ట్రైబల్ వెల్ఫేర్ డిడి విజయలక్ష్మి, మధిర తహసీల్దారు రాళ్ల బండి రాంబాబు, మున్సిపల్ కమీషనర్ అరిగెలసంపత్ కుమార్, ఎంపీడివోలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి గిరిజనులు అందాలి

-మండల్ లెవెల్ కమిటీ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

-జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్




**భద్రాచలం, ప్రభాతవార్త :**

గిరిజన ప్రజలు నిరాశ చెందకుండా తెలంగాణ మరియు కేంద్ర ప్రభుత్వం ద్వారా విడుదలయ్యే సంక్షేమ పథకాలు నేరుగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడానికి మండల్ లెవెల్ కమిటీ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. గురువారం సాయంత్రం ఐటీడీఏ సమావేశం మందిరంలో మండల్ లెవెల్ బ్లాక్ లెవెల్ మాస్టర్ శిక్షకులతో ఆది కర్మయోగి అభియాన్ పథకం విజయవంతంగా నిర్వహించడానికి అందించిన మూడు రోజుల శిక్షణ శిబిరం ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజుల శిక్షణలో జిల్లా లేవల్ కమిటీ శిక్షకులు అందించిన ప్రతి అంశాన్ని క్లుప్తంగా అర్థం చేసుకున్నట్లు నాకు అవగతమైందని, ఇదే స్పూర్తితో ముందుగా గిరిజన గ్రామాలకు సందర్శించినప్పుడు గ్రామములో గ్రామ సభ ఏర్పాటుచేసి పథకాలకు సంబంధించిన అన్ని అంశాలను ప్రత్యేకంగా ఒక బోర్డుపై వ్రాయించి, ప్రజలకు ముందుగా వారికి అర్థమయ్యే రీతిలో బోధన, ప్రజలు ఆలోచించేలా ప్రోత్సహించాలని అన్నారు. గిరిజన ప్రజలకు వారి తాత ముత్తాతల నాటి పద్ధతులు ఎలా ఉన్నాయో అవి పూర్తిస్థాయిలో వారికి తెలియజేసి, ఇప్పుడు ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు గురించి అవగాహన కల్పించి వారు తీసుకునేలా చూడాలని అన్నారు. ఈ గ్రామంలో ఒక్కొక్క శాఖకు ఎన్జీవో సాథిలను నియమించినందున వారి ద్వారా గిరిజన ప్రజలకు అర్థమయ్యేలా వారి భాషలోనే తెలియజేయాలని అన్నారు. ముఖ్యంగా ఆదివాసి గిరిజనుల ఇలవేల్పులతో పాటు ప్రకృతి పరంగా చెట్లు నాటించేలా చూడాలని, మునగ చెట్లు, ఇప్పపువ్వు చెట్లు, ఇతర పాల సహాయాలకు సంబంధించిన చెట్లను నాటించడంతోపాటు వాటి లాభాల గురించి పూర్తిగా అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన పథకాల గురించి గ్రామస్తులు చర్చించుకొని పథకాలు లబ్ధి పొందేలా చూడాలని అన్నారు. అనంతరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో అనేక రకాల వనరులు అందుబాటులో ఉన్నాయని, ఆ వనరులను సద్వినియోగం చేసుకోవడంతో పాటు ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలు వారి దరికి చేరేలా చూడాలని, గ్రామాలలో ఉత్సాహవంతులైన యూత్ మరియు పెద్దలకు క్లుప్తంగా తెలియజేస్తే గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఈ పథకాల గురించే చర్చించుకొని లబ్ధి పొందుతారని, మంచి ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమం ముందుకు పోయేలా చూడాలని అన్నారు. అనంతరం మూడు రోజుల శిక్షణ తీసుకున్న బ్లాక్ లెవెల్ మండల్ లెవెల్ కమిటీలకు ప్రతిజ్ఞ చేయించారు. ఆది కర్మయోగి అయిన నేను భద్రాద్రి రామయ్య సాక్షిగా ఆదివాసుల అభ్యున్నతి కోసం నిస్వార్ధంగా అంకితభావంతో నిరంతరం పాటు పడతానని మనస్పూర్తిగా సేవా దృక్పథంతో ఎన్ని అడ్డంకులు వచ్చినా నిరాశ చెందకుండా లక్ష్యాన్ని సాధించే వరకు కృషి చేస్తానని వారి నమ్మకాలను భావజాలాన్ని గౌరవిస్తూ నా విధులను నిర్వహిస్తానని మనస్సాక్షిగా ప్రతిజ్ఞ చేస్తున్నానని గిరిజన సంపూర్ణ ఉన్నతి నా కర్తవ్యం అని ప్రతిజ్ఞ చేశారు. మూడు రోజుల శిక్షణ పొందిన కమిటీ సభ్యులకు సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏవో సున్నం రాంబాబు, డిఎంటి కమిటీ సభ్యులు మధువరన్, రాంబాబు, సలీం, జగదీష్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



# అటవీశాఖ ఉద్యోగినిపై దాడి..

- ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు

**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్4 ప్రభాతవార్త:**



అటవీశాఖ ఉద్యోగిని పై దాడి చేసిన ఘటనలో ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసారు. వివరాల్లోకి వెళితే... జూలూరుపాడు రేంజ్ పరిధిలోని, పాపకొల్లు బీట్ బీ పరిధిలోగల రాసగానిగుట్ట కంపార్ట్మెంట్ నెంబర్ 31 ప్రాంతంలో, ఆగష్టు 29వ తేదీన ఉదయం 11 గంటల సమయంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అయిన కొలిచలం విజయలక్ష్మి, ప్లాంటేషన్ వాచర్ అయిన తేజావత్ రాము కలిసి విధులు నిర్వహిస్తుండగా, అట్టి ప్రాంతంలో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు మారుజాతి మొక్కలను నరికి వేసి ఉండడాన్ని గమనించినారు, అయితే అట్టి ప్రదేశము ఫారెస్ట్ కవర్ రేంజ్ పాయింట్ కనుక అట్టి ప్రదేశంలో మొక్కలు నాటవలసి యున్నది కనుక,పై అధికారుల ఆదేశానుసారం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మరియు వాచర్ లు ఇద్దరు కలిసి మొక్కలు నాటుచుండగా, మొక్కలు నాటుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎలకలోడ్డు గ్రామానికి చెందిన మడి సీతారాములు,మడి ప్రవీణ్,మడి ముత్తమ్మ లు అచ్చటకు వచ్చి మొక్కలు నాటడానికి వీల్లేదు, ఇచట గుత్తి కోయలు ఇలానే చెట్లను నరికి సాగు చేసుకుంటారు, మీరు అడ్డు చెబితే మీ సంగతి చూస్తాం, మిమ్ములను చంపుతామంటూ బెదిరించి భయభ్రాంతులకు గురిచేసి, మొక్కలు నాటకుండా అడ్డగించి, విధులకు ఆటంకం కలిగించినారని, పక్కనే ఉన్న గుత్తి కోయ మహిళ అయిన మడివి హీడిమా ను రెచ్చగొట్టి, తనపై దాడికి ఉసిగొల్పినాడని, సదరు మహిళ రాయితో తన ను రెండు దెబ్బలు గట్టిగా కొట్టి ,జుట్టు పట్టుకొని లాగి కింద పడేసిందని, తమ వాచర్ వీడియో చిత్రీకరిస్తుంటే, వారంతా వాగు దాటి పారిపోయారని, కాసేపటికి బచ్చల నరసమ్మ అనే మహిళ కూడా తమ వద్దకు వచ్చి, దురుసుగా ప్రవర్తించి ,అసభ్య పదజాలంతో దూషించి, చంపుతా అంటూ బెదిరించినదని, అటవీ శాఖ వారి అనుమతి లేకుండా ,అటవీ స్థలంలోకి అక్రమంగా ప్రవేశించి, 15 వేల రూపాయల విలువ చేసే చెట్లను నరికి, పత్తి పంట సాగు చేసుకుంటూ, ఎందుకు ఇలా అనుమతి లేకుండా పంటలు వేశారని ప్రశ్నించినందుకు, తమను బూతులు తిట్టి రాళ్లతో కొట్టి గాయపరిచి, మొక్కలు వేయనీయకుండా తమ విధులకు ఆటంకం కలిగించి, మరో మారు తమను ప్రశ్నిస్తే చంపుతామని బెదిరించి, భయభ్రాంతులకు గురిచేసిన, మడి సీతారాములు, ప్రవీణ్, ముత్తమ్మ , హీడిమా, నరసమ్మలపై చట్టరీత్య చర్య కొరకు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కొలిచలం విజయలక్ష్మి, భర్త పేరు మాధరావు, వయసు 30 సంవత్సరములు, అను ఆమె ఫిర్యాదు ఇవ్వగా, జూలూరుపాడు పోలీస్ స్టేషన్ ఎస్.ఐ బాదావత్ రవి కేసు నమోదు చేసి, దర్యాప్తు వేగవంతం చేసినారు.

# గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం, సెప్టెంబర్ 4 – ప్రభాతవార్త:**



భద్రాచల పట్టణంలో వినాయక నిమజ్జన కార్యక్రమం విజయవంతంగా, శాంతియుతంగా, సురక్షితంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు.గోదావరి నది తీర ప్రాంతంలో నిమజ్జన ఘాట్‌ల వద్ద లాంచీలు బారికేడింగ్, లైటింగ్, సీసీ కెమెరాల పర్యవేక్షణ, తాగునీరు, వైద్య బృందాలు, గజ ఈతగాళ్లు వంటి అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ వివరించారు. నదీ తీర ప్రాంతంలో ఎటువంటి అపశృతి జరగకుండా విస్తృత భద్రతా చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ భక్తులకు, గణేశ మండపాల నిర్వాహకులకు ముఖ్య సూచనలు చేశారు. వినాయక విగ్రహాల ఊరేగింపులో భక్తులు క్రమశిక్షణతో వ్యవహరించాలని, పెద్ద సంఖ్యలో గుంపులు ఏర్పడి అల్లర్లు చేయకుండా శాంతియుతంగా ఊరేగింపులు నిర్వహించాలన్నారు. ఊరేగింపుల సమయంలో డీజేలు, అధిక శబ్దపూరిత మ్యూజిక్ వాడకూడదని, ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించకుండా మున్సిపల్, పోలీస్ శాఖల సూచనల మేరకు మాత్రమే ఊరేగింపులు కొనసాగించాలన్నారు.నిర్దేశించిన ప్రదేశాలలోనే వినాయక నిమజ్జనం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణతో, శాంతియుతంగా వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# ఒక్కరి రక్తదానం ముగ్గురి ప్రాణాలు కాపాడవచ్చు

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కళావతి బాయి**

ఖమ్మం సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :

ముస్తఫానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వికాస తరంగిణి, రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ముఖ్య అతిధులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి బాయి, మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పోనుకొల్లు నీరజ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్.బి.కళావతి బాయి మాట్లాడుతూ.. మనం మన జీవిత కాలంలో చేసే దానాలలో అత్యంత విలువైన దానం రక్తదానం. మనం ఇచ్చే ఒక యూనిట్ రక్తదానం వల్ల ముగ్గురి ప్రాణాలను కాపాడవచ్చుని, రక్తదానం ద్వారా స్వీకరించిన రక్తాన్ని ఉపయోగించడానికి ముందు రక్తకేంద్రం ( బ్లడ్ బ్యాంక్ )లో అనేక పరీక్షలు నిర్వహిస్తారు . క్రమం తప్పకుండా రక్తదానం చేయడం వల్ల రక్తదాతలు తీవ్రమైన వ్యాధుల నుండి బయటపడవచ్చు. ప్రమాదాలు జరిగినప్పుడు, శస్త్రచికిత్సలు చేయవలసి వచ్చినప్పుడు, గాయాల ద్వారా రక్తం పోయినప్పుడు, రక్తహీనత మొదలైన వాటికి చికిత్స చేయడానికి, హీమోఫిలియా, సికిల్ సెల్, తలసేమియా పేషంట్లకు రక్తం చాలా అవసరం వుంటుంది కాబట్టి ఇలా రక్తదాతలు ముందుకువచ్చి అవసరంలో వున్న వారికి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన దాతలకు, వికాస తరంగిణి సంస్థ



చైర్మెన్ పోలా శ్రీనివాస్, రెడ్ క్రాస్ అధ్యక్షులు చంద్రమోహన్, కార్యదర్శి సూర్యప్రకాశ్, ముస్తఫానగర్ మెడికల్ ఆఫీసర్ డా.రమేష్ లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి బాయి అభినందనలు తెలిపారు. ఈ సంధర్భంగా ముస్తఫానగర్ మెడికల్ ఆఫీసర్ డా.రమేష్ కూడా ముందుకు వచ్చి రక్తదానం చేయగా సిబ్బంది చామంతి, ప్రసాద్, శైలజ కూడా రక్తదానం చేశారు. ఈరోజు రక్తదాతల నుండి 38 యూనిట్ల రక్తం సేకరించామని రెడ్ క్రాస్ సంస్థ కార్యదర్శి సూర్యప్రకాశ్ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్లు, హెచ్.ఈ.ఓ. సత్యనారాయణ, హెల్త్ ఎడుకేటర్ ఖాదర్ బీ, లాబ్ టెక్నీషియన్స్ వీరబాబు, నర్సింగ్ ఆఫీసర్ గోపికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- వ్యవసాయ మార్కెట్ పునఃనిర్మాణం సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలి**

**- రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలి**

**- ఖమ్మం వ్యవసాయ మార్కెట్ పునఃనిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, కార్పొరేషన్ సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:

ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ను మోడల్ మార్కెట్ గా చేపట్టిన పునఃనిర్మాణ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, రైతులకు అవసరమైన వసతుల కల్పనపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ పునఃనిర్మాణం చేపట్టిన ఆధునిక నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్యలతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వ్యవసాయ మార్కెట్ పరిసరాలలో తిరుగుతూ పనుల పురోగతిని మార్కెట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులకు సంబంధించి మ్యాప్ లను పరిశీలించి, చేపట్టాల్సిన పనులపై పలు సూచనలు చేశారు. రైతుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని వారికి కావాలసిన సౌకర్యాల ఏర్పాట్లలో ఏలాంటి రాజీ పడవద్దని కలెక్టర్ స్పష్టంగా ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. నిపుణుల కమిటీ సూచనల ప్రకారం చేసిన డిజైన్ ల ప్రకారం నిర్మాణం పక్కాగా జరగాలని, రైతులకు ఇబ్బందులు కలగవద్దని మంత్రివర్యులు నిధులు మంజూరు చేశారని, పనులు నాణ్యతతో సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అన్నారు. రైతుల అవసరాలను గుర్తించి ప్రాధాన్యతతో పనులు పూర్తి చేయాలని, ఏజేన్సీ వారు అదనపు బృందాలు ఏర్పాటుచేసుకొని, వ్యవసాయ సీజన్ లోగా పనులు పూర్తి చేయాలని అన్నారు. రైతుల వ్యవసాయ ఉత్పత్తుల ధరలు, వివరాలు తెలిపేలాగా ఎల్ఈడీ బోర్డులు, విశాలమైన పెద్ద పెద్ద షెడ్ లు, సరుకు నాణ్యత తెలిపే గ్రెడింగ్ యంత్రాలు, తేమశాతం నిర్ధారించే మిషన్లు, స్వచ్ఛమైన త్రాగునీటి కోసం ఆరు ప్రాంతాలలో ఆర్ఓ వాటర్ ప్లాంట్లు, నాలుగు టాయిలెట్ కాంప్లెక్స్ లు, రైతుల ఆరోగ్య సమస్యలకు హెల్త్ సెంటర్, ఇస్కాన్ సహకారంతో రుచికరమైన భోజన వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వివరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ హనుమంతరావు, వైస్ చైర్మన్ రమేష్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దారు సైదులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయినాథ్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం

ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:

50 వ డివిజన్లోని బురాన్ పురం ప్రాంతంలో లింగనబోయిన సతీష్ వారి బృందం ఏర్పాటు చేసిన శ్రీ సాయినాథ్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్ని దానాల కన్నా అన్నదానం మహాదానమని రాపర్తి శరత్ కుమార్ అన్నారు. నవరాత్రి ఉత్సవాల కార్యక్రమాల్లో భాగంగా పెద్ద ఎత్తున గణేష్ ఉత్సవ కమిటీ అన్నదానాన్ని చేపట్టారు.



# సర్వజ్ఞ విద్యార్థుల విజయభేరి

**- టీసీఎస్ వ్యాస రచన పోటీల్లో పతకాలు**




ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:

ఖమ్మం పట్టణంలోని వీడియోస్ కాలనీలో గల సర్వజ్ఞ స్కూల్ విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంగ్లీష్ వ్యాస రచన పోటీలలో జూనియర్ సీనియర్ విభాగాలలో ఈ పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచి, పతకాలను సాధించారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని జరిగిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ ఈ విజయం విద్యార్థులకు మరింత స్ఫూర్తిని, ప్రోత్సాహాన్ని ఇస్తుందని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఇటువంటి పోటీలు విద్యార్థులలో సృజనాత్మకతను, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని వారు అభిప్రాయపడ్డారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థులను, పతకాలు సాధించిన విజేతలను పాఠశాల ప్రిన్సిపాల్స్ ఉపాధ్యాయులు ప్రశంసించారు. విద్యార్థులకు మార్గనిర్దేశం చేసిన ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ విజయం సర్వజ్ఞ స్కూల్ విద్య నాణ్యతకు, విద్యార్థుల అంకితభావానికి నిదర్శనమని పేర్కొంది.




# ఉత్తమ అధ్యాపకులుగా సునంద, శ్రీనివాస్

ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:





ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు చెందిన జువాలజీ విభాగాధిపతి ,ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డా.ఎం.సునంద, కామర్స్ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్,పీ.జి.విభాగ కోఆర్డినేటర్ డా.డి.శ్రీనివాస్ ఇరువురు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ అధ్యాపకులుగా ఎంపికచేసిందని, కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా గురువారం అభినందన పూర్వక ప్రకటనలో తెలిపారు. ఉన్నతవిద్యావిభాగంలో కళాశాల విద్యా కమిషనర్ విభాగం నుంచి కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలో ఎంపికయ్యారని హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వైస్ ప్రిన్సిపాల్స్ ఏ.ఎల్.ఎన్.శాస్త్రి,డా.సి.హెచ్.శ్రీనివాస్ , వివిధ విభాగాల అధ్యాపకులు అభినందనలు తెలిపారు. నేడు హైదరాబాద్‌లో జరిగే గురుపూజోత్సవ ప్రత్యేక కార్యక్రమంలో అవార్డులు స్వీకరించనున్నారు.

# త్రివేణిలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:

సెప్టెంబర్ 5వ తేదీ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం ఖమ్మం లోని త్రివేణి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మాజీ భారత రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రతి సంవత్సరం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్న సందర్భంగా ఈరోజు త్రివేణి పాఠశాలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సన్మానాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తమ సందేశంలో ఉపాధ్యాయుడు నిరంతరం వెలిగే కొవ్వొత్తి లాగా విద్యార్థుల జీవితాలలో వెలుగును నింపుతూ తాను కరిగిపోతున్నాడని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తమ ఉపాధ్యాయ బృందంలోని ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించి విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు అందర్నీ త్యాగమూర్తులుగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ , పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పనిలో పదోన్నతికి తగ్గ ప్రతిభ చూపాలి

**- మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం బి.శ్రీనివాసచారి**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 04 :**

ప్రతిఒక్కరు పనిలో పదోన్నతికి తగ్గ ప్రతిభ చూపాలని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం బి.శ్రీనివాసచారి అన్నారు. ఆయన గురువారం పీకేఓసీ-2 బేస్‌వర్క్‌షాప్ నందు కొత్తగూడెం రీజియన్ స్థాయిలో విధులు నిర్వహిస్తున్న డీగ్రేడ్ ఈపీ ఆపరేటర్లకు అంతర్గత సీగ్రేడ్ పదోన్నతుల భర్తీకి నిర్వహించిన ఇంటర్వ్యూల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వరుసగా రెండు రోజులపాటు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని, ఈ ఇంటర్వ్యూల్లో మౌఖిక, ప్రాక్టికల్ టెస్ట్‌లు నిర్వహించామని, మణుగూరు, కొత్తగూడెం, ఇల్లందు, సత్తుపల్లి ఏరియాల్లో పనిచేస్తున్న డీగ్రేడ్ ఆపరేటర్లు హాజరయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా



ఇంజనీర్ శ్రీనివాస్, ఏజీఎం(పర్సనల్) రాజేంద్రప్రసాద్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, పీకేఓసీ ప్రాజెక్టు ఇంజనీర్ వీరభద్రుడు, ఎస్ఈ సుదర్శన్‌రెడ్డి, డీవైఎస్ఈ సీహెచ్ వెంకటేశ్వర్లు, ఈఈ సతీష్, శ్రావణ్‌కుమార్, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## సైబర్‌క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 04 :**

ప్రతిఒక్కరు సైబర్‌క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని మణుగూరు డీఎస్పీ రవీంద్రారెడ్డి అన్నారు. ఆయన గురువారం మణుగూరు పట్టణంలోని శ్రీవిద్య జూనియర్ కళాశాలలో నిర్వహించిన సైబర్‌క్రైమ్ అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా విద్యార్థులు కూడా సమాజంలో జరిగే ప్రతిఒక్క విషయాన్ని గమనించాలన్నారు. తెలియనివారికి ఎట్టపరిస్థితుల్లో ఫోన్ ఇవ్వకూడదన్నారు. జిల్లాలో సైబర్‌క్రైమ్ కోసం ప్రత్యేకసెల్ అధికారులు ఉన్నారని, సైబర్ వలలోపడితే వెంకటనే 1930కి కాల్‌చేస్తే సమస్య పరిష్కారమవుతుందన్నారు. నకిలీ



ఆర్టీఏ, ఈ చలానా, నకిలీ ప్రొఫైల్, నకిలీ ఆన్‌లైన్ మోసాలు వంటి తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సీఐ పాటి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 04 :**

గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని 14గ్రామపంచాయతీల వర్కర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో టి.శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రంగా, సదానందం, బండారి



సారిక, టి.రాములు, మంగమ్మ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరుపట్ల ప్రజలు ఆనందం

**- ప్రజాప్రభుత్వంపై ప్రజల దీవెనెలు ఉండాలి**

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 04 :**




అత్యంత ప్రతష్టాత్మకంగా రాష్ట్రప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుండడంపట్ల ప్రజలు ఆనందంగా ఉన్నారని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలం సమితిసింగారం గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల మొఖాల్లో చిరునవ్వులు ఉండాలనేదే రాష్ట్రప్రభుత్వ ధ్యేయమన్నారు. మునుపెక్కడా లేనివిధంగా ప్రతిపక్షాల నోర్లు మూయించే విధంగా ఇందిరమ్మ ఇండ్లను పార్టీలకతీతంగా అర్హులైన నిరుపేదలకు మంజూరుచేయడం జరుగుతుందన్నారు. నిరుపేదల సొంతింటి కల నెరవేరుతుండడంతో ప్రజలు కదుపునిండా ప్రేమతో ఉన్నారని అన్నారు.




ఏజెన్సీ ప్రాంతమంటే రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి ఎంతో ప్రేమ అన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ఏజెన్సీ జిల్లా అయిన భద్రాద్రికొత్తగూడెంలోనే ప్రారంభించడంతో పాటు గృహప్రవేశాలను కూడా ఇక్కడే నిర్వహించారన్నారు. పినపాక నియోజకవర్గానికి 3500ఇండ్లు మంజూరు ఇచ్చారని, ఇందుకు రాష్ట్రప్రభుత్వం రూ.175కోట్లు ఖర్చుచేస్తుందన్నారు. ఒక మణుగూరు మండలంలోనే 686ఇండ్లు మంజూరుచేయడం జరిగిందని, ఇందుకుగాను రూ.34.35 కోట్లు ఖర్చుచేయడం జరుగుతుందన్నారు. ఎవరూ కూడా అధైర్యపడవద్దని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఖచ్చితంగా ఇల్లు మంజూరుచేస్తానని, ఇండ్లు మంజూరు కోసం ఎవ్వరికీ డబ్బు ఇవ్వవద్దని, మధ్య దళారులను అసలే నమ్మవద్దన్నారు. ప్రజాప్రభుత్వానికి ప్రజాదీవెనెలు ఉండాలని, ప్రజల ఆశీర్వాదాలే కాంగ్రెస్‌పార్టీకి శ్రీరామరక్ష అని ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్‌పార్టీనే ప్రజలు ఆశీర్వదించాలని ఆయన అన్నారు. అనంతరం రూ.14.80లక్షల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను 33మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, ఎంపీవో పి.వెంకటేశ్వర్లు, ఏడీఈ ఉమారావు, పీఆర్ ఏఈ రామారావు, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, కాటబోయిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరుఓసీ నిర్వాసితులకు న్యాయం చేయాలి

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 04 :**

మణుగూరుఓసీ విస్తరణ భూసేకరణలో నిర్వాసితులవుతున్న ప్రతిఒక్కరికీ న్యాయం చేయాలని కోరుతూ సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు గురువారం స్థానిక తహశీల్దార్ అద్దంకి నరేష్‌కు



వినతిపత్రం అందజేశారు. నిర్వాసితులకు న్యాయం చేయడంతో పాటు దళారుల ఆగడాలపై దృష్టిసారించాలని, సింగరేణికి నష్టలేకుండా నివారించాలని తహశీల్దార్ అద్దంకి నరేష్‌తో పాటు ఆర్డీవో, అదనపు కలెక్టర్ మృనాల్‌శ్రేష్ఠలకు కూడా వినతిపత్రాలు అందజేసినట్లు ఆయన తెలిపారు.

## గణేష్ ఉత్సవ కమిటీకి బియ్యం వితరణ

**కరకగూడెం, ప్రభాతవార్త:**




మండలంలోని చొప్పాల గ్రామ పంచాయతీ చిలకలసింగారం గ్రామంలో వినాయక చవితి సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి నిమిత్తం కొత్త గుంపు యూత్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు 25 కేజీల బియ్యం అందజేసిన కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్. ఈ సందర్భంగా కమిటి సభ్యులు మాట్లాడుతూ సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ను గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుని లడ్డూ వేలం పాట

**అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 4 :**



మండలంలోని మొండికుంట గ్రామంలో ఫ్రెండ్స్ యూత్,రామాలయం సెంటర్ ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా పూజలు అందుకున్న గణనాథుడు కాకతీయులు నిర్మించిన తుమ్మల చెరువు కి నిమజ్జనానికి తరలివెళ్లే సమయంలో ఆ గణనాథుని చేతిలోని 36 కేజీ ల లడ్డూ వేలం పాట ఉత్కంఠ భరితంగా సాగింది పలువురు భక్తులు లడ్డూ ను వేలంపాట లో దక్కించుకోవటానికి పోటీ పడ్డారు. ఈ వేలంపాట లో చివరిగా ట్రిపుల్ ఆర్ టెంట్ హౌస్ యజమాని రామగిరి భాస్కర్ యాభై ఒక్క వేయి నూట పదహార్లకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వారిని సత్కరించి లడ్డూ ప్రసాదాన్ని మేళతాళాలతో కోలాట నృత్యాలతో వారి ఇంటి వద్ద అప్పగించారు. అశ్వాపురం మండలంలోనే ఈ లడ్డు వేలం ఈ సంవత్సరం ఇప్పటివరకు అత్యధిక ఖరీదుగా నిలిచింది.

## టీచర్స్‌కు ఘనసన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 04 :**

లయన్స్‌క్లబ్ ఆఫ్ మణుగూరు వారి ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో టీచర్స్‌డే, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మణుగూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ దొడ్డి భద్రయ్య, జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూలు హెచ్ఎం జి.నాగశ్రీ, జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎండీ.ఖుర్షిద్, తెలుగు లెక్చరర్ జె.శ్రీదేవి, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు డాక్టర్ మీరా హుస్సేన్, ప్రభుత్వ ఐటీఐ ఏటీవో మయ్యా శ్రీనివాసరావు, ప్రభుత్వ ఉపాధ్యాయులు వేర్పుల రవికుమార్, పి.స్వరూపారాణి, జగన్మోహన్‌రెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు మీరాహుస్సేన్, సభ్యులు గాజుల రమేష్‌కుమార్, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, అడబాల నాగేశ్వరరావు, కృష్ణ, చింతపల్లి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో ఎరువుల కొరతనుతీర్చాలి : అఖిలపక్షం

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :






తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఎరువుల కొరకు తో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వేసిన ప్రతి మొక్కజొన్న వరి తదితర పంటలు యూరియా లేక కళ్ళముందే నీరుగారి పోతుంటే రైతులు ఏడుస్తున్నారని రైతుల గోస ప్రభుత్వాలకు పట్టడంలేదని అఖిలపక్ష నాయకులు ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం స్థానిక ఏవో కార్యాలయం ముందు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సిపిఐఎం పార్టీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు చంద్ర అరుణ సిపిఐఎం జిల్లా నాయకులు, బ్రహ్మచారి, మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ సీజన్ కు తగిన విధంగా ఎరువులు ఉత్పత్తిపై లేదా ఎరువుల దిగుమతిపై సరైన దృష్టి పెట్టలేదని ఇందువల్ల దేశవ్యాప్తంగా ఎరువుల కొరత ఏర్పడిందన్నారు. ప్రభుత్వాలు ముందు చూపు లేకపోగా పైకెళ్ళి రైతులపై అబాండాలు వేస్తూ మాట్లాడుతున్నారని రైతుల చేతులు నరుకుతామని రైతులు కాని వారు ఎరువులు తీసుకుంటున్నారని తదితర తప్పుడు ఆరోపణలు రైతులపై మోపుతున్నారని ఇలాంటి ఆరోపణలను మానుకోవాలని వారు హితవు పలికారు ఇప్పటికే యూరియా వాడకం పూర్తి కావలసి ఉండగా నేటికీ రైతులకు యూరియా అందకపోవడంతో రైతులు ప్రతి మొక్కజొన్న తదితర పంటలను పీకేస్తున్నారని ఇందువల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎరువుల కొరతను నివారించకపోతే మరింత మంది రైతులు తమ పంటలను ధ్వంసం చేయనున్నారని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇదే పద్ధతి కొనసాగితే పాలకులు రైతాంగం ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ధర్నా జరుగుతుంటే ఏవో ఆఫీస్ కి ఎవరు రాకపోవడం అత్యంత బాధాకరమని ఆవేదన చెందారు. అనంతరం ఏవో ఆఫీసులో ఎవరు లేని కారణంగా వినతి పత్రాన్ని డోర్ (తలుపుకు) కు అతికించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ పార్టీ, జిల్లా సహాయ కార్యదర్శి నాయిని రాజు, ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న, డెమోక్రసీ పార్టీ పట్టణ కార్యదర్శి ఎండి రాసుద్దిన్, కె సారంగపాణి, సిపిఎం జిల్లా నాయకులు ఎస్ఎ నబీ, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్, మాస్ లైన్ ఇల్లందు డివిజన్ సహాయ కార్యదర్శి బోస్, షేక్ యాకుబ్ షావలి, తాళ్ళూరి కృష్ణ మాజీ ఉపసర్పంచ్ శ్రీరామ్ కోటయ్య గూళ్ల సదానందం, గాంధీ మల్లెల వెంకటేశ్వర్లు గోపాల్, లాలు ఇంకా తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు..

**- శాంతియుతంగా ఉత్సవాలు నిర్వహించుకోవాలి**

**- డి.ఎస్.పి చంద్రభాను**

ఇల్లందు టౌన్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:



వినాయక చవితి నిమజ్జన ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని డి.ఎస్.పి చంద్రభాను ఉత్సవ కమిటీలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిమజ్జన కార్యక్రమాలు సజావుగా సాగేందుకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. ఇల్లందు, పరిసర ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. 24 గంటల పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూస్తామని, ఎవరైనా అవాంఛనీయ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఊరేగింపుల్లో పాల్గొనేవారు నిబంధనలను పాటించి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఏదైనా అనుమానస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలన్నారు. సిసి కెమెరాలతో పాటు అదనపు పోలీస్ బలగాలను మోహరించామన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, గుండా చర్యల నిరోధం, మద్యం తాగడం వంటి అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఈ ఉత్సవ వేళలో ప్రజలు సురక్షితంగా, ఆనందంగా పండగను జరుపుకోవాలని, ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 ద్వారా పోలీసులను సంప్రదించాలని సూచించారు.

## రోస్టర్ విధానాన్ని రద్దు చేయాలి

**- మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు రమణమూర్తి**

ఇల్లందు, అర్బన్ సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:



మాలలకు, దాని అనుబంధ కులాలకు తీవ్ర అన్యాయం చేస్తున్న రోస్టర్ విధానాన్ని రద్దు చేయాలని, జీవో 99 ని వెంటనే రద్దు చేసి, రోస్టర్ పాయింట్ 22 నుండి 16 కి తగ్గించాలని జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాలలకు తీవ్ర అన్యాయం చేస్తున్న రోస్టర్ విధానాన్ని రద్దు చేయడంతో పాటు, 99 జీవో ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8న రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల కేంద్రాలలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలను ముట్టడించాలని కోరుతూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల నేపథ్యంలో జాతీయ మాల మహానాడు జిల్లా కమిటీ పిలుపుమేరకు ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలో గురువారం జాతీయ మాల మహానాడు పట్టణ అధ్యక్షులు వేమూరి సాల్మన్ రాజు అధ్యక్షతన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ, రోస్టర్ విధానంతో మాల దాని అనుబంధ కులాల విద్యార్థులకు విద్యా, ఉద్యోగ సీట్లలో తీవ్ర అన్యాయం జరుగుతుందని, మాల విద్యార్థుల భవిష్యత్ అంధకారంగా మారిందని, మాలల ఉనికికి ప్రమాదంగా మారిన జీవో నెంబర్ 99 ని ప్రభుత్వం వెంటనే సవరించాలని, రోస్టర్ పాయింట్ 22 నుండి 16 కి తగ్గించేలా జీవో ని సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ, జీవో నెంబర్ 99 పాపం రాష్ట్రంలోనే 119 మంది ఎమ్మెల్యేల దేనని అందుకే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పిలుపుమేరకు ఈనెల 8న అన్ని నియోజకవర్గ కేంద్రాలలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ముట్టడి జరగనున్నదని, దానిలో భాగంగా జిల్లాలో ఐదు నియోజకవర్గ కేంద్రాలలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ముట్టడి జరగనున్నదని, ఈ కార్యక్రమానికి మాల సోదరులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు ఇల్లందు పట్టణ కమిటీ కార్యదర్శి అబ్బూరి సునీల్ కుమార్, నాయకులు పీజే సుందరం, మల్లిపెద్ది కమలాకర్, చెన్నుమల్ల రామకృష్ణ, మేడిపల్లి బాబురావు, గుడిపల్లి శ్రీనివాస్, కర్లపూడి సుందర్ పాల్, బియ్యని ప్రభుదాస్, రాసమల్ల నరసయ్య, ఉండేటి దేవరాజ్, సోమందుల దాస్ తదితరులు పాల్గొన్నారు.

## 13 మంది ఉద్యోగులకు ప్రమోషన్ ఉత్తర్వులు

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :




ఇల్లందు ఏరియా పరిధిలోని 13 మంది ఉద్యోగులకు పదోన్నతుల ఉత్తర్వులను జియం కృష్ణయ్య బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇల్లందు ఏరియా లో పనిచేస్తున్న ఉద్యోగులకు 01.09.2025 నాటికీ అర్హత కలిగిన వారికి కేడర్ స్కీం/టైం బౌండ్ ప్రమోషన్స్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇల్లందు లో మొత్తం 13 మంది ఉద్యోగులు అర్హత కలిగి ఉన్నారని, ప్రతి సంవత్సరం మార్చి,, సెప్టెంబర్ నెలలో కేడర్ స్కీం ప్రమోషన్స్ ఇవ్వనున్నట్లు ఈ మేరకు త్వరలో ఉద్యోగులకు ఉత్తర్వులు అందజేస్తామన్నారు. ఉద్యోగులు అంకిత భావంతో పని చేయాలనీ, తమ విధుల నందు నైపుణ్యాన్ని పెంచుకోవాలని అలాగే రక్షణను దృష్టిలో ఉంచుకొని పని చేయాలని సంస్థకు మంచి పేరు తీసుకుని రావాలని తెలిపారు. ఉత్తర్వులు అందుకున్న ఉద్యోగులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం రామస్వామి, ఐ ఈ డి గిరిధర్ రావు, ఏరియా ఇంజనీర్ నరసింహారాజు, ఏరియా డీజీఎం (పర్సనల్) అజ్మీర తుకారాం, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్, ఏరియా సర్వే ఆఫీసర్ రామ్మూర్తి, ఏరియా క్వాలిటీ ఆఫీసర్ రాందాస్, జెకె 5 సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్, డిప్యూటీ (పర్సనల్) శ్యాం ప్రసాద్, ఏరియా స్టోర్ నాగేశ్వరరావు, క్లర్క్ సుమలత తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనాలకై పోరాడుదాం..

**- ఆశా వర్కర్ల మహాసభలో జయలక్ష్మీ**

ఇల్లందు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:




ఆశా వర్కర్లకు ఇవ్వాల్సిన కనీస వేతనాలపై పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సి ఐ టి యు) రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి పిలుపునిచ్చారు. గురువారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాలుగో మహాసభ పట్టణంలోని ఐతా ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశ వర్కర్లపై కేంద్ర ప్రభుత్వం కనీస వేతన అమలు చేయకుండా వివక్ష చూపుతున్నదని ఆరోపించారు. ఆశ వర్కర్లకు నెలకు కనీసం 26,000 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత, మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజల ప్రాణాలు కాపాడారని, వారి త్యాగాలను అంతర్జాతీయ సంస్థలు కూడా గుర్తించి గౌరవించాయన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం మాత్రం కనీసం గుర్తింపు కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్దిష్టమైన పనిగంటలు లేకుండానే వెట్టి చాకిరి చేయిస్తున్నారన్నారు. ఆశ వర్కర్లు అందుబాటులో లేకపోతే గ్రామీణ వైద్య సేవలు పూర్తిగా స్తంభించిపోతాయని హెచ్చరించారు. రాష్ట్రంలో అధికారంలోకి వస్తే రూ.18000 లు ఇస్తామని ఎన్నికల సమయంలో చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అనంతరం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. అదేవిధంగా 50 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తామని హామీ ఇచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటివరకు జీవో కూడా విడుదల చేయలేదని ఆరోపించారు. హక్కుల కోసం శాంతియుతంగా ఆందోళన నిర్వహిస్తే పోలీసులను పెట్టి నిర్బంధాన్ని ప్రయోగిస్తూ కేసులు బనాయిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. సిఐటియు పోరాటాల ఫలితంగా ఆశ వర్కర్లు అనేక హక్కులు సాధించారని, మిగిలిపోయిన హక్కుల కోసం భవిష్యత్తులో మరిన్ని పోరాటాలకు ఆశ వర్కర్స్ సిద్ధం కావాలని ఆమె పిలుపునిచ్చారు. అంతకుముందు సిఐటియు జెండాను ఆశ వర్కర్ల సీనియర్ నాయకురాలు సీమల రమణ ఆవిష్కరించారు. ఈ మహాసభలో సిఐటియు నాయకులు అప్పారావు, బ్రహ్మచారి, పద్మ, యూస్ఫీ, నబి, వెంకటమ్మ, కృష్ణ, సుల్తానా, సుశీల, భాగ్య, ఆలేటి కిరణ్, సురేష్ తదితరులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జనాలు

### రూ.57,100ల పలికిన స్వామివారి లడ్డు





**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:**
గణపతి నవరాత్రి ఉత్సవాలను పురష్కరించుకొని అశ్వారావుపేటలో పలుచోట్లఏర్పాటు చేసిన స్వామివార్లను గురువారం భక్తిశ్రద్ధలతో నిమజ్జనాలుజరిపారు. పట్టణంలోని పాత ఆంధ్రాబ్యాంక్ ఎదురుగా గల



వీధిలో గణేష్ యూత్ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వామివారిని, వడ్డెర బజారులో ఏర్పాటు చేసినస్వామివారిని, మంగళబజార్‌లో ఏర్పాటు చేసిన స్వామివార్లను ఉత్సవ కమిటీసభ్యుల ఆధ్వర్యంలో బాణసంచా కాల్చుతూ, డప్పు వాయిద్యాలతో, నృత్యాలతో,రంగులు పూసుకుంటూ ఊరేగింపు జరిపారు. చిన్నారులు, యువతీ, యువకులు, పెద్దలుఉత్సాహంగా పాల్గొని రంగులు పూసుకుంటూ తీన్మార్ నృత్యాలతో అలరించారు. పాతఆంధ్రాబ్యాంక్‌లోని గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వామివారిఊరేగింపు ఆకట్టు కుంది. ఇక్కడ గత వారం రోజులుగా విశేష పూజలందుకున్న20కేజీల లడ్డును వేలంపాట నిర్వహించగా రూ. 57,100కు పాడుకొని మోహన్, భూపతిమిత్రబృందం దక్కించుకున్నారు. అదే విధంగా చిన్నలడ్డును వేలంపాటనిర్వహించగా శీమకుర్తి భద్రీనాద్ రూ. 11వేలకు దక్కించుకున్నారు. అనంతరం వాటిని పట్టణ సమీప అంకమ్మచెరువులో నిమజ్జనం నిర్వహించారు.

## క్రీడలు పోటీ తత్వం పెంపొందేలా చేస్తాయి



**దమ్మపేట, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:**
క్రీడలు విద్యార్థులలో క్రమశిక్షణ ధ్యైర్యంతోపాటు పోటీ తత్వం పెంపొందేలాచేస్తాయని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణపేర్కొన్నారు. గురువారం దమ్మపేట మండలంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రభుత్వ పాఠశాలల అండర్ 14, 15, 16, 17 విభాగాలఆటల పోటీల ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగాపాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ క్రీడలువిద్యార్థులలో క్రమశిక్షణ ధ్యైర్యం పోటీ భావన పెంచుతాయన్నారు. చదువుతోపాటు క్రీడల్లోను ప్రతిభ కనబరిస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, గెలిచినవారు ఆనందించాలని ఓడినవారు నిరుత్సాహపడక మరింత కృషి చేయాలన్నారు.ప్రతి విద్యార్థి క్రీడాస్ఫూర్తిని పొందించుకోవాలని సూచించారు. అనంతరంగెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులను బహుమతులు అందజేసి అభినందనలుతెలిపారు. విద్యార్థులు తమ ప్రతిభతో భవిష్యత్తులో రాష్ట్ర జాతీయస్థాయిలలోనూ పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓకీసరి లక్ష్మి, ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**తల్లాడ, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త**




లోక్ అదాలత్‌లో రాజీ చేసుకునే కేసులను ముగించే కార్యక్రమానికి ఈ నెల 13వ తేదీన మధిర కోర్టులో లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని ఎస్సై ఎన్. వెంకటకృష్ణ తెలిపారు. రోడ్డు ప్రమాద కేసులు, పరస్పరం కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, చిట్‌ఫండ్ కేసులు, భూతగాయిదాలకు సంబంధించి, వివాహ బంధాలకు సంబంధించి, దొంగతనాలకు సంబంధించిన కేసులు జేఎంసిఎఫ్ మధిర కోర్టులో నేషనల్ లోక్ అదాలత్ పిలుపు మేరకు రాజీ చేసుకునే అవకాశాలు ఉన్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం

### లక్ష పలికిన స్వామివారి లడ్డు



**దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**
:మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో కొత్త రామాలయం వద్ద నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలు ముగియడంతో గురువారం గణేష్ నిమజ్జన కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో అంగరంగర వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయ కమిటీ



ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించి సాయంత్రం స్వామివారి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి లడ్డు పాటను గ్రామానికి చెందిన భక్తులు బాల వెంకటేశ్వరరావు, ముకుందం, శ్రీనివాసరావు, రవి స్వామి వారి లడ్డూను లక్ష రూపాయలకు దక్కించుకున్నారు. స్వామివారి లడ్డు లక్ష రూపాయలకు పలకడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం భక్తులు వినాయక ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ఇలా... ప్రయాణం ఎలా...



**దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**
:మండల కేంద్రంలోని మందలపల్లి నుండి సత్తుపల్లి వెళ్లే జాతీయ రహదారి మందలపల్లి చెరువు వద్ద గట్టు గూడెం వద్ద రోడ్డు కి ఇరువైపులా ఉండే మట్టి ఈమధ్య కురిసిన భారీ వర్షాలకు కోతకు గురై ప్రమాదకరంగా మారింది. నిత్యం ఈ రహదారిపై భారీ వాహనాలు వేల సంఖ్యలో ప్రయాణిస్తుంటాయి. ఎదురెదురుగా వచ్చే వాహనాలు తప్పుకోవాలంటే ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి. ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

**కామేపల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామానికి చెందిన కొరివి నరేష్ ఎంజేపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వారి మాతృమూర్తుల చేతుల మీదుగా నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్, ఎరేజర్, చాక్ మర, బిస్కెట్లు, సీట్లు గురువారం పంపిణీ చేశారు. దీంతో వారికి పాఠశాల విద్యార్థు లు, ఉపాధ్యాయులు ఈ సందర్భంగా అభి నందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లి దండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## గురువు నిత్య విద్యార్థి: ఎమ్మెల్యే జారె



**అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:**
విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తూ నవ సమాజ నిర్మాతలుగా ఉన్నఉపాధ్యాయులు నిత్య విద్యార్థులని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు.గురువారం స్థానిక మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉపాధ్యాయదినోత్సవ కార్యక్రమం వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగాఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలలోవిద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడంతోపాటు సమాజంలో వారు ఏ విధంగామెలగాలి, ఎవరితో ఎలా ప్రవర్తించాలి అని మంచి చెడులు చెప్పడంతో పాటుభవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఏ రంగాన్ని ఎంచుకోవాలి అని దిశా నిర్దేశంచేయడంలో ఉపాధ్యాయులది కీలకపాత్ర అని అన్నారు. అతి త్వరలోనే అన్నిపాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయుల నియామకాలు పూర్తి చేస్తామని ఆయన హామీఇచ్చారు. విద్యతో పాటు వ్యాయామం కూడా ప్రతి పాఠశాలలో అవసరమని అన్నారు.పాఠశాలల మౌలిక వసతులకు సంబంధించి గాని ఉపాధ్యాయుల ఇబ్బందులు కానీ ఏవైనాఉంటే తనకు తక్షణమే తెలియజేయాలని ఆయన ఉపాధ్యాయులను కోరారు. అనంతరం మండలవిద్యాశాఖ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించబడిన 20 మందిఉపాధ్యాయులను ఆయన సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పి ప్రసాద్ రావు.ట్రైనింగ్ ఎస్ఐ అఖిల, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు హరిత, కొండలరావు, షాహినాబేగం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## దినసరి కార్మికుల సమస్యలు పరిష్కారానికై

### సమ్మె నోటీస్‌లు అందజేసిన కార్మికులు



**దమ్మపేట, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:**
మండలంలోని ఆశ్రమ పాఠశాలల్లో హాస్టల్స్ లో దినసరి కూలీల సమస్యలుపరిష్కరించాలని ఈ నెలలో చేపట్టనున్న సమ్మెకు సంబంధించిన నోటీసులను ఆశ్రమపాఠశాలల ప్రధానోపాధ్యాయులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియుజిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్, జేఏసీ నాయకులు గ్రబెట నాగేశ్వరావుమాట్లాడుతూ కార్మికులు గత 30 సంవత్సరాలుగా హాస్టల్స్, ఆశ్రమ పాఠశాలలోపనిచేస్తున్నారని వీరికి తమ పనికి తగ్గ వేతనాలు ఇవ్వాలని అనేక ఆందోళనలుపోరాటాలు నిర్వహించిన ఫలితంగా జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలుఇస్తున్నారని అన్నారు. కానీ గత నాలుగు సంవత్సరాల క్రితం ప్రభుత్వం తీసుకువచ్చిన జీవోను 64 ప్రకారం వేతనాలు చెల్లిస్తే గ్రడెలీ వేజ్ కార్మికులకుసగాని సగం పైగా వేతనాలు తగ్గుతాయని అన్నారు. ఆశ్రమ పాఠశాల దినసరికార్మికులకు వ్యతిరేకంగా ఉన్న జీవో 64 ను అమలు నిలిపివేసి పాత పద్ధతిలోనేజిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని, పెండిరగ్‌వేతనాలు చెల్లించాలని ఈనెల 12 నుంచి నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నట్టునాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి శ్రీను, పాపారావు, లక్ష్మి, అప్పారావు, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు చిత్రలేఖనం ఏకపాత్రాభినయం కవితల పోటీలు

**కారేపల్లి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**

సింగరేణి మండలం లో ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారి జయరాజ్ ఆధ్వర్యంలో గురువారం కారేపల్లి లో గల స్థానిక ప్రాథమిక పాఠశాల యందు శుక్రవారం జరగనున్న ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా చిత్రలేఖనం ఏకపాత్రాభినయం కవిత లు పాటల పోటీలను నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారుఉపాధ్యాయులకు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలు:పాటల పోటీ ప్రథమ బహుమతి:శ్యామల,కారేపల్లి.కవితల పోటీ ప్రథమ బహుమతి:పద్మ, కోమట్ల గూడెం. చిత్రలేఖనం ప్రథమ బహుమతి: రామకోటి, విశ్వనాథపల్లి.



ఏకపాత్రాభినయం ప్రథమ బహుమతి:. శ్రీనివాస్ రావు, పోలంపల్లి గేట్ తండా గెలుపొందగా విజేతలకు బహుమతులు అందజేశారు.. అదేవిధంగా సింగరేణి మండలం లో పనిచేసి ప్రమోషన్ పై వెళ్లిన ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా సన్మానించారు. వచ్చే విద్యా సంవత్సరం సెప్టెంబర్ 4వ తేదీ లోపు పదవీ విరమణ పొందే ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ విశ్వనాథపల్లి ప్రధానోపాధ్యాయురాలు ఏ పద్మ, జడ్.పి.హెచ్.ఎస్ కోమట్ల గూడెం ప్రధానోపాధ్యాయురాలు టి శారద, ప్రాథమిక పాఠశాల పేరుపల్లి లినీలి హెడ్మాస్టర్ , ,బి శ్యామ్ లాల్, ఎల్. లక్ష్మణ్ స్టాంగ్ టీచర్, యూనియన్ బాధ్యులు బి పాపాలాల్, అజ్మీరా వీరు నాయక్, వి మంగీలాల్, బి మంజిలాల్, మంద రాములు, బి శ్రీనివాసరావు,మల్లం హరీష్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సిఆర్పిలు ఎం ఐ ఎస్ ,సి సి ఓ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ భృతి,ఉద్యోగాల నోటిఫికేషన్లు,జాబ్ క్యాలెండర్ లను అమలు చేయాలి.

**కారేపల్లిసెప్టెంబర్ 04 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపు 2 లక్షల ఉద్యోగాల నోటిఫికేషన్లు,జాబ్ క్యాలెండర్,నెలకు 4 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు కావోస్తున్న అమలు చేయడం లేదని,జిల్లాలో మాదారం డోలమైట్,బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీలను నిర్మించాలని యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించాలని డి.వై.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు చింతల.రమేష్ డిమాండ్ చేశాడు.స్థానిక కారేపల్లి మండల కేంద్రంలో సినిమా హాల్ సెంటర్ లో డి.వై.ఎఫ్.ఐ కారేపల్లి మండల కార్యదర్శిఆదేర్ల.వినయ్ అధ్యక్షతన కారేపల్లి మండల సమావేశం నిర్వహించారు. ఈ




సమావేశానికిముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ మోడీ ప్రభుత్వం,రాష్ట్రంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరుద్యోగులకు యువతకూ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందాయని ఆరోపించారు.ఆగస్టు 31న ఖమ్మంలో జరిగిన డి.వై.ఎఫ్.ఐ ఖమ్మం జిల్లా మహాసభలలో నిరుద్యోగుల,యువత,విద్యార్థుల సమస్యలపై అనేక తీర్మానాలు చేశామని, మహాసభల జయప్రదానికై సహకరించిన ప్రతి ఒక్కరికి డి.వై.ఎఫ్.ఐ జిల్లా కమిటీ తరుపున ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపు 2 లక్షల ఉద్యోగాల నోటిఫికేషన్లు,జాబ్ క్యాలెండర్,నెలకు 4 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు కావోస్తున్న అమలు కాలేదన్నారు. జిల్లాలో మాదారం డోలమైట్,బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీలను నిర్మించాలని యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించాలని ఆయన డిమాండ్ చేశాడు.ఈ సమావేశంలో డి.వై.ఎఫ్.ఐ మండల నాయకులు ఆదేర్ల.రమేష్,మెట్టెగనపుల.సాంబ,గజ్జెల.సంపత్,చినుముల.కమలాకర్,ధబడం.పవన్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాల మహా అన్నదానం

**కామేపల్లి, సెప్టెంబర్ 4 ప్రభాత వార్త:**

మండలంలో పలు వినాయక మండపాలను డిసిసిబి డైరెక్టర్,మాజీ జడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ గురువారం సందర్శిం చారు.కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలోని ముదిరాజ్ బజార్ సెంటర్, డిబి సెంటర్,కుమ్మరి బజార్ సెంటర్, బస్టాండ్ సెంటర్, కొమ్మినేపల్లి కొత్త కాలనీ సెంటర్ లో వినాయక మండపాలను సందర్శించారు.ఈ సందర్భంగా పూజలు నిర్వహించి మహా అన్నదానం కార్యక్రమ ను ప్రారంభించా రు.అనంతరం మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ రాజకీయాలతీతంగా వర్గాలకతీతంగా పిల్లలు పెద్దలు యువకులు వినాయక నవరాత్రులను ఉత్సాహంగా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని,ఇదే విధంగా ఈనెల 6న జరిగే నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి తప్పిదాలు ప్రమాదాలు లేకుండా జరుపుకున్నప్పుడే ఆ వినాయకుడిని భక్తితో కొలిచినట్లు లెక్క అని తెలిపారు.గత రెండు నెలల నుండి వర్షాలు లేక రైతులు ఇబ్బంది పడుతున్న తరుణంలో విఘ్నాలకు ఆధిపత్యం వహిస్తున్న ఆ గణనాధుని కొలిచిన రోజు నుండి ఈనాటి వరకు కురిసిన వర్షాల వల్ల చెరువులు కుంటలు నిండి రైతుల కళ్ళల్లో ఆనందాలు, వచ్చాయని, సంతోషంగా ఉన్నారని హర్షం వ3హ నాయక్, మేకపోతుల మహేష్,షేక్ రబ్బానీ పాషా,షేక్ నాగుల్ మీరా,భూక్య నాగేంద్రబాబు, బాదావత్ నాగరాజు,బోడ గణేష్,బోడ రాజు,శీలం పుల్లయ్య,బానోతు లక్ష్మ్, మేకల మల్లికార్జునరావు, దేరంగుల తిరపయ్య,షేక్



సొందు,రాయల నాగ శంకర్, తురక బిక్షం,రాయల వెంకన్న, యంద్ర సత్యం,రాయల ఉపేందర్,మనో,రవి,హరి, జక్కంపూడి వెంకటేశ్వర్లు,చల్ల మల్లయ్య,బద్దల సంగయ్య, గూడూరు నాగరాజు,పల్లె సంగయ్య,పల్లె వెంకటనారా యణ,చింతల వెంకటేశ్వర్లు, అంబడిపూడి వెంకటయ్య, పోతనబోయిన వెంకన్న,ఐతన బోయిన వీరభద్రం,గూడూరు ముత్తిలింగం,షేక్ మీరంజాని, దూగుంట్ల వెంకన్న,కానుగల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధరలకు హైడ్రాలిక్ ఆయిల్ సీల్ అమ్మకాలు పట్టించుకోని అధికారులు..

## వాహనదారుల కు ఎమ్మార్పీ రూ 100 రూపాయలు ఉండగా రూ2000విక్రయిస్తున్న వ్యాపారస్తులు.

**వైరా సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:**

వైరా మున్సిపాలిటీ పరిధిలో హైడ్రాలిక్ వర్క్షర్ల దందా యదేచ్చేగా కొనసాగుతోంది. హైడ్రాలిక్ వస్తువులు,ఆయిల్ సీల్ మొదలగు సామాలు ఎమ్మార్పీ ధరల కు మించి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు.మార్కెట్లో లభించే ఎమ్మార్పీ ధరల కంటే 20 రెట్లు అధిక ధరలకు అడ్డగోలుగా సామాన్లను వ్యాపారస్తులు వాహనదారులకు విక్రయిస్తున్నారు. వాహనదారులు ఎవరైనా అధిక రేట్లకు అమ్ముతున్నారు అని ప్రశ్నించగా మా దగ్గర ధరలు ఇలానే ఉంటాయి అని వ్యాపారస్తులు వాహనదారులకు జవాబు ఇచ్చారు.వైరాలోని మధిర రోడ్ లో ఉన్నన ఓ దుకాణంలో మార్కెట్లోని దుకాణాలలో రూ100 విక్రయించే రెండు అంగుళాల వెడల్పు ఉండే రెండు ఆయిల్ సీళ్లకు సదరు దుకాణ యజమాని ఏకంగా రూ.2000 అని చెప్పగా దింతో ఒక్కసారిగా కొనుగోలుదారుడు ఆశ్చర్యపోయాడు. వాహనదారుడు చివరికి బేరం ఆడగా 1500కు ఇస్తాను అని ఒప్పుకున్నాడు వెంటనే బిల్లు ఇవ్వండి అని అడగగా ముఖం చాటేసి ఇష్టమైతే తీసుకోలేదు అంటూ షాపు యజమాని అనడంతో. వాహనదారు ఏం చేయాలో అర్థం కాక వాహనానికి సంబంధించిన వస్తువు ఇంత ధర ఉంటుందా అని అక్కడ నుంచి వెన్ను తిరిగి వెళ్ళిపోయాడు.అసలు హైడ్రాలిక్ వ్యాపారస్తులు కనీసం ప్రభుత్వానికి జీఎస్టీ కూడా చెల్లించకుండా జీరో వ్యాపారాలు నిర్వహిస్తూ దోచుకుంటున్నారు.కనీసం ఈ దుకాణాల్లో కొనుగోలు చేసే వస్తువులకు బిల్లులు కూడా ఇవ్వటం లేదు.మేము బిల్లులు ఇవ్వము,మీకు ఇష్టమైతే తీసుకోండి లేకుంటే లేదంటూ తేల్చి చెబుతున్నారు. ఎమ్మార్పీ ధరలకు వస్తువులు విక్రయించే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు కనీసం ఇటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. సేల్స్ టాక్స్, కమర్షియల్ టాక్స్ అధికారులకు ఈ దుకాణాల్లో అక్రమ వ్యాపారాలు గురించి కనీసం పట్టించుకోవడం లేదు అని సంబంధిత వ్యాపారస్తులు పై చర్యలు తీసుకోవాలని స్థానికులు వాహనదారులు కోరుతున్నారు...




# వాహనాల తనిఖీల్లో పట్టుబడ్డ గొర్రెల దొంగలు

## జ్యుడీషియల్ కస్టడీలో నలుగురు నిందితులు

**కారేపల్లి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**



కారేపల్లి ఇల్లందు రహదారి మార్గంలో ఓసి మూలమలుపు వద్ద వాహనాలు తనిఖీ చేయుచుండగా నలుగురు గొర్రెల దొంగలు రెండు బైకులు స్వాధీనం చేసుకొని వారిని జ్యుడీషియల్ కస్టడీకి పంపినట్లు కారేపల్లి రూరల్ సీఐ తిరుపతి రెడ్డి ఎస్సై బైరు గోపి తెలిపారు. కారేపల్లి లో గురువారం మాట్లాడుతూ వాహనాలు తనిఖీ చేయుచుండగా ఇల్లందు ఓసి గుట్ట నుండి అనుమానస్పదంగా ఒక ఆటో రెండు బైకులు రావడంతో వాటిని ఆపి తనిఖీ చేయగా ఆటోలో ఒక గొర్రెపోతు కనిపించింది. అనుమానంతో వారిని విదారించగా నలుగురు కలిసి గత కొద్ది రోజుల నుండి ఉసిరికాయలపల్లి, సీతారరంపురం, శాంతినగర్ గ్రామాలలో చుట్టుపక్కల ప్రాంతాలలో మేక పోతులు గొర్రెలు గొర్రె పోతులు కోళ్ల లను దొంగతనాలు చేసి వాటిని ఇల్లందు టేకులపల్లి ఏరియా లో గుర్తు తెలియని వ్యక్తులకు అమ్మినారు . గురువారం గొర్రెపోతును తీసుకొని అమ్ముకుందామని వెళుతుండగా ఓసీ వద్ద మేము వాహనాలు తనికి చేయుచున్న మాకు ఆటో అనుమాన స్పదంగా కనిపించగ పట్టుకున్నట్లు తెలిపారు. పంచుల సమక్షంలో నిందితులు నేరం ఒప్పుకోగా వారి వద్ద నుండి 4 కేసులకు సంబందించిన ప్రాపర్టీ ని స్వాధీనపరచుకొని. ముద్దాయిలను రిమాండ్ నిమిత్తం జ్యుడీషియ కస్టాడికి తరలించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది కె. శ్రీనివాస్, బి. సీతారరాములు, పి ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

# రేలకాయలపల్లి వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో



**కారేపల్లి, సెప్టెంబర్ 04 : ప్రభాతవార్త**

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అంది ఇవ్వాలని నిత్యవసర వస్తువుల తుప్పు పట్టకుండా భద్రత కల్పించాలని పాఠశాల సిబ్బంది వార్డెన్ ఎంపీడీవో సూచనలు చేశారు.సింగరేణి మండల పరిధిలోని రేలకాయలపల్లి గిరిజన సమీకృత బాలుర వసతి గృహాన్ని స్థానిక ఎంపీడీఓ శ్రీనివాసరావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా హాస్టల్ లోని నిత్యవసర వస్తువుల సరుకుల నిల్వ గదిని పరిశీలించారు. సరుకులను అభద్రతగా నిల్వ చేయడంపై హెచ్ఎం డి.భిక్షం (ఇన్చార్జి వార్డెన్)ను మందలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం, కూరలు రుచికరంగా లేవన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించాలని సూచించారు.పాఠశాలలో 149 మంది విద్యార్థులు ఉండాల్సి ఉండగా 89 మంది మాత్రమే హాజరయ్యారు. పాఠశాల, వసతి గృహం భవనంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడం, ఫ్యాన్లు నిరుపయోగంలో ఉండడాన్ని గమనించి కారణం అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం విద్యార్థులకు అన్ని రకాల వసతులు, సౌకర్యాలను కల్పించాలని ఆదేశించారు. ఎంపీడీఓ వెంట స్థానిక పంచాయతీ కార్యదర్శి రమేశ్, ఎన్ఆర్ఆజీఎస్ టీపీ నాగేంద్రబాబు ఉన్నారు.

## గంగారంలో వినాయక పూజలు అన్నదాన కార్యక్రమం...

**- హాజరై పూజలు చేసిన ఎమ్మెల్యేలు..**

సత్తుపల్లి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :



గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా 9వ రోజు అయిన గురువారం సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలో జలగం నగర్2 లో గ్రామానికి చెందిన బండారు మారేశ్వరరావు కుమారి దంపతులు ఏర్పాటు చేసిన నవరాత్రి గణపతి మండపంలో సత్తుపల్లి, అశ్వరావుపేట ఎమ్మెల్యేలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, జారే ఆదినారాయణ, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు గురువారం హాజరై ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గ, రాష్ట్రంలోనిప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని గణనాధిని ఎమ్మెల్యేలు ప్రార్ధించారు. గణేష్ నవరాత్రులకు హాజరైన సత్తుపల్లి అశ్వరావుపేట ఎమ్మెల్యేలకు గ్రామంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖులు, నవరాత్రి



ఉత్సవ కమిటీ సభ్యులు సాదరంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం బండారు మారేశ్వరరావు కుమారి దంపతులు ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యేలు ప్రారంభించి భక్తులకు స్వయంగా వడ్డించారు. మహా అన్నదాన ప్రసాదాన్ని భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వీకరించారు. అనంతరం గ్రామస్తులు కమిటీ వారుఎమ్మెల్యేలకుశాలువాలతోఘనంగాసత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శివ వేణు, దొడ్డ శ్రీనివాసరావు, గంగారం కాంగ్రెస్ పార్టీ నాయకుల గణేష్ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు. గంగారంలో అయోధ్య బాలరాముడు.... మండల పరిధిలోని గంగారం గ్రామ రింగ్ సెంటర్లో వినాయక చవితి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అయోధ్య బాలరాముడు సెట్టింగులతో మహా అద్భుతంగా ఏర్పాటు చేసిన గణనాధుని తొమ్మిది రోజులు పాటు ప్రత్యేక పూజలు చేసి గురువారం ఊరేగింపుగా వెళ్లి బేతుపల్లి చెరువులో రాత్రి నిమగ్నం చేశారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణనాధున్ని ఆంధ్ర రాష్ట్రం లోని గుడివాడ నుండి వచ్చిన శక్తి బృందం, మహిళల కోలాట నృత్యాలతో భారీ ఊరేగింపుగా గణనాధుని బేతుపల్లి చెరువులో నిమగ్నం చేశారు.




## నేటి సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఉత్తమమైంది

పెనుబల్లి, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:



ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని పెనుబల్లి మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి ఎస్ సత్యనారాయణ అధ్యక్షతన గురుపూజోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈఓ మాట్లాడుతూ నేటి సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఉత్తమమైందని అలాంటి ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తున్నదని, అన్ని రకాల భౌతిక వనరులు, ఆర్థిక వనరులు, మానవ వనరులు వాటిని సద్వినియోగం చేసుకొని మండలంలో విద్యార్థులకు మంచి గుణాత్మక విద్యను విద్యార్థులకు అందించాలని, అందరూ సమిష్టిగా కృషిచేసి మన పెనుబల్లి మండలంను ఉన్నత స్థానంలో ఉంచాలని సూచించారు. ఈ ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో లింగగూడెం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రమేష్, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకుల వై. శ్రీనివాసరావు, సురేష్ బాబు, వీరస్వామి, డి శ్రీను, మేకల వెంకటేశ్వర్లు, కొప్పుల శ్రీనివాసరావు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మండలంలో ఉత్తమ సేవలు అందించిన వివి రామారావుని, సరోజని, కృష్ణవేణిని, పుల్లారావుని, చిన్న రాముని సన్మానించారు.

## మహా అద్భుతం... ఆనందం...

**- కలశం ఆకారంలో పూజలందుకున్న లడ్డు..**

**- వేలంపాటలో ఈ లడ్డు దక్కించుకున్న వారు అదృష్టవంతులు...**

సత్తుపల్లి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :

సత్తుపల్లి శ్రీ కోదండ రామాలయం ఆవరణలో ఆర్యవైశ్య సంఘం మండల, పట్టణ, వాసవి క్లబ్ గ్రేటర్ సత్తుపల్లి సంయుక్త ఆధ్వర్యంలో 16వ వాసవి గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి మండపంలో గణనాధుని సన్నిధిలో కలశం ఆకారంలో 20 కేజీల లడ్డును ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో సహజంగా గణనాధుని చేతిలో లడ్డూను పెట్టి పూజలు చేయడం సహజంగా జరుగుతుంది. కానీ ఈసారి శ్రీ కోదండ రామాలయంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల మండపంలో ఉత్సవ కమిటీ చైర్మన్ వందనపు సత్యనారాయణ, ఉత్సవ కమిటీ కో చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్ లు ఆంధ్ర రాష్ట్రంలోని తెనాలి నుంచి ప్రత్యేకంగా కలశం ఆకారంలోని 20 కేజీల బరువుగల లడ్డును తయారు చేయించి తీసుకొచ్చి గణనాధుని సన్నిధిలో పెట్టి అర్చకుల తో ప్రతిరోజు ప్రత్యేక పూజలు చేయించి న ఈ లడ్డుకు ప్రత్యేకత ఉందని కమిటీ వారు తెలిపారు. గణనాధుని సన్నిధిలో కలశం ఆకారంలో ఉన్న ఈ లడ్డు 11 రోజులు పాటు ప్రత్యేక పూజలు అందుకొని శనివారం కమిటీ వారి ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించ తలపెట్టారు. గణనాధునికి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రూ51లక్షల600 రూపాయల నోట్లతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేయటం





విశేషం. కమిటీ ఆధ్వర్యంలోకలశం ఆకారంలో లడ్డుని వినాయకుని నవరాత్రుల్లో పూజ లు ఏర్పాటు చేయటం అనేది ఈ ప్రాంతంలో గతంలో ఎప్పుడూ చేసిన దాఖలాలు లేవని ఇదే ప్రథమం అని వేలంపాటలో ఈ లడ్డు దక్కించుకున్న వారు అదృష్టవంతులని ఉత్సవ కమిటీ చైర్మన్ లు వందనపు సత్యనారాయణ సోమిశెట్టి శ్రీధర్లు గురువారం ప్రభాతవార్తతో చెప్పారు. గణనాధుని సన్నిధిలో 11 రోజులు పాటు పవిత్రమైన పూజలు అందుకున్న ఈ లడ్డు దక్కించుకున్న వారికి సంతానం లేని వారికి సంతానం కలగటం , పొలాల్లో చల్లిన సమృద్ధిగా పంటలు పండటం, ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఉండటం ఆయురారోగ్యాలతో పాటు, తదితరఇలాంటి ఎన్నో అద్భుతాలు ఈ లడ్డు సొంతం చేసుకున్న వారికి కలిసొస్తుందని కమిటీ వారు పేర్కొంటున్నారు. ఆలస్యం లేకుండా వేలం పాటలో పెద్ద ఎత్తున పాల్గొని ఈ మహత్తరమైనటువంటి కలశం ఆకారం లడ్డును సొంతం చేసుకోవాలని కమిటీ వారు కోరుతున్నారు.

## వెళ్ళి రావయ్యా... మళ్ళీ రావయ్యా...

పెనుబల్లి, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త :



వినాయక చవితి పర్వదినం మొదలుకొని ఎంతో భక్తిశ్రద్ధలతో గణనాధునికి పూజలు చేసి నవరాత్రులు అనంతరం స్వామి వారి యొక్క నిమజ్జన కార్యక్రమం మండల పరిధిలోని అంకాసాగర్ గ్రామంలో అంగరంగ వైభవంగా భక్తుల కోలాహలం మధ్య కోలాటాలతో నృత్యాలతో గణనాధునికి వీడ్కోలు పలికారు. వెళ్లి రావయ్యా గణపయ్య మళ్ళీ రావయ్యా గణపయ్య అంటూ, గణపతి బప్పా మోరియా అంటూ చిన్నారులు గణనాధునికి జేజేలు పలికారు. గణపతి నవరాత్రులు అంటే ముఖ్యంగా చిన్నారులు ఆ గణనాధునికి అనేక రీతుల్లో అనేక రూపాల్లో తమ యొక్క భక్తిని చాటుకుంటూ ఘనం గా పూజలు నిర్వహించారు. గ్రామంలో గణనాధుని ఊరేగింపు అనంతరం ఆ స్వామిని లంకాసాగర్ ప్రాజెక్టులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు యావన్మంది భక్తులు పాల్గొన్నారు.



## ప్రజాపాలనలో పేదలకు విద్య దూరమా...?

**- కల్లూరు గిరిజన ఆశ్రమ పాఠశాలను తరలిస్తే ఆందోళన తప్పదు**

**- గిరిజన విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం తగదు**

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్**

**- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కి వినతి**

కల్లూరు, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:

కల్లూరు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ను సత్తుపల్లి కి తరలింపు విరమించుకోకపోతే ఆందోళన తప్పదని ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా మట్టా రగామయి దయానంద్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మడుపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ కల్లూరు డివిజన్ కేంద్రంలోని బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో సుమారుగా వందమంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు విద్యా సంవత్సరం ప్రారంభమైన అప్పటి నుంచి ఆశ్రమ పాఠశాలలో తరచుగా ఇప్పటికి మూడుసార్లు ఫుడ్ పాయిజన్ అవడం బాధాకరమన్నారు విద్యార్థుల పట్ల ఆశ్రమం పాఠశాల వార్డెన్ మరియు ట్రైబల్ వెల్ఫేర్ డిడి పర్యవేక్షణ లోపంతోనే ఇలాంటి ఘటనలు మరలా పునరావతం అవుతున్నాయన్నారు. ఐటీడీఓ పిఓ ఆగస్టు నెల మొదటి వారంలో ఆశ్రమం పాఠశాలను సందర్శించి ఆశ్రమ పాఠశాల మరమ్మత్తుల కోసం సుమారుగా పది లక్షల రూపాయలు మంజూరు చేస్తున్న అని చెప్పి




వెళ్లిన రెండు రోజులకి ఖమ్మం జిల్లా గిరిజన డిప్యూటీ డైరెక్టర్ కల్లూరు ఆశ్రమ పాఠశాలను సత్తుపల్లికి తరలించాలని ఆదేశాలు ఇచ్చారు. కల్లూరు గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించకుండా విద్యార్థులు ఫుడ్ పాయిజన్ గల కారణాలను సమీక్షించకుండా కల్లూరు డివిజన్ కేంద్రంలోని గిరిజన ఆశ్రం పాఠశాలను సత్తుపల్లి కి తరలించడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు కల్లూరు లోనే గిరిజన ఆశ్రమ పాఠశాలను కొనసాగించాలని పాఠశాల మరమ్మతుల కోసం కేటాయించిన 10 లక్షల రూపాయలను దసరా సెలవుల్లో మరమ్మతులు చేయాలని ఆయన అన్నారు సత్తుపల్లికి తరలించాలని ఆలోచనలను విరమించుకోకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నాగుల్ మీరా, ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు వేము రాంబాబు, సిపిఐ కల్లూరు మండల కార్యదర్శి దామాల దయాకర్, ఏఐఎస్ఎఫ్ కల్లూరు డివిజన్ నాయకులు వేము సందేశ్, తనీష్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుడి ఆశీస్సులు అందరికీ ఉండాలి

## మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాద్‌బాబు, తహశీల్దార్ రాంప్రసాద్



*ఏదులాపురం మున్సిపాలిటీ,ప్రభాతవార్త :*
??వినాయకుడి ఆశీస్సులు అందరికీ ఉండాలని మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాద్‌బాబు, తహశీల్దార్ రాంప్రసాద్ కోరారు. మండల పరిధిలోని పలు గ్రామాలోల్ల ఏర్పాటు చేసిన వినాయక మండలలో గురువారం ప్రత్యేక పూజులు నిర్వహించారు. అనంతరం వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా గణేష్ ఉత్సవాలు అత్యంత భక్తితో జరుపుకుంటున్నారని భగవంతుడు అందరినీ చల్లగా చూడాలని ఆకాంక్షి ంచారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల్ని అభినందించారు. అన్నదానం అన్ని దానాల్లో కంటే మహాదానమని, భక్తి శ్రద్దలతో అందరూ సోదరభావంతో మెలగాలన్నారు. కుల, మతాలకు అతీతంగా ఇక్కడ ఇంత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో ఇలాంటి మంచి కార్యక్రమాలు మున్ముందు కూడా నిర్వహించాలని ఆకాంక్షి ం చారు. నాయుడుపేట సెంటర్ షేక్ మాదర్‌సా భేబ్ ఇంటి వద్ద నెలకొల్పిన వినాయక మండపం వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాద్‌బాబు ప్రారంభిచారు. ఈ కార్యక్రమంలో గుండా మల్లయ్య, సాయిరాం, సాయి కిరణ్, షేక్ మాదార్ సాహెబ్, వెంకటేష్, హారిష్, జగదీష్, మహేష్, దామోదర్, నవీన్, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు. అంతే కాకుండా పెద్ద తండాగ్రామ శాఖ అధ్యక్షుడు బాణోత్ కిషోర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాద్‌బాబుతో తహశీల్దార్ రాం ప్రసాద్‌లు కలిసి ప్రారంభించారు. కుల, మతాలకు అతీతంగా ఇక్కడ ఇంత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో ఇలాంటి మంచి కార్యక్రమాలు మున్ముందు కూడా నిర్వహించాలని ఆకాంక్షి ంచారు. సుమారు 1200 మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో బాణోతు కిషోర్, బాణోత్ హరి,

# ఈఎంసీలో ఉపాధి పనులు కల్పించాలి : యర్రా



*ఏదులాపురం మున్సిపాలిటీ,ప్రభాతవార్త :*
ఖమ్మం రూరల్ నూతనంగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 12 గ్రామాల్లో ఉపాధి హామీ పనులు కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్ లో వ్యకాస మండల కమిటీ సమావేశం సంఘం మండల అధ్యక్షుడు కారుమంచి గురవయ్య అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ...రూరల్ మండలం నుంచి 12 గ్రామాలను విభజించి మున్సిపాలిటీగా ఏర్పాటు చేయటంతో ఆ 12 గ్రామాల్లో ఉపాధి హామీ పనులు లేక పేదప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ 12 గ్రామాల పరిధిలోని పేదలకు ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో అనేక హామీలు ఇచ్చిందని ప్రభుత్వంలోకి వచ్చాక ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలు, భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు, ఎకరానికి 15వేల రూపాయల రైతుబంధు, రైతులకు రెండు లక్షల రుణమాఫీ లాంటి అనేక హామీలు ఇచ్చి ప్రజలను భ్రమల్లో ఉంచి గద్దెనెక్కారని విమర్శించారు. సంఘం పాలేరు డివిజన్ కార్యదర్శి నంద్ర ప్రసాద్ మాట్లాడుతూ..ఈఎంసీ పరిధిలోని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు జరిపించాలని కోరుతూ ఈ నెల 10వ తేదీన మున్సిపాలిటీ ఎదుట వ్యకాస ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ధర్నాకు 12 గ్రామాల పరిధిలోని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను విమర్శించారు. ఈ సమావేశంలో సంఘం మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు పొన్నెకంటి సంగయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు ఉరడీ సుదర్శన్ రెడ్డి, వ్యకాస మండల నాయకులు పొన్నం భాస్కరరావు, మొగిలిశెట్టి చంద్రమ్మ, పగిడిపల్లి ఉపేందర్, కొట్టే రామయ్య, మునిగంటి యాదగిరి, అవిరేణి గురవయ్య, గుంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైంది



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:*
సమాజంలో అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. ఉపాధ్యాయ దినోత్సవంలో భాగంగా భారత ప్రథమ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ గురువుల ప్రాముఖ్యతను, సమాజ నిర్మాణంలో వారి పాత్రను వివరించారు. డాక్టర్ రాధాకృష్ణన్ జీవిత విలువలను, ఆదర్శాలను గుర్తుచేస్తూ, ఉపాధ్యాయులు విద్యార్థుల్లో జ్ఞానం మాత్రమే కాకుండా నైతిక విలువలు, క్రమశిక్షణను కూడా పెంపొందించాల్సిన అవసరాన్ని ఆమె చెప్పారు. అదే విధంగా రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తి నుండి వచ్చి రాష్ట్రపతిగా, ఉపరాష్ట్రపతిగా ప్రజలకు సేవలందించారన్నారు. ప్రభుత్వ డిగ్రీకళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు మాట్లాడుతూ గురువు, శిష్య సంబంధం, విద్యారంగంలో ఉపాధ్యాయుల బాధ్యతలను ఆయన గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. వెంకటేశ్వర రెడ్డి, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం



*కూసుమంచి, సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త) :*
కూసుమంచి ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు రాయల వీరస్వామి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వీరస్వామి మాట్లాడుతూ.. గురువు అంటే జ్ఞానాన్ని, మార్గదర్శకత్వాన్ని అందించే వ్యక్తి అన్నారు. "గు" అంటే అజ్ఞానం, "రు" అంటే నాశనం చేసే తేజస్సు అని అర్థం, కాబట్టి అజ్ఞానాన్ని తొలగించి, [illegible] ప్రసాదించేవాడు గురువు అన్నారు. విద్యార్థులను జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో గురువుల కృషి వెలకట్టలేనిదన్నారు. విద్యార్థుల పట్టుదలకు, సాధించాలనే తపనకు గురువు మార్గదర్శకం తోడైతే వారు ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు అన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నా ఒక తరాన్ని ముందుకు నడిపించాలన్నా అది గురువులకే సాధ్యపడుతుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## జనార్దన్ రావు చిత్రపటానికి దండి నివాళి



*ఏదులాపురం మున్సిపాలిటీ,ప్రభాతవార్త :*
ఖమ్మం రూరల్ మండలం ఆరంపుల గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ సానుభూతిపరుడు బండి జనార్దన్ రావు ఇటీవల మృతి చెందారు. కాగా గురువారం ఆయన నివాసంలో దశదిన కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు నిర్వహించారు దీనికి సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ హాజరై ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మెడకంటి చిన్న వెంకటరెడ్డి జిల్లా సమితి సభ్యులు వెంపటి సురేందర్ , సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, రైతు సంఘం నాయకులు ఎడ్లపల్లి శంకరయ్య, గ్రామ శాఖ సెక్రెటరీ బండి వెంకటేశ్వర్లు , సిపిఐ సోషల్ మీడియా ఇన్చార్జులు శివ ,రెబ్బగొండ్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పట్ల దురుసుగా ప్రవర్తించిన ఎంపీవోని వెంటనే సస్పెండ్ చేయాలి



*నేలకొండపల్లి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:*
చెరువుమాదారం గ్రామంలో యూరియా పంపిణీ సమయంలో రైతులను దుర్భాషలాడుతూ దౌర్జన్యానికి పాల్పడిన నేలకొండపల్లిఎంపివో సిహెచ్ శివను జిల్లా ఉన్నతాధికారులు వెంటనే సస్పెండ్ చేయాలని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య డిమాండ్ చేసారు. ఈ మేరకు గురువారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లకు ఆయన వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ రైతులు వరి నాట్లు వేసుకొని, యూరియా లభించక అవస్థలు పడుతుంటే, సరైన సమయంలో యూరియాను అందించలేని రాష్ట్ర ప్రభుత్వం, ఇప్పుడు యూరియా పంపిణీ విషయంలోనూ అలసత్వం ప్రదర్శిస్తోందని ఆయన విమర్శించారు. రైతులు తెల్లవారుజాము నుండి పాసుపుస్తకాలు, ఆధార్ కార్డులు చేతపట్టుకొని లైన్లలో నిలబడి ఎదురు చూస్తుంటే, యూరియా వచ్చిన తర్వాత, దానిని సరైన రీతిలో రైతులకు నచ్చజెప్పి పంపిణీ చేయాల్సిన అధికారులు, వారి పట్ల ఆవేశంగా మాట్లాడుతూ, నెట్టివేస్తూ, వేలు చూపిస్తూ ప్రవర్తించడం అత్యంత దారుణమని ఆయన అన్నారు. రైతులు తాగుబోతులని, అసలు వ్యవసాయం ఎవరు చేయమన్నారని ఆఅధికారి దురుసుగా నిలదీయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ విధంగా రైతుల పట్ల అమర్యాదగా ప్రవర్తించిన ఆ అధికారి పై తక్షణమే చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి వేణుబాబు, అనగాని నరసింహారావు, మహమ్మద్ వాజిద్ , గొలుసు రవి, కొండా కనకప్రసాద్, పగిడికత్తుల రాంబాబు, బాజా నాగేశ్వరరావు, ఖమ్మం కాంతారావు, గడ్డం లక్ష్మయ్య, కాసాని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు.!

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.

గణేష్ నిమజ్జన కార్యక్రమానికి ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీసులు అన్ని ఏర్పాట్లు చేశారు. నిరంతర సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసేందుకు అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ.. పోలీసులు భారీ భద్రత ఏర్పాట్లు చేపట్టారు. విగ్రహాల నిమజ్జన కార్యక్రమానికి తరలి వెళ్లే వాహనాల డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలని పోలీసు అధికారులను సీపీ ఆదేశించారు. డీజే లతో ఊరేగింపులు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హెచ్చరించారు. ఇక నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నామని ప్రతి ఒక్కరు నిబంధన ప్రకారం నడుచుకోవాలని, గణనాథులు నిమజ్జన ఘాట్ కు తరలి వెళ్లే రూట్ మ్యాప్ ను సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం పూర్తిచేసేలా పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లు చేపట్టింది.

**గణేష్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు :**

పోలీస్ కమిషనర్ సునీల్ దత్.గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లతో పాటు ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ట్రాఫిక్ ఆంక్షల నేపథ్యంలో (సెప్టెంబర్ 06) శనివారం నాడు వాహనదారులు గణేష్ నిమజ్జనం, శోభాయాత్ర జరిగే రూట్లు కాకుండా ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని సూచించారు. వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా జిల్లా పోలీస్, రెవిన్యూ, మున్సిపల్ , ఆర్అండ్బీ, వైద్య విద్యుత్ శాఖల సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు . విగ్రహాల నిమజ్జనం ప్రాంతాలలో సీసీ కెమెరాలు, బారికేడ్లను ఏర్పాటు చేసి నిరంతరం పోలీస్ నిఘాలో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఖమ్మం డివిజన్‌లోని సుమారు ఏడు వందలు గణేష్ విగ్రహాలను రెండు ప్రాంతాలలో నిమజ్జనం చేస్తారనే అంచన వుందని తెలిపారు. సకాలంలో నిమజ్జనం ముగిసేవిధంగా ఉత్సవ కమిటీలు చొరవ తీసుకోవాలని సూచించారు. నిమజ్జనం సమయంలో ఒక్కొక్క వాహనం వెంటా ఇద్దరిని మాత్రమే లోనికి అనుమతించాలని ఆదేశించారు. అన్నివర్గాల ప్రజలు సమన్వయంతో వ్యవహరిస్తూ గణేష్ నిమజ్జనం శాంతియుత వాతావరణంలో జరిగేలా తమవంతు సహకారం అందించాలని కోరారు. శోభయాత్రలో సౌండ్ సిస్టమ్ , డిజెల , లేజర్ కిరణాలు వినియోగించడం నిషిద్ధమని తెలిపారు, వాహనాల డ్రైవర్లు మద్యం, మత్తు పానీయాలు సేవించవద్దని నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గతంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రజలు, నిర్వాహులు పూర్తి సహకారం అందించారని అదే స్ఫూర్తితో పోలీసులకు సహకరించి నిమజ్జన కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. జిల్లాలో నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అడిషనల్ డీసీపీలు ప్రసాద్ రావుతో పాటు సుమారు 500 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఖమ్మం నగరంలో గణేష్ శోభాయాత్ర కొనసాగించవలసిన మార్గాలు

I. మామిళ్లగూడెం ఏరియా గణేష్ విగ్రహాల ఊరేగింపు మయూరిసెంటర్ కిన్నెర ZP సెంటర్ చర్చి కాంపౌండ్ ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్ కు చేరుకోవాలి.

II. RTA కార్యాలయం/బ్యాంక్ కాలనీ ప్రాంతం గణేష్ విగ్రహాల NTR circle- ఇల్లందు క్రాస్ రోడ్డు ZP సెంటర్ చర్చి కాంపౌండ్ ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్.

III. రోటరీ నగర్, ఇందిరానగర్ ప్రాంతం గణేష్ విగ్రహాల ఊరేగింపు మమత ఎక్స్ రోడ్ (VRK సిల్క్స్) ఇల్లందు క్రాస్ రోడ్ ZP సెంటర్ చర్చి కాంపౌండ్ ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్.

IV. కస్బాబజార్ మరియు కమాన్‌బజార్ ప్రాంతంలో గణేష్ విగ్రహాల ఊరేగింపు చర్చి కాంపౌండ్ ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్.

**విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు.**

**డీజేలతో ఊరేగింపులకు అనుమతి లేదు.**

**నిరంతర సీసీ కెమెరాలు నిఘా..**

**నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు.**

**నిమజ్జనం ఘాట్ లకు తరలి వెళ్లే విగ్రహాలకు రూట్ మ్యాప్.**

**ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్.**



V. గొల్లగూడెం మరియు శ్రీ నగర్ కాలనీ లకారం ట్యాంక్ బండ్ ప్రాంతం నుండి గణేష్ విగ్రహాల ఊరేగింపు ట్యాంక్ బండ్ టాటా మోటార్స్ చెర్వుబజార్ చర్చి కాంపౌండ్ ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్.

VI. శ్రీరామ్‌హిల్స్, ముస్తఫానగర్ ప్రాంతం నుంచి గణేష్ విగ్రహాల ఊరేగింపు ముస్తఫానగర్ చర్చి కాంపౌండ్ ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్.

VII. ఖమ్మం వైరా రోడ్డు ప్రాంతం గణేష్ విగ్రహాల ఊరేగింపు శ్రీ సెంటర్ చెర్వుబజార్ చర్చి కాంపౌండ్ ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్.

VIII. సారధినగర్ గాంధీ చౌక్ ప్రాంతం గాంధీ నుండి గణేష్ విగ్రహాల ఊరేగింపు గాంధీచౌక్ నాయుడు సిల్క్స్ PSR రోడ్ గుంటిమల్లన్న ట్రంక్ రోడ్ నయాబజార్ మున్నేరు నిమజ్జనం పాయింట్..గణేష్ నిమజ్జనం అనంతరం వాహనాల తిరుగు ప్రయాణం

**రూట్ నెంబర్ :** I మున్నేరు పంపింగ్ వెల్ రోడ్డు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ హరకర బావి సెంటర్ మూడు బొమ్మల సెంటర్ బోస్ బొమ్మ సెంటర్ చర్చికంపౌండ్

**రూట్ నెంబర్ :** II మున్నేరు పంపింగ్ వెల్ రోడ్డు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ హరకర బావి సెంటర్ మూడు బొమ్మల సెంటర్ బోస్ బొమ్మ సెంటర్ చర్చికంపౌండ్శ్రీ ఇల్లందు రోడ్డు ఎన్టీఆర్ సర్కిల్ లేదా మమత సర్కిల్ మీదుగా వెళ్ళగలరు.

**రూట్ నెంబర్ :** III ప్రకాష్ నగర్ మున్నేరు సెయింట్ జోసెఫ్ సెంటర్ చర్చి కంపౌండ్

Note:1. ప్రకాశనగర్ బ్రిడ్జి మరియు కాల్వఒడ్డు బ్రిడ్జిల ద్వారా ఇరువైపులా అన్నిరకాల వాహనాల రాకపోకలు గణనాదుల నిమజ్జన కార్యక్రము పూర్తయ్యేవరకు నిషేదము అని పేర్కొన్నారు.రాపర్తి నగర్‌కురుణగిరి బ్రిడ్జి ద్వారా సాధారణ వాహనములను మాత్రమే అనుమతించబడును కావున ప్రజలు ట్రాఫిక్ ఆంక్షలను పాటించాలని విజ్ఞప్తి చేసారు. మయూరి బ్రిడ్జి మీద నుంచి నిమర్జనం సమయంలో వాహనాల రాకపోకలు నిషేధం మరియు గణనాదుల ఊరేగింపు మయూరి బ్రిడ్జి మీదుగా అనుమతించబడదన్నారు. నిమజ్జనం అనంతరం రాపర్తి నగర్, న్యూ బస్టాండ్, ఎన్టీఆర్, మమత వైపు వెళ్ళు వాహనాలు నెహ్రూ సర్కిల్ నుంచి నీది, గొదాం ల మీదుగా అనుమతి లేదు. అట్టి వాహనాలు కాలవొడ్డు, త్రి టౌన్ పోలీస్ స్టేషన్, మిర్చి మార్కెట్, చర్చ్ కాంపౌండ్, చెరువుబజార్, ZP, ఇల్లందు క్రాస్ రోడ్డు మీదుగా వెళ్లాలని తెలిపారు ఖమ్మం రూరల్ మండలం నుండి గణేష్ విగ్రహాల నిమజ్జనం పాయింట్ మరియు వచ్చే మార్గాలు

1. నాయుడుపేట, జలగంనగర్, పెద్ద తండా, సాయిప్రభాతనగర్, సాయి గణేష్ నగర్, సూర్య నగర్, కరుణగిరి, రాజీవ్ గృహకల్ప, ఏదులాపురం, ముత్తగూడెం, రెడ్డిపల్లి ప్రాంతములోని గణనాదుల నిమజ్జనము నాయుడుపేటవైపు ఏర్పాటు చేసిన మున్నేరు నది రాంప్ ద్వారా నిమజ్జనం చేయవలెను

2. రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి లోని తీర్థాల, మంగళగూడెం, మద్దివారిగూడెం, పోలిశెట్టిగూడెం, గూడూరుపాడు, తనగంపాడు, కస్న తండ, కాచిరాజుగూడెం, లీజు పాలెం, ఆరెకోడు, ఆరెకోడు తండ, వల్య తండ, పిట్టలవారిగూడెం, పోలే పల్లి, గోల్లపాడు ,వల్లెగూడెం గ్రామాల గణనాదులు తీర్థాల వద్ద మున్నేరులో నిమర్జనం చేయవలెను.

# సింగరేణిలోని నాలుగు గనులకు జాతీయస్థాయిలో ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులు

## - కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి చేతుల మీదుగా స్వీకరించిన సీఎండీ

కొత్తగూడెం, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:

పర్యావరణ హిత చర్యలు, సంక్షేమం, సౌకర్యాల కల్పనలో ఉత్తమ కంపెనీగా ఉన్న సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరానికి జాతీయస్థాయిలో 4 బొగ్గు గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ ను సాధించి తన ప్రతిభను మరోసారి చాటుకుంది. గురువారం ముంబయిలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్ ఈ అవార్డులను అందుకున్నారు. ప్రతిష్టాత్మక ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులను అందుకున్న గనులలో రామగుండం3 ఏరియాకి చెందిన ఆర్ జి ఓ సి1 ఎక్స్ టెన్షన్, ఇల్లందు ఏరియాకి చెందిన జే కే5 ఓసి, భూగర్భగనుల్లో శ్రీరాంపూర్ ఏరియాకి చెందిన ఆర్కే6 గని , ఆర్కే న్యూటెక్ గనులు ఉన్నాయి. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ తరపున ప్రతీ ఏడాది దేశంలో అత్యుత్తమ గనులకు స్టార్ రేటింగ్ ను ఇస్తూ అత్యుత్తమ స్టార్ రేటు సాధించిన గనుల యాజమాన్యాలను అభినందిస్తూ అవార్డులను అందిస్తూ ఉంటారు. ఈ ప్రక్రియను స్టార్ రేటింగ్ అంటారు. ఇలా స్టార్ రేటింగ్ ఇవ్వడం కోసం బొగ్గు గని పనితీరు, రక్షణ చర్యలు, నిర్వహణ, అక్కడ గల సౌకర్యాలు, పర్యావరణహిత చర్యలు, కార్మిక సంక్షేమం వంటి 84 అంశాలను పరిగణనలోనికి తీసుకుని మార్కులను కేటాయించడం జరుగుతుంది. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రమాణాలు నెలకొల్పి ఉన్న గనులలో పై 84 అంశాలను కేంద్ర బొగ్గు శాఖ నుండి వచ్చిన పరిశీలక




బృందం వారు ప్రత్యక్షంగా పరిశీలించి మూల్యాంకనం జరుపుతారు. ప్రాథమిక మూల్యాంకనం తర్వాత వీటి నుండి అత్యుత్తమ గనులను ఎంపిక చేస్తారు. ఇలా ఎంపిక చేసిన వాటిలో ఇంకా అత్యుత్తమమైన వాటిని మరో కమిటీ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుంది. మొత్తం 100 మార్కుల్లో 91 కన్నా ఎక్కువ మార్కులు సాధించిన గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ ఇస్తారు. ఈ విధంగా సింగరేణి సంస్థలో ఈసారి నాలుగు గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించడం అభినందనీయం. ఈ గనుల నిర్వహణ, పర్యావరణ చర్యలు, సంక్షేమ కార్యక్రమాలు, ఉత్పత్తి సాంకేతికత వంటి అంశాలలో ఉత్తమ ప్రమాణాలు పాటిస్తున్నందు వల్లే ఈ అవార్డులు సాధించుకోవడం జరిగింది. దీనిపై ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్ తన హర్షం ప్రకటిస్తూ గనుల యాజమాన్యాలకు, కార్మికులకు తన అభినందనలు తెలియజేశారు. ఈ ఏడాది గతంలో ఎప్పుడూ లేని విధంగా నాలుగు గనులకు 5 స్టార్ రేటింగ్ లభించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఇవే కాకుండా 14 గనులు 100 కు 80 నుండి 90 మార్కులు సాధించి 4 స్టార్ రేటింగు ను అందుకోవటం విశేషం. 20 గనులకు 3 స్టార్ రేటింగ్ లభించడం విశేషం. గతంలో కొన్ని గనులకు 2 స్టార్ రేటింగ్లు కూడా లభించగా.. ఈ సారి అన్ని గనులు కూడా తమ పనితీరును మెరుగుపరచుకుని 3 స్టార్ రేటింగ్ సాధించడం విశేషం.

# నూతన బొగ్గు ప్రాజెక్టుల భూ సేకరణపై డైరెక్టర్ (పా)తో జిల్లా కలెక్టర్ సమీక్ష

కొత్తగూడెం, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని నూతన బొగ్గు ప్రాజెక్టుల భూ సేకరణపై సింగరేణి డైరెక్టర్(పా) గౌతమ్ పొట్రును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు ఏరియాలలోని సింగరేణి సంస్థ నిర్వహించే బొగ్గు ప్రాజెక్టుల కొరకు భూ సేకరణకు సంబంధించి గురువారం నాడు సింగరేణి ప్రధాన కార్యాలయ డైరెక్టర్(పా) ఛాంబర్ నందు సింగరేణి డైరెక్టర్(పా) గౌతమ్ పొట్రుతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, సంబంధిత రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులు, కొత్తగూడెం రీజియన్ జనరల్ మేనేజర్లతో సమీక్షను నిర్వహించారు. ముఖ్యముగా కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు ఏరియాలలోని బొగ్గు ప్రాజెక్టుల నిర్వహణ కోసం, ప్రతిపాదిత బొగ్గు ప్రాజెక్టులు త్వరితగతిన ప్రారంభించుకోవటానికి కావలసిన భూ సేకరణలో ఉన్న అటవీ, అటవీయేతర భూముల గురించి, భూసేకరణ కొరకు ఉన్న అడ్డంకులపై చర్చించి, భూ సేకరణ సజావుగా త్వరగా జరుగుటకు సింగరేణి సంస్థ చేపట్టవలసిన చర్యల గురించి వివరించారు. భూ సేకరణ కొరకు త్వరితగతిన చర్యలను చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సమీక్షలో సింగరేణి డైరెక్టర్(పి అండ్ పి) కె.వెంకటేశ్వర్లు, డిఎఫ్ఓ(కొత్తగూడెం) కిస్టా గౌడ్, ఆర్‌డిఓ(కొత్తగూడెం) మధు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(భూసేకరణ) సుమ, మణుగూరు ఏరియా జీఎం దుర్గం రాంచందర్, కొత్తగూడెం ఏరియా జీఎం షాలెమ్ రాజు, ఇల్లందు ఏరియా వీసం కృష్ణయ్య, డిజిఎం(ఎస్టేట్స్) టి.హీర్యా, కొత్తగూడెం రీజియన్ ఎస్టేట్స్ అధికారులు పాల్గొన్నారు.



## ముచ్చర్ల ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఎంఈఓ



కామేపల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవా

క్తామేపల్లి మండలం ముచ్చర్ల ప్రభుత్వ షెడ్యూల్ కులముల బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల విద్యాధికారి, స్పెషలాఫీసర్ జి.వెంకట్ ఆకస్మికంగా గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా వసతి గృహ పరిసరాలను, విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వరిశీలించారు.విద్యార్థులు విద్యారంగంలో రాణించాలని కోరారు.వసతి గృహ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు.వసతి గృహంలోని వంటగదిని,స్టోర్ రూమ్ ను పరిశీలించగా అవి పరిశు భ్రంగా ఉండటం పట్ల సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది.విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలు వినియోగిం చుకుని విద్యాభివృద్ధిలో ముందు ఉండాలని సూచించడం జరిగింది.వండిన వంటలను పరిశీలించి విద్యార్థులతో కలిసి సహపక్తి భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి జంగం వేణు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక పంపిణీకి చర్యలు

కామేపల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:

కామేపల్లి మండల పరిధిలోని ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులకు ముచ్చవ్యవసాయ మార్కెట్ గోడౌన్ వద్ద ఇసుక ను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుం టున్నట్లు తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ గురువారం తెలిపారు.సాంకేతికపరమైన కారణాలతో ఇసుక పంపిణీ విషయంలో కొంత జాప్యం జరుగుతుందని తెలిపారు.ఈ విషయాన్ని లబ్ధిదారులు గమనించి సహకరించాలని తాసిల్దార్ సుధాకర్ విజ్ఞ ప్తి చేశారు.

## ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం నిర్వహించాలి

### మద్యం విక్రయాలు నిలిపివేయాలి

### నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

### కామేపల్లి ఎస్సై బి.సాయి కుమార్

కామేపల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:

గణేష్ విగ్రహాల శోభయాత్ర,నిమజ్జన కార్య క్రమంను ప్రశాంత వాతావరణంలో నిర్వ హించాలని కామేపల్లి ఎస్సై బి.సాయికు మార్ గురువారం కోరారు.మండల వ్యా ప్తంగా ఈనెల 6న మద్యం విక్రయాలను నిలిపివేయాలని కోరారు.శనివారం ఉద యం 6 గంటల నుండి ఆదివారం ఉద యం 6 గంటల వరకు వైన్ షాపులు మూసివేయాలని ఆదేశించారు.గణేష్ విగ్రహాల నిమజ్జనాన్ని పురస్కారించుకొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించేందుకు మద్యం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు తెలిపారు.నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు.నిబంధనలు పాటిస్తూ శాంతి యుతంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమం జరిగేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఒకరి నేత్రదానం.. నలుగురికి చూపు

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త

:నేత్రదానం ద్వారా సేకరించిన కార్నియా అనే కంటి పొరలను ఇద్దరి నుండి నలుగురికి అమర్చి చూపుని ప్రసాదించవచ్చు అని లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ మేనేజర్, నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ పుల్లారావు తెలిపారు. నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన దేశపాక శ్రీశాంత్ (20) పెద్దకాపర్తి శివారులో జాతీయ రహదారిపై యూటర్న్ తీసుకుంటుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఒక ఆసుపత్రిలో చేర్చగా, అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. మరణానంతరం తన కుమారుడి నేత్రాల ద్వారా ఇతరులకు చూపుని ప్రసాదించాలని నిర్ణయించిన తల్లి దేశపాక ఉమా నేత్రదానానికి అంగీకరించగా, టెక్నీషియన్ బాచలకూర జానీ నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ పుల్లారావు మాట్లాడుతూ కుటుంబమంతా తీవ్ర విషాదంలో ఉన్నప్పటికీ నేత్రదానం చేయడం నిజంగా గొప్ప విషయం అన్నారు. సాధారణంగా మరణానంతరం 6 నుంచి 8 గంటల్లో నేత్రదానం జరగాలని, ఒకవేళ ఫ్రీజర్ బాక్స్‌లో ఉంచితే 15 గంటల వరకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఇలా సేకరించిన నేత్రాలను అవసరమైన వారికి అమర్చి, నలుగురికి కంటి చూపుని ప్రసాదించవచ్చు అని వివరించారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



కూసుమంచి, సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త) :

గత 12 నెలలుగా పెండింగ్ లో ఉన్న మధ్యాహ్నం భోజన కార్మికుల బిల్లులను, కోడిగుడ్డు బిల్లులను, అల్పాహార బిల్లులను చెల్లించకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గుండెపొంగు మల్లేష్ అన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐటియూసీ ఆధ్వర్యంలో గురువారం కూసుమంచి మండల విద్యాశాఖ అధికారి రామాచారికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించిన రోజు నుండి వంటలు చేయడానికి ఎవరు ముందుకు రాని రోజుల్లో ధైర్యం చేసి వంట కార్మికులుగా పనిచేస్తూ బిల్లులు సరిగా అందకపోవటంతో కార్మికులు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం కార్మికులకు నెలకు పది వేల రూపాయల వేతనాన్ని అమలు చేసి పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకానికి గ్రీన్ ఛానల్ ద్వారా బిల్లులు చెల్లించి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా గ్రామాలలో చిన్నాచితక కారణాలతో డ్వాక్రా సంఘాల పేరుతో కార్మికులను తొలగిస్తున్నారని దీనిని వెంటనే ఆపేయాలని తెలిపారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికురాలు లావణ్య, ఉమ పాల్గొన్నారు.

## సామాజిక మాధ్యమాలలో రెచ్చగొట్టే , కించపరిచే పోస్టులు చేయకండి

!వైరా సెప్టెంబర్ 4 ప్రభాత్ వార్త:

సామాజిక మాధ్యమాల్లో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు దృష్ప్రచారం మరియు ఇతరుల మనోభాలు దెబ్బతీసే విధంగా గ్రూపులలో పోస్టులు పెడితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వైరా ఎస్సై పుష్పాల రామారావు అన్నారు.పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు,సామాజిక మాధ్యమాలు అయినా ఇంస్టాగ్రామ్,వాట్సాప్ ఫేస్బుక్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా కించపరిచే విధంగా పోస్ట్ చేసినట్లు తెలిస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రూపుల్లో వచ్చిన ప్రజలకు ఇబ్బంది కలిగి మెసేజ్లు వస్తే వాటిని ఫార్వర్డ్ చేసిన అలాంటి వారిపై కూడా నేను తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ముఖ్యంగా వాట్సాప్ గ్రూప్ అడ్మిన్లు చాలా జాగ్రత్తగా ఉండాలని గ్రూపులో తప్పుడు పోస్టులు ప్రజల మధ్య విభేదాలు రెచ్చగొట్టే పోస్టు పెడితే వెంటనే వారిని గ్రూపు నుంచి రిమూవ్ చేసి వాటిని తొలగించాలని లేకపోతే గ్రూప్ అడ్మిన్ కూడా ఇబ్బంది పడతారని ఆయన హెచ్చరించారు. సామాజిక మాధ్యమాలను మంచి పనులకు నలుగురికి ఉపయోగపడే విధంగా ఉండే వాటిని పోస్ట్ చేయాలి తప్ప ప్రజలకు ఇబ్బందికరంగా కలిగించే వాటిని పోస్ట్ చేయొద్దని ఆయన అన్నారు.గణేష్ నిమగ్నం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎవరు ఎక్కడ ఎలాంటి గొడవలు చేయవద్దని మద్యం సేవించి రోడ్లపై ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే వారికి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా పై అధికారులు నిమజ్జనం ఏర్పాటులపై సూచనలు స్థలాలు చేయడం జరిగిందని ,పూర్తిగా పోలీసు నిఘా పరిధిలోనే నిమజ్జనం ఉంటాయని,ఎవరు ఎక్కడ ఎలాంటి ఆటంకం కలిగించిన రెచ్చగొట్టే విధంగా మాట్లాడిన సహించేది లేదని వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. నిరంతరాయంగా 24 గంటలు పోలీస్ నిఘా ఉంటుందని ఆయన తెలిపారు .ప్రజలకు ఏమైనా ఇబ్బంది కలిగితే పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని ఎస్సై రామారావు కోరారు.

## మద్దులపల్లి లో అన్నదానం

కామేపల్లి,సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో వినాయక నవరాత్రుల సంద ర్భంగా గ్రామ పెద్దల ఆధ్వర్యంలో వినాయ క మండపం వద్ద గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.వినాయ కుని కి సాంప్రదాయ బద్ధంగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన అనంతరం అన్న దాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలురెడబోతు గోపిరెడ్డి,గుండా వెంకట్ రెడ్డి,అడప ఉపేందర్,బానోత్ సర్వాన్ నాయక్,అంగడాల సైదులు,అనంతుల రమేష్,గడ్డం శ్రీనువాస్,రెడబోతు ఉపేందర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,సత్తిరెడ్డి సారధ్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులు,గ్రామస్తులు పా ల్గొన్నారు.

## పలువురు ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



నేలకొండపల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:

గురుపూజోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలం లోని వివిధ ప్రభుత్వ పాఠశాలకు చెందిన పలువురు ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. రాజేశ్వరపురం కాంప్లెక్స్ కు చెందిఎంపీపీఎస్ పాండవచిలక ఉపాధ్యాయురాలు రెహనా, నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ కు చెందిన ఎంపీపీఎస్ సింగారెడ్డిపాలెం ఉపాధ్యాయురాలు కే. ఫణికుమారి, జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ కాంప్లెక్స్ కు చెందిన ఎంపియుపిఎస్ సదాశివపురం పాఠశాల ఉపాధ్యాయుడు పి.రవికుమార్,జెడ్పీహెచ్ఎస్ చెరువుమాదారం స్కూల్ కాంప్లెక్స్ కు చెందిన ఎంపిపిఎస్ అప్పలనరసింహపురం పాఠశాల ఉపాధ్యాయురాలుకే.ఎన్. బి.ఎల్.భవాని, జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ కాంప్లెక్స్ కు చెందిన ఎంపిపిఎస్ కోనాయిగూడెం పాఠశాల ఉపాధ్యాయురాలు కే.లలితకుమారితో పాటు ఈ సంవత్సరం పాఠశాల విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెంచినందుకు గాను జెడ్.పి.హెచ్.ఎస్ ఆరెగూడెం పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు ను నేలకొండపల్లి ఎంపీడీవో ఎంఎల్ఏ మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖ అధికారి బి.చలపతిరావు శాలువాలు కప్పి మెమెంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాలకు చెందిన పలువురు ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నతంగా రాణించాలి..

### బాలుర హాస్టల్ తనిఖీ చేసిన ఎంపీడీవో

### .. విద్యార్థులతో కలిసి భోజనం చేసిన అధికారులు





కూసుమంచి, సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త) :

విద్యార్థులు ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకుని రాణించాలని ఎంపీడీవో రాంచంద్రరావు అన్నారు. గురువారం కూసుమంచి మండలకేంద్రంలోని సమీకృత బాలుర హాస్టల్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వార్డెన్ వీరభద్రంను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. హాస్టల్ పరిసరాలు, వంటగది, పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి హాస్టల్ సిబ్బందితో భోజనం చేశారు. వంటలు చాలా రుచికరంగా ఉన్నాయని ప్రశంసించారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచిందని, చక్కగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహిచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోతో పాటు ఈశ్వరమాధారం పంచాయతీ కార్యదర్శి సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

## జోగ్గూడెంలో ఆంబోతుకు అంత్యక్రియలు

కామేపల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామంలో గురువారం ఆంబోతుకు సాంప్రదాయబ ద్ధంగా అంత్యక్రియలు నిర్వహించారు. గ్రామానికి చెందిన ఆంబోతు అనారోగ్య కారణాలతో మృతి చెందటంతో గ్రామస్థు లు సాంప్రదాయ బద్ధంగా అంత్యక్రియలు పూర్తి చేశారు.తొలుత అందరూ కలిసి పూజలు నిర్వహించి గ్రామ పురవీధుల్లో మేళతాళాలతో ఊరేగించి అంత్యక్రియలునిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువజనులు, మహిళలు, రైతులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు,పంచాయితీ కార్యదర్శి వత్సవాయి రవికుమార్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 04 ః





పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం మణుగూరు మున్సిపాలిటీలోని బాలాజీనగర్, ఆదర్శనగర్, భగత్‌సింగ్‌నగర్ గ్రామాల్లో పర్యటించి గణపతి నవరాత్రుల్లో భాగంగా విఘ్నేశ్వరున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండలంలోని ముత్యాలమ్మనగర్‌లో గణేష్‌యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివసైదులు, నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పుల్లయ్య బంజర్ గ్రామంలో ఘనంగా వినాయకుని నిమజ్జనం

కల్లూరు, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త



మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పూజలందుకున్న గణనాధుడు అందరికి బై బై టాటా చెబుతూ నిమజ..నానికి బయలుదేరాడు. యువకులు బాణాసంచా కాలుస్తూ, కోలాట నృత్యాలతో గురువారం సాయంత్రం ఊరేగింపుగా పురవీధుల్లో వినాయకుడి కమిటీ ఆధ్వర్యంలో జై గణేష్ మహరాజ్ కి జై అంటూ నిమజ్జన కార్యక్రమాలు పూర్తి చేశారు.

## పేదల సామాజిక గౌరవానికి ప్రతిభింబం ఇందిరమ్మ ఇంటి పథకం...

- గూడులేని పేదలు ఉండకూడదనే దృఢసంకల్పంతో కృషిచేస్తున్నా
- కొత్తగూడెం నియోజకవర్గానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం శుభపరిణామం
- ఇందిరమ్మ లబ్దిదారులకు మంజూరీ పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కూనంనేని, ఎంపీ రఘురాంరెడ్డి






కొత్తగూడెం, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం పేద వర్గాల సామాజిక గౌరవానికి ప్రతీకగా నిలుస్తోందని, పేదల సొంతింటి కల నెరవేరడంలో ఈ పథకం కీలకపాత్ర పోషిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టను పెంచుతుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సుజాతనగర్ మండలంలో సుజాతనగర్, సింగభూపాలెం, గరీబీపేట, లక్ష్మీదేవిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి గురువారం సుజాతనగర్ రైతువేదికలో జరిగిన కార్యక్రమంలో మంజూరిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ... నియోజకవర్గంలో ఇల్లు లేని పేదలు ఉండకూడదనే దృఢ సంకల్పంతో అక్రమాలకూ తావులేకుండా నిజమైన లబ్దిదారులను ఎంపిక చేసి మొదటిదఫా ఇండ్లను మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. దశలవారీగా ప్రతి పేద కుటుంబానికి గృహవసతి కల్పిస్తామని స్పష్టం చేశారు. అభివృద్ధి నిధుల మంజూరులో రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తోందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం అనునిత్యం శ్రమిస్తున్నానని, నిధులకోసం ప్రభుత్వాన్ని ఎదురించడానికైనా వెనుకాడబోనన్నారు. నాలుగు పంచాయతీల పరిధిలో 136మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరిపత్రాలు అందించడం జరిగిందని, రూ.60 లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల ద్వారా చుంచుపల్లి మండలంలోని ధన్బాద్, అంబేద్కర్ నగర్, రాంపూర్లో నిర్మించిన జిపి కార్యాలయాలు, లక్ష్మీదేవిదేవిపల్లి మండలంలోని అనిశెట్టిపల్లి, లక్ష్మీదేవిపల్లిలో రూ.24లక్షల వ్యయంతో నిర్మించిన జిపి కార్యాలయం మీటింగ్ హాల్, అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని, అదేవిధంగా విద్యానగర్, సారయ్య కాలనీల ప్రజల త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు రూ.70లక్షలతో వాటర్ ట్యాంక్, నూతన పైప్ లైన్ నిర్మాణం, పైపులైన్ల పొడగింపు పనులకు శంకుస్థాపన, విద్యానగర్లో రూ.5.22కోట్ల ఎల్డబ్ల్యూఈ నిధులతో నిర్మించిన భవనంలో నర్సింగ్ కళాశాలను ఎంపీ రఘురాం రెడ్డితో కలిసి ప్రారంభించడం జరిగిందని కూనంనేని తెలిపారు. ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ... పేదలకు గౌరవప్రదమైన ఇండ్లు నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, సొంత ఇల్లు పేదకుటుంబాల కల అని, ఆ కళను నిజం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తోందని, కేంద్రం నుంచి ఆశించినంత సహాయం అందకపోయినప్పటికీ పక్కాగృహాలు, ఇతర సంక్షేమ పథకాలు అమలు నిర్విరామంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు కావాల్సిన కనీస మౌలిక వసతుల కల్పనకు సంపూర్ణ సహకారం అందిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులునాగ సీతారాములు, ఆళ్ల మురళి, సొసైటీ చైర్మన్ హన్మంతరావు, గ్రంధాలయ చైర్మన్ వీరబాబు, కూచిపూడి జగన్, రజాక్, పూనెం శ్రీనివాస్, చింతలపూడి రాజశేఖర్, చీకటి కార్తీక్, సిపిఐ జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, భూక్యా దస్రు, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, ఎస్ కె ఫహీమ్, కొమారి హన్మంతరావు, దీటి లక్ష్మీపతి, వట్టికొండ మల్లికార్జునరావు, జక్కుల రాములు, మునిగడప వెంకటేశ్వర్లు, తాళ్లూరి పాపారావు, తహసీల్దార్లు కృష్ణప్రసాద్, శిరీష, కృష్ణ, ఎంపిడివోలు భారతి, అంకుబాబు, శుభాషిణి, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, పిఆర్ ఏఈ శివలాల్, నవీన్, రామకృష్ణ, విద్యుత్ శాఖా ఏఈ రఘురామయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటస్వామి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే లక్ష్యాలను సాధించవచ్చు

- ఎమ్మెల్యే రాగమయి

కల్లూరు, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త




విద్యతోనే లక్ష్యాలను సాధించవచ్చు అని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి విద్యార్థులను కోరారు. విద్య తోనే తల్లిదండ్రుల యొక్క లక్ష్యాలను ఆశలను సాధించవచ్చునని ఎమ్మెల్యే విద్యార్థులను కోరారు. కల్లూరులో గురువారం గురుకుల కళాశాలలో ఏర్పాటైన అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వ్యక్తి అభివృద్ధి మార్పు దేశాభివృద్ధిలో మార్పులు రావడానికి కారణం విద్య ద్వారానని ప్రతి వ్యక్తిలో భయం ఎలా పోగొట్టుకోవాలి లక్ష్యం అవగాహనతో పాటు మానవతా విలువలు తల్లిదండ్రులు, గురువులు గొప్పతనం అనే అంశాలపై కేఎల్ఆర్ బృందం సభ్యులైన రంజిత్, రాము, సుధాకర్ విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. అనంతరం సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని ఆదర్శంగా చదవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పులి సాంబశివుడు, కళాశాల ప్రిన్సిపాల్ కనకదుర్గ, గిరిజనఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి నివేదిత, మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజాదేవి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్, ఎస్సై హరిత, ఎస్సీ, ఎస్టీ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపక బృందం, గురుకుల కళాశాల విద్యార్థులు, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అజ్ఞాన పొరలు తొలగించి జ్ఞానదీప్తిని వెలిగించేవాడు గురువు

- సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో ముందస్తు టీచర్స్‌డే వేడుకలు







రుద్రంపూర్, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:

మనలో ఉన్న అజ్ఞాన పొరలు తొలగించి జ్ఞానదీప్తిని వెలిగించేవాడు గురువు అని, అలాంటి గురువులను సన్మానించుకోవడం చాలా సంతోషంగా ఉందని రుద్రంపూర్ లోని సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవం 2025 గురువుల గొప్పదనం.. ఉపాధ్యాయ దినోత్సవ ఔన్నత్యం గురించి ఆయన వివరించారు. 'గు' అంటే చీకటి, 'రు' అంటే పోగొట్టేది అని అర్థం అని చెప్పారు. అలాంటి గురువును దైవం కంటే మిన్నగా ఆరాధించే సంస్కృతి మనది అన్నారు. విద్యార్థిని విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. స్వీయ పాలన విద్యార్థిని విద్యార్థుల చేతుల మీదుగా ఉపాధ్యాయులు ఉపాధ్యాయుని సన్మానించి, బహుమతులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ జెరోమియస్, బ్రదర్ దయాబాన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఘనంగా కల్లూరు ఎస్సై హరిత జన్మదినోత్సవ వేడుకలు

కల్లూరు, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:

కల్లూరు లోని గురుకుల కళాశాలలో జరిగిన అవేర్నెస్ కార్యక్రమంలో ఎస్సై హరిత జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి అనేక వడిదుడుకులు ఎదుర్కొని కష్టపడి ఇష్టంగా చదివి ఈ స్థాయికి ఎస్ఐ ఎదిగారని ఎమ్మెల్యే అన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులను కోరారు. ఈ సందర్భంగా అధికారులు, విద్యార్థులు, ప్రజలు, ప్రజాప్రతినిధుల మధ్య జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.




అనంతరం ఎస్సై మాట్లాడుతూ గురువుల పట్ల, తల్లిదండ్రుల పట్ల, గౌరవం చూపించినప్పుడే ఉన్నత స్థాయి ఎదుగుతారని ఆమె పేర్కొన్నారు.

## విద్యార్థులకు గోల్ సెట్టింగ్, సంస్కారంపై అవగాహన

పెనుబల్లి, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:

పెనుబల్లి మండలం టేకులపల్లి మోడల్ స్కూల్ లో సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్, ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు ఉపయోగకరమైన కార్యక్రమం నిర్వహించారు. వక్తగా వచ్చిన డి.రంజిత్, యు.శ్రీరామ్, డి. సుధాకర్లు విద్యార్థులకు గోల్ సెట్టింగ్... సంస్కారం పై మోటివేషనల్ కార్యక్రమం నిర్వహించారు. సమాజంలో గౌరవం, గుర్తింపు రావాలంటే ఏ ఏ లక్షణాలతో ఎలా మైండ్ ను ప్రోగ్రామింగ్ చేయాలో చక్కగా




వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రూపస్, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నగరంలో పలు డివిజన్లో జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో ప్రత్యేక పూజలు పాల్గొన్న డాక్టర్ తుమ్మల యుగంధర్

ఖమ్మం కార్పోరేషన్ సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:

ఖమ్మం నగరంలోని 20 19 22 23 24 58 52 44 41 45 3 మరికొన్ని డివిజన్లలో గణేష్ నవరాత్రుల్లో భాగంగా పలు పూజా కార్యక్రమాల్లో అదేవిధంగా పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో డాక్టర్ తుమ్మల యుగంధర్ గురువారం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలోని అనేక గణేశుడి ఆలయాలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని, ఆయన ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వందలాది మంది పేద ప్రజలకు ఉచితంగా భోజనం అందించారు. ప్రజలు, సేవాకార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని హర్షాతిరేకాలతో



స్వాగతించారు.ఈ సందర్భంగా డాక్టర్ యుగంధర్ గారు మాట్లాడుతూ.. పవిత్ర వినాయక చవితి రోజున గణపతి బప్పాను దర్శించుకోవడం, అలాగే సమాజానికి సేవ చేయడం ద్వారా ఎంతో ఆనందంగా ఉంది. ఈ పండుగ అందరికీ ఆనందం, శాంతి, సంపద తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ వి హనుమంతరావు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**- ఘనంగా టీచర్స్ డే**

**- స్మార్ట్ కిడ్జ్‌లో ఉత్సాహంగా స్వయంపాలన దినోత్సవం**

ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:




స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో గురువారం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని పాఠశాలలో ఒకరోజు ముందుగా టీచర్స్ డే సందర్భంగా ఉత్సాహంగా స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి ఉదయం నుండి సాయంత్రం వరకు అన్ని తరగతులలో బోధన నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ గా, ఉపాధ్యాయులుగా, సబ్ స్టాఫ్ గా విద్యార్థులే విధులు నిర్వహించి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. సాంప్రదాయ దుస్తులు ధరించి విద్యార్థులు బోధన నిర్వహించడం ప్రత్యేకతను సంతరించుకుంది. చీరకట్టు, పంచ కట్టులు ధరించి తమ బోధన అనుభవాన్ని చూపడం అందర్నీ ఆకర్షించింది. పాఠశాలలోని 50 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా రోజంతా తరగతులు నిర్వహించారు. తొలుత తొలి ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పాఠశాల కరెస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. కరెస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తుల కంటే



మహోన్నతమైనదని తెలిపారు. శిష్యులను తరతమ భేదాలు లేకుండా ఉన్నత స్థాయిలో రాణించేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దుతూ సమాజ నిర్మాణంలో భాగస్వాములు అవుతున్నారని తెలిపారు. తమ శిష్యులు ఉన్నత స్థాయిలో ఎదిగినప్పుడు తొలుత సంబరపడేది ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు. నూతన,ఆధునిక పరిజ్ఞానాన్ని నేర్చుకుంటూ ఉపాధ్యాయులు నేటి ఆధునిక కాలానికి అనుగుణంగా విద్యను అందిస్తూ దేశ, విదేశాలలో విద్యార్థులు అత్యుత్తమంగా ఎదిగేలా తీర్చిదిద్దుతున్నారని, ఇది కేవలం ఉపాధ్యాయ వృత్తికే సాధ్యమని వివరించారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకి బహుమతులు ప్రదానం చేశారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



## కెరియర్ మార్గనిర్దేశం విద్యార్థుల విజయానికి దిశ

ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:



ప్రియదర్శిని ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్, ఖమ్మంలో ఇంపాక్ట్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ కార్యక్రమం గురువారం జరిగింది. విద్యార్థినుల కోసం కెరీర్ గైడెన్స్ ప్రోగ్రామ్ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు ఇంపాక్ట్ బృందానికి ధన్యవాదాలు తెలియజేస్తూ, ప్రస్తుత వేగంగా మారుతున్న వృత్తి ప్రపంచంలో నిరంతర అధ్యయనం, ఆత్మవిశ్వాసం, అనుకూలత అత్యవసరమని తెలిపారు.ఈ సందర్భంగా ఐపిఎ నేషనల్ సెక్రెటరీ అప్పన్నగిరి వెంకటరావు మాట్లాడుతూ విద్యార్థులు, మీ భవిష్యత్తు మీ చేతుల్లో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐపిఎ రీజనల్ డైరెక్టర్ సాయం సాయిబాబు , ఐపిఎ రీజనల్ ప్రెసిడెంట్ కె. తిరుపతి , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ , అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ ,వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు మొదటి సంవత్సర విద్యార్థినులు పాల్గొన్నారు.



## పట్టుబడిన 12 వాహనాలు సెప్టెంబర్ 9న వేలం

**- ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమీషనర్ జనార్ధన్ రెడ్డి**

ఖమ్మం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :

వివిధ కేసులలో పట్టుబడిన 12 వాహనాలను సెప్టెంబర్ 9న ఉదయం 11.00 గంటలకు ఖమ్మం ఎక్సైజ్ స్టేషన్1లో వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమీషనర్ జి. జనార్ధన్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.వేలం వేయు వాహనాలు బజాజ్ ఆటో, హోండా యాక్టివా, హోండా సిబి ట్విస్టర్, హీరో హోండా ప్యాషన్ ప్రో, బజాజ్ పల్సర్, హోండా షైన్, హోండా డిఐఒ, టివిఎస్ జూపిటర్, హీరో స్ప్లెండర్ ప్లస్, రాయల్ ఎన్ ఫీల్డ్, హీరో స్ప్లెండర్ ప్రో, బజాజ్ ఆర్ఈ సిఎన్జి ఆటో లు రోడ్డు వర్తి కండిషన్ లో ఉన్నట్లు తెలిపారు.వేలంలో పాల్గొనేందుకు ఆసక్తి గలవారు నిర్ణీత 25 శాతం ఈఎండి ధరవాతు డబ్బులు డిపాజిట్ చేసి రసీదు తీసుకోవాలని, బహిరంగ వేలం సెప్టెంబర్ 9న ఉదయం 11.00 గంటలకు జరుగుతుందని, మరిన్ని వివరాలకు కార్యాలయ పని వేళల్లో మధ్య నిషేధ ఇన్స్పెక్టర్ కార్యాలయం1లో సంప్రదించాలని డిప్యూటీ కమీషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రైతులకు యూరియా సకాలంలో అందించాలి

**- చందా రామకృష్ణ**

కరకగూడెం,ప్రభాతవార్త:



మండలంలో రైతులు పండించే పంటకాలం పూర్తి అవుతున్నా ఇప్పటికీ యూరియాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించలేని స్థితిలో ఉన్నాయి అని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు చందా రామకృష్ణ అన్నారు.గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచిన రైతులను పట్టించుకునే పరిస్థితి లేదని ఆవేదం వ్యక్తం చేశారు.రైతులు పండించే పంటలకు సకాలంలో యూరియా కూడా సరఫరా చేయలేని దినస్థితిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు మూసుకొని ఉన్నాయన్నారు.రైతులను ఎరువుల కొరతను సృష్టిస్తున్న ఈ ప్రభుత్వాలకు రాబోయే రోజుల్లో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.రైతులపై చిత్తశుద్ధి ఉంటే తక్షణమే పరిమితి లేకుండా ఎకరాకు మూడు నుంచి ఐదు యూరియా బస్తాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం రైతుల సమస్యలను పరిష్కరించి సకాలంలో ఎరువులు అందించాలని కోరారు.

## కార్యకర్తలకు అండగా నేను ఉంటా

- స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి
- బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి
- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు
- పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక

కరకగూడెం, ప్రభాతవార్త:



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.గురువారం మండలంలోని స్పందన గార్డెన్ నందు కరకగూడెం,ఆళ్లపల్లి,గుండాల మూడు మండలాల బీఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశంలో ముఖ్యాతిథిగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,మాజీ



శాసనసభ్యులు రేగా కాంతారావు హాజరై,మాట్లాడుతూ ..ఆరు హామీలతో మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను అభివృద్ధి కార్యక్రమాలు గాలికి వదిలేసారని ఆవేదం వ్యక్తం చేశారు.ఇందిరమ్మ ఇల్లు పేర్లతో ప్రజలను ఆశ పెడుతున్నారని ప్రజలు ఎవరు నమ్మి మోసపోద్దని,ఎన్నికల కోసమే కాంగ్రెస్ పార్టీ చేస్తున్న నాటకాలని అన్నారు.రైతులు పండించే పంటలకు సకాలంలో ఎరువులు కూడా ఇవ్వకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలక్షేపం చేస్తున్నారని మండిపడ్డారు.కేసీఆర్ ప్రభుత్వంలో రైతులను కళ్ళల్లో పెట్టి చూసుకున్నారని సూచించారు.ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ తమ రెండేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమం గురించి ప్రజలకు వివరిస్తూ,స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులు,జడ్పీటీసీ,ఎంపీటీసీ స్థానాలను బీఆర్ఎస్ అభ్యర్థులే పూర్తి స్థాయిలో గెలుపొందేలా పార్టీ నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని కోరారు. అనంతరం కరకగూడెం,ఆళ్లపల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీని వీడి జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మూడు మండలాల పార్టీ అధ్యక్షులు,మాజీ ఎంపీపీలు,మాజీ జెడ్పిటిసిలు,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు,సొసైటీ అధ్యక్షులు,సొసైటీ డైరెక్టర్లు,అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాలు పెంచాలి

కరకగూడెం, ప్రభాతవార్త:

ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు తక్షణమే పెంచాలని జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని గ్రామపంచాయతీ సిబ్బందిని రెండో పిఆర్సి పరిధిలోకి తీసుకొని వేతనాలు ప్రతినెల గ్రీన్ ఛానల్ ద్వారా పెండింగ్ లేకుండా ఇవ్వాలని గ్రామపంచాయతీ కార్మిక సంఘం సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. అనంతరం సంఘం గౌరవ అధ్యక్షులు గుమ్మడివెల్లి కృష్ణ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ తక్షణమే అమలు చేయాలని పంచాయతీ కార్మికులు అరకొర వేతనాలతోనే జీవనం సాగిస్తున్నారని కరోనా కాలంలో కూడా ఫ్రంట్ లైన్ వారియర్స్ గా పని చేసినప్పటికీ సమస్యలు పరిష్కరించడంలో కొంత వివక్ష గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.పంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేసేలా ప్రభుత్వం



చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు తక్షణమే నెరవేర్చాలని మరికొన్ని డిమాండ్ తో కూడిన వినతిపత్రం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కు అందజేశారు.. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు గాంధర్ల ధనంజయ్ పంచాయతీ కార్మికులు శంకర్, సత్యనారాయణ,సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధతతో పనిచేస్తేనే వ్యవస్థ మనుగడ

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- ఎంపికైన గ్రామపాలన అధికారుల నుండి ఆప్షన్ ఫారం స్వీకరణ
- పరీక్షలో ఉత్తీర్ణులైన గ్రామ పాలన అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్

ఖమ్మం, సెప్టెంబర్ 4, ప్రభాత వార్త :

నిబద్ధతతో పనిచేస్తేనే వ్యవస్థ మనుగడ సాధ్యమవుతుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణులైన గ్రామ పాలన అధికారులతో కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ గురువారం సమావేశం నిర్వహించి, ఆప్షన్ ఫారం లను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో ఉన్న 299 క్లస్టర్ లలో రెవెన్యూ పరిపాలన పటిష్టతకు ప్రభుత్వం గ్రామ పాలన అధికారుల నియామకానికి నిర్ణయం తీసుకుందని, ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో 253 మంది ఉత్తీర్ణత సాధించారని, వీరిలో 240 మంది లోకల్, 13 మంది నాన్ లోకల్ ఉన్నారని తెలిపారు.3 సంవత్సరాల తర్వాత మళ్లీ సొంత ఇంటికి వచ్చినట్లు రెవెన్యూ శాఖకు గ్రామ పాలన అధికారుల రూపంలో విఆర్ఓ, విఆర్ఏలు రావడం జరుగుతుందని అన్నారు. గతంలో గ్రామీణ ప్రాంతం నుంచి సీసీఎల్ఏ వరకు రెవెన్యూ వ్యవస్థ పటిష్టంగా ఉండేదని, ఎప్పటికప్పుడు నియతకాల నివేదికలు సమర్పించాల్సి ఉండేదని అన్నారు. రెవెన్యూ వ్యవస్థ గ్రామీణ ప్రాంతం నుంచి మరోసారి బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం గుర్తించిందని అన్నారు. వరదల వంటి విపత్కర సమయంలో కూడా రెవెన్యూ వ్యవస్థ తరపున గ్రామీణ ప్రాంతాల్లో విఆర్ఓ బాధ్యతతో పనిచేసే వారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రెవెన్యూ వ్యవస్థ నిర్వహణ బాధ్యతలు మరోసారి ప్రభుత్వం నమ్మకంతో




అప్పగిస్తున్నదని, అధికారులు నిబద్ధతతో పని చేస్తేనే వ్యవస్థ మనుగడ కొనసాగుతుందని, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మనల్ని మనం నిరూపించుకోవాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.గ్రామపాలన అధికారులకు అవసరమైన శిక్షణ కూడా అందిస్తామని అన్నారు. శుక్రవారం సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు తీసుకున్న వెంటనే 15 రోజులలో విధులలో చేరాలని అన్నారు. శుక్రవారం హైదరాబాదులో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆర్డర్ తీసుకునేందుకు జిల్లా కేంద్రం నుండి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. అనంతరం అదనపు కలెక్టర్, డి.ఆర్.ఓ. లు ఎంపికైన గ్రామపాలన అధికారులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, జిల్లా క్రీడా అధికారి రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పత్తి దిగుమతి సుంకాలను తగ్గించ వద్దు

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం పత్తి దిగుమతి సుంకాలను తగ్గించొద్దని సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్ కే యం)ఆధ్వర్యంలో గురువారం ఇల్లెందులో డిప్యూటీ తాసిల్దార్ గారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ కె ఎం నాయకులు తుపాకుల నాగేశ్వరరావు,నాయిని రాజు,ఆలేటి కిరణ్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధానం, ట్రంప్ తో చేసుకున్న వాణిజ్య ఒప్పందాలను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. పత్తి దిగుమతి సుంకాలు తగ్గించడం మూలంగా రైతాంగం తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు.స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని,పత్తి క్వింటాకు 10075/ రూపాయలు చెల్లించాలని,అన్ని రకాల పంటలకు కనీస మద్దతు ధరలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎండి.రాసుద్దిన్,కొక్కు సారంగపాణి,బుర్ర వెంకన్న,రేసు బోసు,కల్తీ సీతారాములు,శ్రీరామ్ కోటయ్య,మండల వెంకన్న, జూలకంటి గాంధీ,వందిర్లపల్లి వీరన్న,గూళ్ల సదయ్య,తేజావత్ లాలు, దేవుల తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పొదెం వీరయ్య పరామర్శ, ఆర్థిక సహాయం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం పర్ణశాల గ్రామపంచాయతీ పరిధిలోని ముసలి మడుగు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కొమరం గజేందర్ అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదెం వీరయ్య పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నమ్ముకున్నా కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ఎట్టి పరిస్థితుల్లోనూ అధైర్యం పడవద్దని ఆయన హామీ ఇచ్చారు.అలాగే, పర్ణశాల పంచాయతీలోని సీతానగరం (నడిగడ్డ) గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం పొడియం చిన్న బొజ్జి ఇల్లు మొన్నటి భారీ వర్షాలకు నేలమట్టమైన నేపథ్యంలో, ఆయనను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు. త్వరలోనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఇల్లు కట్టిస్తానని పొదెం వీరయ్య హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమాచినేని వినిల్, ఉపాధ్యక్షులు తెల్లం హరికృష్ణ, నటరాజ స్వామి, పర్ణశాల మాజీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి, మాజీ ఎంపిటిసి తెల్లం భీమరాజు, జిల్లా మీడియా కమ్యూనికేషన్ చైర్మన్ కనుబుద్ది దేవ,తమ్మల్లవెంకటేశ్వర్లు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కంగాల వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు సందీప్ రెడ్డి, వరుణ్, వాసిరెడ్డి సంభశివరావు, దాసుపల్లి ఉపేంద్ర, గోసంగి నరసింహారావు, కాగితాల శివ, కాటేబోయిన సాయి, తాటి వంశీ, టిడిపి మండల అధ్యక్షుడు కొమ్మురం దామోదర్ రావు, ముంటే నవీన్, మాజీ వార్డు సభ్యులు పొడియం వెంకటరమణ, ఒర్సు నరసింహారావు, వల్లెపు రాము, తదితరులు పాల్గొన్నారు.

## 108 శివ లింగాలకు అభిషేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలోని శ్రీదాసాంజనేయ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో శ్రీవరసిద్ధి వినాయక నవరాత్రి మహోత్సహంలో భాగంగా గురువారం శివనాగస్వామి అర్చకులచే 108 మహిళలు, భక్తులు కలిసి 108 శివ లింగాలకు పంచామృతాలతో అభిషేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు పుట్ట మట్టితో 108 శివలింగాలను తయారు చేసి ఉపవాస దీక్షలతో శివలింగాలకు పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని జరిపారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ, మహిళా భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

